PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 359 | విజయవాడ, గురువారం 31 జూలై 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 31 July 2025 | Rs

'కార్గో' ప్లాన్ వెనుక రహస్య అజెండా

- కార్పొరేట్లకు భూములు కట్టబెట్టే యత్నం
- ప్రజాభిప్రాయాన్ని తీసుకోవడానికి భయమెందుకు?

: వి శ్రీనివాసరావు

2

నింగిలోకి దూసుకెళ్లిన 'నిసార్'

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) తొలిసారిగా సంయుక్తంగా రూపొందించిన నాసాబి ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ (నిసార్) ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు జియో సింక్రొనాస్ లాంచింగ్ వెహికల్ (జిఎస్ఎల్‌విఎఫ్ 16) రాకెట్ ద్వారా 98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య సమకాలిక కక్ష్యలోకి ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. ఇస్రో కేంద్రమైన శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి షార్ చేపట్టిన 102వ ప్రయోగం ఇది. జిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 18వది. భూగోళాన్ని పరిశోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు ఐదేళ్లపాటు సేవలందించనున్నట్టు, భవిష్యత్తులో ఇస్రో-నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు చేయనున్నట్టు ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు.

వణికిన ఆసియా తూర్పు తీరం

- కమ్చాట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో భూకంపం
- రష్యా, అమెరికా, జపాన్ తదితర దేశాల్లో భూ ప్రకంపనలు, సునామీ హెచ్చరికలు
- 12 అడుగుల ఎత్తులో ఎగసిపడుతున్న రాకాసి అలలు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు

మాస్కో, టోక్యో : తూర్పు ఆసియా తీర ప్రాంతం బుధవారం సునామీ భయంతో వణికింది. ముఖ్యంగా పసిఫిక్ మహా సముద్ర పశ్చిమ తీరంలో రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రతతో బుధవారం తీవ్ర భూకంపం సంభవించింది. దీంతో రష్యా, అమెరికా, జపాన్ తదితర దేశాలకు సునామీ హెచ్చరికలు, అడ్వైజరీలు జారీ అయ్యాయి. భూకంపం కారణంగా రష్యాలోని కురిల్ దీవులు, జపాన్ ఉత్తర ప్రాంతంలోని అతి పెద్ద ద్వీపం హక్కైడో, హవాయి తీరంలో సునామీ ప్రభావం కనిపించింది. సముద్రపు అలలు కాలిఫోర్నియా తీరాన్ని తాకాయి. ఇండోనేషియా, మలేసియా దేశాలకు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు తీర ప్రాంతం వద్దకు వెళ్లవద్దని అమెరికా జాతీయ వాతావరణ సేవల విభాగం ప్రజలను హెచ్చరించింది. సముద్రానికి సమీపంలోని ప్రాంతాలలో ప్రజలను అధికారులు తరలించారు. కమ్చట్కా ద్వీపకల్పంలో సంభవించిన ఈ భూకంపం 1952 తర్వాత వచ్చిన అత్యంత శక్తివంతమైన ఉపద్రవమని నిపుణులు చెబుతున్నారు. అయితే, భూకంపం లేదా సునామీ కారణంగా ఎక్కడా మరణాలు సంభవించలేదని క్రెమ్లిన్ తెలిపింది. మార్కెస్వాస్ దీవులను సునామీ అలలు నాలుగు మీటర్ల ఎత్తున తాకవచ్చునని ఫ్రెంచ్ పాలినేసియా ప్రజలను హెచ్చరించింది.

ఒరేగాన్ సరిహద్దుకు దక్షిణంగా పదిహేను మైళ్ల దూరంలో ఉన్న క్రెస్సెంట్ పట్టణాన్ని మూడున్నర అడుగుల ఎత్తున్న సునామీ అలలు ముంచెత్తాయి. మరోవైపు సునామీ హెచ్చరికలు జారీ చేసిన

ప్రతీకాత్మక చిత్రం

కంబోడియా ప్రభుత్వం పసిఫిక్ తీరం వెంబడి ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించింది. బీచ్‌లను మూసివేశారు. హవాయి అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వరదనీటిని గమనిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచిస్తున్నారు.

జపాన్, హవాయి, అలాస్కాను తాకిన అలలు కాలిఫోర్నియా తీరాలకు చేరాయి. రష్యాలోని కొన్ని ప్రాంతాలలో భూకంపం కారణంగా భవనాలు దెబ్బతిన్నాయి. న్యూజిలాండ్ ప్రభుత్వం కూడా తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసింది. బలమైన, అసాధారణమైన గాలులు వీయవచ్చునని, అనూహ్య పరిణామాలు సంభవించవచ్చునని హెచ్చరించింది. కొన్ని చోట్ల సునామీ ముప్పు తప్పడంతో ఆ మేరకు అడ్వైజరీలు జారీ చేశారు.

రష్యాలోని కమ్చాట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించిన నేపథ్యంలో అధికారులు పసిఫిక్ తీరం అంతటా సునామీ హెచ్చరికలు చేశారు. ఉత్తర కురిల్ దీవుల నుంచి హవాయి ద్వీప సమూహం వరకు, అలాగే అమెరికా పశ్చిమ తీరానికి సునామీ ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. దీనితో తీరంలోని మిగతా 7లో

'లూలూ'కు భూముల కేటాయింపుపై సమగ్ర విచారణ

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నం, విజయవాడలో లూలూ గ్రూపునకు భూముల కేటాయింపుపై సమగ్ర విచారణ చేస్తామని హైకోర్టు ప్రకటించింది. రెండు జిఓలను పిటిషనర్ సవాల్ చేయాలని చెప్పింది. ఆ తర్వాత విచారణ చేస్తామని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. విశాఖలో 13.74 ఎకరాల భూమిని ఎలాంటి బిడ్లు లేకుండా లూలూ గ్రూపునకు కేటాయిస్తూ ఇచ్చిన జిఓ 45ను రద్దు చేయాలని విశాఖ న్యాయవాది పాకా సత్యనారాయణ పిల్ వేశారు. విజయవాడలో కూడా లూలూకు భూమి ఇవ్వడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని న్యాయవాది చెప్పారు. విశాఖలో కేటాయించిన భూమి మార్కెట్ విలువ రూ.50 కోట్లు ఉంటుందన్నారు. ధర్మాసనం స్పందిస్తూ, విజయవాడలో లూలూ గ్రూపునకు భూ కేటాయింపులకు సంబంధించిన జిఓను కూడా సవాల్ చేయాలని పిటిషనర్‌కు చెప్పింది.

అవకాశాలు అందుకోండి

- సింగపూర్ పెట్టుబడిదారులకు ఆహ్వానం
- రాష్ట్రానికి బయలుదేరిన సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెట్టుబడులకు, వ్యాపార అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని సింగపూర్ పెట్టుబడిదారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా చివరిరోజైన బుధవారం కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్(ఇండియా), మందాయ్ వైల్డ్‌లైఫ్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ తదితర సంస్థల ప్రతినిధులతో సిఎం వేర్వేరుగా భేటీ అయ్యారు. రియల్ ఎస్టేట్, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్‌షిప్స్ వంటి అంశాలపై కెపిటా ల్యాంగ్ గ్రూపు ప్రతినిధులు సంజీవ్‌దాస్ గుప్తా,

గౌరీశంకర్ నాగభూషణంతో చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్కుస్టేషన్ల అభివృద్ధికి ఉన్న అవకాశాలను వివరిం చారు.. ఎకోటూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్స్‌లు వంటి అంశాలపై మందాయ్ గ్రూపుతో చర్చించారు. టెమాసెక్ హోల్డింగ్స్‌ను ఆహ్వానించారు.

తిరుగుపయనమైన చంద్రబాబు

పెట్టుబడులను ఆకర్షించడం కోసం సింపగూర్‌లో నాలుగు రోజులపాటు పర్యటించిన చంద్రబాబు బుధవారం తిరుగుప్రయాణం అయ్యారు. రాత్రికి విజయవాడ చేరుకుంటారు. పర్యటన మొత్తంలో 26 కార్యక్రమాలకు సిఎం, మంత్రులు హాజరయ్యారు. సింగపూర్ అధ్యక్షులు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని లీ సైన్ లూంగ్, టాన్‌సీలెంగ్, కె.షణ్ముగంతో సమావేశం అయ్యారు. ఎపి సింగపూర్ మధ్య పరస్పర సహకారాన్ని కోరారు. గతంలో దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరణకు అవకాశం కల్పించారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్లు సిఎం వారికి తెలిపారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా ప్రభుత్వ ప్రతినిధులను ఆహ్వానించారు.

పుత్రజయను పరిశీలించనున్న మంత్రి నారాయణ

అమరావతి స్మార్ట్‌సిటీ నిర్మాణానికి సంబంధించి న పలు అంశాలను అధ్యయనం చేస్తున్న మంత్రి నారాయణ ఆగస్టు 1,2 తేదీల్లో మలేషియాలోని పుత్రజయ, కౌలాలంపూర్‌లో పర్యటించనున్నారు. రాజధానిలో మౌలిక వసతుల నిర్మాణం, భవనాలు, భారీ కన్వెన్షన్ సెంటర్లకు సంబంధించి పలు అంశాలను అధ్యయనం చేయనున్నారు.

భారత్‌పై మళ్లీ ట్రంప్ బాదుడు

- సుంకాలు 25 శాతానికి పెంపు
- ఆగస్టు 1 నుంచే అమలు

వాషింగ్టన్ : భారత్‌ను అత్యంత సన్నిహిత మిత్రదేశంగా పేర్కొంటూనే అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సుంకాల బాదుడు మొదలెట్టారు. భారత్, అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగాల్సివున్న నేపథ్యంలో ఆయన మంగళవారం ఈ నిర్ణయాన్ని వెల్లడించడం గమనార్హం. 'భారత్ మాకు మిత్ర దేశమే. కానీ రష్యా నుంచి ఆయుధాలు, చమురు కొనుగోలు చేస్తోంది. పైగా ఇతర దేశాలకంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తోంది. అది సరికాదు. అందుకే మేము కూడా 20 శాతం నుంచి 25 శాతం సుంకాలు పెంచుతున్నాం. ఆగస్టు 1 నుంచే అమల్జేస్తాం' అని ట్రంప్ వెల్లడించారు. అయితే.. ఇది ఇంకా ఖరారు కాలేదని ఆయన తెలిపారు. ఆగస్టు 1 గడువు ముందు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం జరగాల్సి ఉంది. కాగా.. ఇంకా ఈ చర్చలు జరుగుతున్నాయి. అమెరికా ఎగుమతులకు మార్కెట్ అవకాశాలను విస్తృతం చేయాలని ఆయన భారత్‌పై ఒత్తిడి చేస్తున్నారు. ఆగస్టు 1 నుంచి అనేక దేశాలపై పరస్పర సుంకాలు అమలులోకి రానున్నాయి. ఏప్రిల్‌లో ట్రంప్ అధిక సుంకాలను ప్రకటించి.. చర్చల కోసం 10 శాతం తగ్గించారు.

భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి మరికొన్ని చర్చలు అవసరమని అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ పేర్కొన్నారు. అమెరికా విధించిన ఆగస్టు 1 గడువు సమీపిస్తున్న తరుణంలో గ్రీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ఇటీవలే ఐదు రౌండ్ల చర్చలను పూర్తి చేసింది. "మేము భారత అధికారులతో మాట్లాడుతూనే ఉన్నాము. చాలా సానుకూల చర్చలు జరిగాయి. భారత్ తమ మార్కెట్‌లో కొన్ని భాగాలను తెరవడానికి ఆసక్తిని వ్యక్తం చేసిందన్నారు." అని జామిసన్ తెలిపారు.

శతవసంతాల పోరాట ధీర

విఎస్ అచ్యుతానందన్ సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నాయకులు అచ్యుతానందన్ తన జీవితాన్ని పోరాటంగా మార్చి, శతాబ్దపు పోరాటాన్ని నిర్మించారని సిపిఎం కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సంతాప సభలో పాల్గొన్న పలువురు వక్తలు నివాళు లర్పించారు. హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. సభలో ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కమ్యూనిస్ట్ ఉద్యమానికి వి.ఎస్ చేసిన కృషిని, అట్టడుగు వర్గాల కోసం ఆయన చేసిన అచంచల పోరాటాన్ని నేతలు గుర్తు చేసుకున్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబీ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు కూడా వి.ఎస్.పోరాటం కొనసాగించిన నాయకుడని అన్నారు. పేదరికంతో బాధపడుతూ జీవన పరిస్థితులతో పోరాడి కార్మిక వర్గం నుండి ఉద్భవించిన కార్మిక నాయకుడు వి.ఎస్ అని కొనియాడారు. ఆయన ఏడో తరగతి వరకు చదువుకున్నట్లు అధికారికంగా ఉన్నప్పటికీ, విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రజా సమస్యలు, పోరాటాల గురించి ఆయనకు అవగాహన ఉందని గుర్తు చేశారు. ఆయన కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, పాఠశాల

సిపిఎం కేంద్ర కమిటీ నిర్వహించిన విఎస్ సంతాప సభలో ప్రసంగిస్తున్న పార్టీ ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ

విద్య, ఐటి రంగాలకు విజయాలు తీసుకువచ్చారని అన్నారు. అదే సమయంలో అన్యాయం జరిగిన చోట, ప్రజా సమస్యలు ఉన్న చోట, వి.ఎస్ ఎర్ర జెండాతో ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో కమ్యూనిస్ట్ పోరాటాలకు వి.ఎస్ ఒక దిశానిర్దేశం చేశారని సిపిఎం సీనియర్ నేత ప్రకాశ్‌కరత్ గుర్తు చేసుకున్నారు. పార్టీ కమిటీలు, పరిపాలనా స్థాయిలో తన నిర్ణయాలలో ఆయన దృఢంగా ఉన్నారని అన్నారు. మార్క్సిస్ట్, లెనినిస్ట్ సూత్రాలపై ఆయనకు దృఢ విశ్వాసం ఉందని, దఢ సంకల్పంతో తన వైఖరిని ప్రకటించారని పేర్కొన్నారు. కేరళలోని శ్రామిక ప్రజలకు వి.ఎస్ ఎలా ప్రియమైన నేతయ్యారో ప్రతి కమ్యూనిస్ట్ గుర్తుంచుకోవాలని, ఆయన ప్రతిపాదించిన ఉన్నత విలువలను అనుసరించాలని ప్రకాష్ కరత్ సూచించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు విజు కృష్ణన్ మాట్లాడుతూ పోరాటాలు, మిగతా 7లో

సులోచన ఫామ్‌హౌస్‌లో రూ.11 కోట్ల నగదు స్వాధీనం

- వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారంతో ఎపి సిట్ అధికారుల సోదాల్లో లభ్యం
- లిక్కర్ స్కామ్ డబ్బుగా నిర్ధారణ!

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

లిక్కర్ స్కామ్ కేసు నిందితుడు వరుణ్ పురుషోత్తం నుంచి సేకరించిన సమాచారంతో తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి చెందిన సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్, ఈ కేసులో నిందితుల ఇళ్లల్లో ఆంధ్రప్రదేశ్ సిట్ అధికారులు మంగళవారం అర్ధరాత్రి మంచి బుధవారం ఉదయం వరకు సోదాలు నిర్వహించారు. ఫార్మ్ గెస్ట్‌హౌస్ స్టోర్ రూంలో 12 అట్టపెట్టెల్లో దాచిపెట్టిన రూ.11 కోట్ల నగదు, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ డబ్బు లిక్కర్ స్కామ్‌కు సంబంధించిందని, రాజ్ కసిరెడ్డి సూచన మేరకు ఇక్కడ భద్రపర్చారని సిట్ అధికారులు నిర్ధారణకు వచ్చినట్టు సమాచారం. వర్ధమాన్ కాలేజీకి చెందిన వినయ్‌రెడ్డితోపాటు తీగల విజయేందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. ఈ గెస్ట్ హౌస్ విజయేందర్‌రెడ్డిదిగా గుర్తించారు. ఆయన తల్లి సులోచన పేరుతో ఫామ్‌హౌస్ ఉంది. అక్కడే వర్ధమాన్ కళాశాల క్రీడా ప్రాంగణం, మిగతా 7లో

కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాజ్యసభ నుంచి వాకౌట్ చేస్తున్న ప్రతిపక్ష పార్టీల సభ్యులు

ప్రధాని మోడీ మౌనం వీడాలి

- పార్లమెంట్ ఆవరణలోనే ఉండి సభకు ఎందుకు హాజరుకారు?
- రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరుగుతున్న వేళ బాధ్యతాయుతమైన దేశ ప్రధాని మోడీ ప్రతిపక్షాల ప్రశ్నలకు ఎందుకు ఇవ్వరని ప్రతిపక్ష నేతలు ప్రశ్నించారు. చర్చపై ప్రధాని మోడీ సమాధానం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. రాజ్యసభలో రెండో రోజూ బుధవారం కూడా పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చ కొనసాగింది. ప్రధానమంత్రి పార్లమెంటుకు హాజరై కూడా రాజ్యసభకు ముఖం చాటేశారంటూ ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ప్రధాని సభకు హాజరై మాట్లాడాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. హోం మంత్రి అమిత్ షా ప్రసంగం సమయంలో ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. 'ప్రధానమంత్రి సభకు వచ్చి సమాధానం ఇవ్వాలని ప్రతిపక్షాలు అడుగుతున్నాయి. అయినా, ప్రధాని పార్లమెంటు ప్రాంగణంలో ఉండి కూడా సభకు హాజరుకాకపోవడం పెద్దలసభను అవమానించినట్టే' అని ప్రతిపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గే విమర్శించారు. ప్రధానమంత్రి సమాధానం ఇవ్వాలంటూ ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో ఆయన తమ కార్యాలయంలో (పిఎంఓ) ఉన్నారని సభకు అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు కోరినంత మిగతా 7లో

కరేడులో కార్పొ'రేట్ డ్రామా'!

- సంప్రదింపుల కమిటీ సమావేశానికి వెళ్లింది ముగ్గురు రైతులే
- ఎంఎల్ఎ కనుసన్నల్లో ప్రజలను చీల్చే వ్యూహం
- వాస్తవం తెలియడంతో భూములిచ్చేది లేదంటూ బారులు తీరుతున్న రైతులు

2

'మహిళలకు ఉచిత బస్సు'కు పరిమితుల్లేవు

- ఎక్కడ నుంచి ఎక్కడికైనా ప్రయాణించొచ్చు
- ఆర్‌టిసి ఎండి ద్వారకా తిరుమలరావు

3

ప్రజాశక్తి
ప్రతి అక్షరం-ప్రజల పక్షం
45వ వార్షికోత్సవం
ఆహ్వానం
45th ANNIVERSARY 2025 GUNTUR



కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రదానోత్సవ సభ

తేది : 01-08-2025, ఉదయం 10.00 గంటలకు
రెవెన్యూ కళ్యాణ మండపం, బ్రాడీపేట, గుంటూరు.

మోటూరు హనుమంతరావు స్మారకోపన్యాసం
అంశం : "ప్రజాస్వామ్యం - పత్రికా స్వేచ్ఛ"
వక్త : గౌ॥ ప్రబీర్ పుర్కాయస్థ, ప్రధాన సంపాదకులు, న్యూస్ క్లిక్

45వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కర్త
గౌ॥ ఆలపాటి సురేష్ కుమార్, చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ

విశిష్ట అతిథి
గౌ॥ కె.ఎస్. లక్ష్మణరావు, శాసన మండలి పూర్వ సభ్యులు

గౌరవ అతిథులు
గౌ॥ తెలకపల్లి రవి, చైర్మన్, ఎంహెచ్ అవార్డు ఎంపిక కమిటీ
గౌ॥ నల్లి ధర్మారావు, కవి, సీనియర్ పాత్రికేయులు

అధ్యక్షులు
బి. తులసీదాస్
సంపాదకులు, ప్రజాశక్తి

మోటూరు హనుమంతరావు, వి.ఆర్. బొమ్మారెడ్డి అవార్డుల పరిచయం
వై. అచ్యుతరావు
చీఫ్ జనరల్ మేనేజర్, ప్రజాశక్తి

ప్రజాశక్తి సాహితీ సంస్థ

'కార్గో' ప్లాన్ వెనుక రహస్య అజెండా

● కార్పొరేట్లకు భూములు కట్టబెట్టే యత్నం ● ప్రజాభిప్రాయాన్ని తీసుకోవడానికి భయమెందుకు? : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

మందస కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణం వెనుక ప్రభుత్వానికి రహస్య అజెండా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం ఒంకులూరులో కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన ర్యాలీ, అనంతరం సభలో ఆయన మాట్లాడారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని కార్గో ఎయిర్‌పోర్టు ప్రభావిత గ్రామాల ప్రజలు ఎనిమిది నెలలుగా ఆందోళన చేస్తోన్నా ప్రభుత్వం వాస్తవాలు చెప్పడం లేదన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతుల అంగీకారం లేకుండా ఒక్క సెంటు భూమి కూడా తీసుకోవడానికి వీల్లేదని తెలిపారు. గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయం తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. రైతుల నుంచి భూములను తీసుకుని కార్పొరేట్లకు అప్పగించాలని చూస్తోందన్నారు. కాకినాడ సెజ్‌లో పది వేల ఎకరాలు తీసుకుని ఒక్క పరిశ్రమ కూడా పెట్టలేదని తెలిపారు. పరిశ్రమల పేరుతో భూములు తీసుకుని వాటినే బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.లక్షల కోట్లను ఎగ్గొట్టారని వివరించారు. నెల్లూరు జిల్లా కరేడులో గత వైసిపి ప్రభుత్వం ఇండోసోల్ కంపెనీ కోసం ఐదు వేల ఎకరాలు కేటాయిస్తే, షిరిడీ సాయి ఎలక్ట్రికల్ కంపెనీ జగన్ బినామీ అని అప్పట్లో టిడిపి నేతలు విమర్శించారని, ఇప్పుడు ఏకంగా టిడిపి కూటమి ప్రభుత్వం 8,500 ఎకరాలను కేటాయిస్తోందని తెలిపారు. ఇప్పుడు ఈ కంపెనీ ప్రభుత్వానికి అతిథి అయిందా?, ఎంతకాలం ప్రజలను మోసం చేస్తారు అని ప్రశ్నించారు. పి-4పై చంద్రబాబు పూటకోమాట చెప్తున్నారని, ప్రజలకు పెట్టుబడుల భాగస్వామ్యం తొలుత కల్పిస్తామన్నారని, తర్వాత సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను 20 శాతం మంది సంపన్నులు దత్తత తీసుకుంటారని చెప్పారని తెలిపారు. పేద కుటుంబాలను ఒక్క పెట్టుబడిదారుడుగానీ, పారిశ్రామికవేత్తగానీ ఆదుకున్నాడా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం జిఒ ఇచ్చినా కార్మికులు దానిని అమలు చేసుకునేలా పోరాడతారన్నారు. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానంలో ఆగమేఘాల మీద అనుమతులు ఇస్తున్న చంద్రబాబు... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు రూ.1,500 తదితర హామీల్లో ఆ స్పీడ్ లేదన్నారు. డిఎస్‌సిపై తొలి సంతకం చేసిన చంద్రబాబు ఏడాది అయినా ఇప్పటికీ ఉపాధ్యాయ పోస్టుల ఫలితాలు ప్రకటించలేదని, పోస్టింగ్‌లూ ఇవ్వలేదని తెలిపారు. కార్గో ఎయిర్‌పోర్టు కోసం మాత్రం ప్రజలను నిద్రపోనివ్వడం లేదన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో అదానికి కేటాయించిన హైడ్రో పంప్డ్ స్టోరేజీపై అక్కడి ప్రజల ఆందోళనతో ప్రభుత్వం జిఒ ఉపసంహరించుకుందని, ప్రజల్లో ఆగ్రహాన్ని గుర్తించి మందసలోనూ కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మందస ఎయిర్‌పోర్టు ప్రభావిత ప్రాంత ప్రజల పోరాటానికి సిపిఎం చివరి వరకు వెన్నుదన్నుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

గ్రామస్తుల ర్యాలీ

కార్గో ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ రాంపురం, ఎం.గంగువాడ, టి.గంగువాడ, బిడిమి, సంతోషనగర్, బేతాళపురం, మెట్టూరు, బర్రివానిపేట, లక్ష్మీపురం, అనకాపల్లి తదితర గ్రామాల ప్రజలు ఒంకులూరుకు చేరుకున్నారు. ఒంకుటూరు గ్రామస్తులతో కలిసి గ్రామంలోని పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 'బలవంతపు భూసేకరణ వద్దు. కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణం రద్దు చేయాలి. ఉద్దానాన్ని విధ్వంసం చేయొద్దు' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధిలోని నందన్న భవనం వద్ద సభ జరిగింది. కార్గో ఎయిర్‌పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, చాపర వెంకటరమణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎం.రామారావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు, రాంపురం సర్పంచ్ పొట్టి ధనుంజయరావు, ఒంకులూరు సర్పంచ్ ప్రతినిధి జోగి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, గ్రామస్తులు

1న మోటూరు హనుమంతరావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రదానోత్సవ సభ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు 24వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుల ప్రదానోత్సవ సభ ఆగస్టు ఒకటిన ఉదయం 10 గంటలకు గుంటూరులో నిర్వహించనున్నట్లు ప్రజాశక్తి సాహితీ సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ శర్మ తెలిపారు. గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో న్యూస్ క్లిక్ ప్రధాన సంపాదకులు ప్రబీర్ పుర్కాయస్థ 'ప్రజాస్వామ్యం - పత్రికా స్వేచ్ఛ' అన్న అంశంపై స్మారకోపన్యాసం చేస్తారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాశక్తి సంపాదకులు బి తులసీదాస్ అధ్యక్షతన జరిగే ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎంహెచ్ అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్ తెలకపల్లి రవి, సీనియర్ పాత్రికేయులు నల్లి ధర్మారావు, ప్రజాశక్తి సిజిఎం వై అచ్యుతరావు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

99 పైసలకు భూ కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నంలో ఐటి క్యాంపస్ ఏర్పాటు నిమిత్తం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)కి చేసిన 21.74 ఎకరాల భూ కేటాయింపులు హైకోర్టు తీర్పుకు లోబడి ఉంటుందని బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. 21.74 ఎకరాల భూమిని 99 ఏళ్ల పాటు 99 పైసలకు కేటాయించడంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులిచ్చింది. టిసిఎస్‌కు రూ.529 కోట్ల విలువైన 21.74 ఎకరాల భూమిని 99 పైసలకే కేటాయిస్తూ జారీ చేసిన జిఓ 7ను సవాల్ చేస్తూ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ ప్రాపర్టీ, ఎన్విరాన్మెంటల్ రైట్స్ సంస్థ జిల్లా అధ్యక్షులు నమ్మిగ్రేస్ వేసిన పిల్‌పై విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఆదేశాలు జారీ చేసింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

'ఉపాధి' అంబుడ్స్‌మెన్ల నియామకానికి కమిటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధి హామీ చట్టంలో భాగంగా అన్ని జిల్లాలకూ అబుడ్స్‌మెన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శశి భూషణ్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, సభ్యులుగా కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రతినిధి, ఆ శాఖ నామినేట్ చేయబడిన వ్యక్తి, సభ్య కార్యదర్శిగా ముఖ్య కార్యదర్శి / స్టేట్ నోడల్ అధికారి ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కరేడులో కార్పొ'రేట్ డ్రామా'!

- **సంప్రదింపుల కమిటీ సమావేశానికి వెళ్లింది ముగ్గురు రైతులే**
- **పెద్ద సంఖ్యలో వెళ్లినట్లు ప్రచారం**
- **ఎంఎల్‌ఏ కనుసన్నల్లో ప్రజలను చీల్చే వ్యూహం**
- **వాస్తవం తెలియడంతో భూములిచ్చేది లేదంటూ బారులు తీరుతున్న రైతులు**

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న నెల్లూరు జిల్లా కరేడులో కార్పొరేట్ డ్రామాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఏకతాటిపై ఉన్న ప్రజల్లో గందరగోళం సృష్టించి వారిని చీల్చే వ్యూహాలు పకడ్బందీగా అమలవుతున్నాయి. కార్పొరేట్లకు భారీగా లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా అధికార పార్టీకి చెందిన స్థానిక ఎంఎల్‌ఏ ఇంటూరి నాగేశ్వరరావు కనుసన్నల్లోనే ఈ మంత్రాంగం నడుస్తున్నట్లు సమాచారం. అయితే, తిమ్మిని బమ్మి చేసే అసత్యాలను ఎంత వేగంగా ప్రచారం చేస్తున్నారో అంతే వేగంగా వాటిలో నిజం లేదన్న విషయమూ ప్రజలకు తెలుస్తోంది. దీంతో భూములను కాపాడుకోవడానికి మరింత పట్టుదలగా వారు ఏకమవుతున్నారు. మంగళవారం నాడు కూడా ఇటువంటి కుట్రే చోటుచేసుకుంది. అది వెలుగులోకి వచ్చిన కొన్ని గంటల్లోనే వాస్తవం కూడా ప్రజలకు తెలిసింది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కార్పొరేట్లు, వారికి వంతపాడే వారు చిక్కుకున్నారు.

ఏం జరిగింది...?

భూ సేకరణ ప్రక్రియలో భాగంగా మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ ఆనంద్ సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కరేడు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని స్థానికంగా ప్రచారం చేశారు. 12.50 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాల్సి ఉండగా పరిశ్రమ పెట్టే ఇండోసోల్ కంపెనీ ఆ మొత్తాన్ని ఉదారంగా 20 లక్షల రూపాయలకు పెంచిందని, ఆక్వా, హార్టికల్చర్ పంటలకు ఇంకా ఎక్కువ మొత్తానికి ఇవ్వడానికి అంగీకరించిందని, దీంతో పెద్ద సంఖ్యలో రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారన్నది ఈ ప్రచార సారాంశం. ఈ మేరకు ఇండోసోల్ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇదే అంశం బుధవారం నాటి పత్రికల్లో ప్రముఖంగా వచ్చింది. వంద ఎకరాలు ఇవ్వడానికి రైతులు అక్కడికక్కడే ఒప్పంద పత్రాల మీద సంతకాలు చేశారని, మరో1,500 ఎకరాలకు చెందిన రైతులు కూడా సుముఖంగా ఉన్నారన్నది ఈ వార్తల్లోని కీలకాంశం. దీంతో రైతుల్లో గందరగోళం నెలకొంది.

భూ సేకరణ దాదాపు ముగిసినట్లుగానే స్థానికంగా హడావిడిచేశారు. అయితే, వాస్తవానికి జరిగింది వేరు. ఈ సమావేశానికి ఎంఎల్‌ఏ ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు ఆయన అనుచరులు పలువురు వెళ్లారు. వీరిలో స్థానిక రైతులు ముగ్గురే ఉన్నారు. వీరిలో ఇద్దరి భూములకు సంబంధించి కోర్టులో వివాదం నడుస్తోంది. మరో వ్యక్తికి 10 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు చెబుతున్నారు. ఎంఎల్‌ఏతో వెళ్లారు కాబట్టి ఈ ముగ్గురు ఆ సమావేశంలో భూములు ఇవ్వడానికి అంగీకరించినట్లు చెబుతున్నారు. దీనినే కరేడు ప్రాంతంలోని రైతులందరూ భూములివ్వడానికి అంగీకరించినట్లు విస్తృతంగా ప్రచారంలో పెట్టారు..

రైతుల స్పందనేమిటి?

విష ప్రచారంలోని వాస్తవాలు తెలియడంతో ప్రజానీకం తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నాడు పెద్ద సంఖ్యలో ఉలవపాడులోని తహశీల్దారు కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. భూములిచ్చేది లేదంటూ మరోసారి రాతపూర్వకంగా అందచేశారు. దాదాపుగా వెయ్యిమంది బుధవారం నాడు ఈ మేరకు అభ్యంతరాలను తెలిపినట్లు సమాచారం. కొన్ని గంటల్లోనే కార్పొరేట్ వ్యూహం విఫలం కావడం చర్చనీయాంశంగా మారింది.

మా భూములు ఇవ్వబోమని అధికారులకు అర్జీలు ఇస్తున్న కరేడు ప్రజలు

రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

● పోరాట కమిటీ ఆగ్రహం

ప్రజాశక్తి -ఉలవపాడు

కరేడు భూ సేకరణ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చినట్టే అంటూ వచ్చిన వార్తలపై కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈ సమావేశంలో భూ పోరాట కమిటీ జెఎసి నాయకులు మిరియం.శ్రీనువాసులు, బత్తుల. వెంకట రమణారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్. మోహన్ మాట్లాడుతూ తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండించారు. ఎందుకని 12, 13 వేల ఎకరాలు ఉండే కరేడు లో ఇద్దరు, ముగ్గురు మాటలు విని భూ సేకరణకు ఒప్పందం కుదిరినట్లు ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో న్యాయమా అనేది అడుగుతున్నామన్నారు. భూ సేకరణకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉద్యమిస్తున్నారన్నారు. ఇప్పటికైనా భూ సేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులతో మైండ్ గేమ్ ఆడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. సమావేశంలో గ్రామ రైతులు మాలకొండారెడ్డి, అజిత్ రెడ్డి, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీ.వీ.బీ కుమార్, సి.పి.ఎం.ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కే. నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు, సిఐటియు, సిపిఎం నాయకులు

పారిశుధ్య కార్మికురాలిపై టిడిపి నేత దాడి

- **బాధితురాలికి న్యాయం చేయాలంటూ పంచాయతీ కార్మికుల ధర్నా**
- **సంఘీభావం తెలిపిన సిఐటియు, సిపిఎం నేతల అరెస్టు**

ప్రజాశక్తి - మైలవరం (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం పంచాయతీ పారిశుధ్య కార్మికురాలిపై అధికార టిడిపికి చెందిన నేత దాడి చేశాడు. గిరిజన కార్మికురాలిని కారుతో ఢీకొట్టి, కాలితో విచక్షణా రహితంగా తన్ని దూర్భాషలాడాడు. దీంతో దాడి చేసిన టిడిపి నేతను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక పంచాయతీ కార్యాలయం సెంటర్‌లో ప్రధాన రహదారిపై కార్మికులు బైఠాయించి ధర్నాకు దిగారు. ధర్నాకు సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్న సిపిఎం, సిఐటియు, ఇతర ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. బాధితురాలి కథనం ప్రకారం... మైలవరానికి చెందిన భవానీ స్థానిక పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్నారు. ఎప్పటిలాగే బుధవారం ఉదయం రామకృష్ణ కాలనీలో చెత్త సేకరణకు వెళ్లిన ఆమెను స్థానిక టిడిపి నాయకుడు కటారి ఉమామహేశ్వరరావు కారులో వేగంగా వచ్చి ఢీకొట్టారు. అంతేగాక కారులో నుంచి కిందికి దిగి కాళ్లతో తన్నారు. పత్రికల్లో రాయలేని విధంగా అసభ్య పదజాలంతో, కులం పేరుతో దూషిస్తూ విచక్షణారహితంగా దాడి చేశారు. విషయం తెలుసుకున్న కార్మికులంతా మైలవరం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. కార్మికులకు సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ఆంజనేయులు, ఐలు నాయకులు సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. దాడి చేసిన ఉమామహేశ్వరావును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సిఐ చంద్రశేఖర్ మరికొందరు పోలీసులు అక్కడికి వచ్చి ధర్నా చేస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తుండగా పంచాయతీ కార్మికులు అడ్డుకున్నారు. దీంతో పారిశుధ్య కార్మికులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. నేతలను బలవంతంగా అరెస్టు చేసి మైలవరం, రెడ్డిగూడెం స్టేషన్లకు పోలీసులు తరలించారు. మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంచి విడిచిపెట్టారు. భవానీని వైద్య పరీక్షల నిమిత్తం మైలవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కటారి ఉమామహేశ్వరరావుపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు పెరిగిన జీతం అమలుకు ఆదేశాలు

● సిఅండ్‌డిఎంఎ పి సంపత్‌కుమార్ హామీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు పెరిగిన జీతం జులై 21 నుంచి అమలు చేసేలా కమిషనర్లకు ఆదేశాలు జారీ చేస్తామని సిఅండ్‌డిఎంఎ పి సంపత్‌కుమార్ హామీనిచ్చారని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు తెలిపారు. గత 17 రోజుల సమ్మెకాలపు జిఓల జారీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సంపత్‌కుమార్ తమకు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. వడ్డేశ్వరంలోని సిఅండ్‌డిఎంఎ కార్యాలయంలో సంపత్‌కుమార్‌ను ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం బుధవారం కలిసి కార్మికుల సమస్యల గురించి చర్చించింది. అలాగే ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత సమావేశం మంగళ, బుధవారాల్లో విజయవాడ బాలోత్సవ భవన్‌లో కె సామ్రాజ్యం అత్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం కార్మికుల సమస్యలపై సంపత్‌కుమార్‌తో చర్చించినట్లు ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తిరుపతమ్మ, పి శ్రీనివాసరావు, కృష్ణవేణి, దిలీప్‌కుమార్, శ్రీధర్‌బాబు, నారాయణ, పవన్, వెంకట రమణ, కృష్ణ తెలిపారు. ఉద్యోగ విరమణ వయసు పెంపుదల విషయంపై ప్రభుత్వం ఇతర డిపార్టుమెంట్లకు సంబంధించి కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే ఉత్తర్వులిస్తామని సిఅండ్‌డిఎంఎ తెలిపినట్లు చెప్పారు. ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఆప్కాస్ కొనసాగింపు విషయంపై మంత్రుల ఉపసంఘం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారని పేర్కొన్నారు.

పి-4 మెమోపై వాస్తవాలు చెప్పాలి

● వైస్ ఛైర్మన్ కుటుంబరావుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పి-4 పేరుతో టీచర్లు, సచివాలయ ఉద్యోగులు దత్తత తీసుకోవాలని ఇచ్చిన మెమోపై వాస్తవాలు వివరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు పి-4 వైస్ ఛైర్మన్ కుటుంబరావుకు బుధవారం లేఖ రాశారు. పి-4పై వివరణ వచ్చిన తరువాత ఉత్తరం రాస్తున్నానని తెలిపారు. పి-4 పేరుతో పేదరికం నిర్మూలన చేస్తామని, సంపన్నులు మార్గదర్శకులుగా 20 లక్షల బంగారు కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, కార్పొరేట్ల నుండి స్పందన రాకపోవడంతో ఆ భారాన్ని ఉద్యోగులపై వేస్తోందని తెలిపారు. దీనికి సంబంధించి జులై 25న ఏలూరు జిల్లా డిఇఒ, విజయనగరం జిల్లా సాలూరు పురపాలక సంఘం కమిషనర్ మోమోలు కూడా జారీ చేశారని పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం జులై 27న ప్రకటన కూడా విడుదల చేసిందని వివరించారు. అయితే ఏ జిల్లా అధికారి కూడా మోమోలు జారీ చేయలేదని, అవాస్తవమని పి-4 పథకం స్వచ్ఛందమని చెబుతున్నారని పేర్కొన్నారు. ఏలూరు డిఇఒ, సాలూరు పురపాలక కమిషనర్ ఇచ్చిన మోమోలనూ లేఖ ద్వారా పంపుతున్నట్లు తెలిపారు. మోమోలు తప్పుడివి అయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేదా వాస్తవమైతే అంగీకరించాలని సూచించారు. ఫేక్ అయితే ఖండన ఇచ్చి బాధ్యులను బహిరంగపర్చాలని కోరారు. ఈ పని చేయకుండా విమర్శలను కండించడం న్యాయం కాదన్నారు. కార్పొరేట్లు, పెద్ద కంపెనీలు ఎగ్గొట్టిన పన్నులు, బ్యాంకు రుణాలు ప్రభుత్వం చిత్తశుద్ధితో వసూలు చేస్తే పేదలకు అవసరమైన సౌకర్యాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. దానికి బదులుగా రాష్ట్ర సంపదను సంపన్నులకు ధారదత్తం చేస్తూ వారి దయతో ఇచ్చే దానాల ద్వారా పేదరికం పోగొట్టలేమని, మీవంటి ఆర్థిక నిపుణులకు కూడా తెలుసని తెలిపారు. దీనిపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని డిమాండ్ చేశారు.

పి-4 స్వచ్ఛందమే : కుటుంబరావు వివరణ

రాష్ట్రంలో అమలవుతున్న పి-4 కార్యక్రమం పూర్తిగా స్వచ్ఛందమేనని ఆ కార్యక్రమ వైస్ ఛైర్మన్ కుటుంబరావు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖకు ఈ మేరకు ఆయన వివరణ ఇచ్చారు. లేఖలో పేర్కొన్న విధంగా ఎక్కడైనా ఆదేశాలు ఇచ్చివుంటే వాటిని తక్షణమే ఉపసంహరించాలని అధికారులను ఆదేశిస్తామని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సమానత్వ సాధన లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం పూర్తిగా స్వచ్ఛందమేనని ఆయన వివరించారు.

డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్

● ఉపాధ్యాయుల ఫోరమ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని ఉపాధ్యాయుల ఫోరమ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌కు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సహా ఉపాధ్యాయ ఫోరం కన్వీనర్లు కలిసి వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. 2004 సెప్టెంబరు ఒకటి కంటే ముందే నోటిఫికేషన్ పొంది కేవలం ప్రభుత్వాల జాప్యం వల్ల ఆ తరువాత ఉద్యోగాల్లో చేరిన డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులకు, ఇతర శాఖల్లో చేరిన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వాలు ఇప్పటికే 15 సార్లకుపైగా తమ వివరాలు సేకరించినప్పటికీ తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెంబరు 57తోపాటు ఢిల్లీ, పంజాబ్ హైకోర్టులు ఇచ్చిన తీర్పులు పాత పెన్షన్ ఇవ్వాలని స్పష్టం చేశాయన్నారు. తెలంగాణలో పాత పెన్షన్ అమలు చేయాలని హైకోర్టు ఈ నెల 29న తీర్పు ఇచ్చిందని తెలిపారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆగస్టు 25న విజయవాడలో మహాధర్నాను నిర్వహించనున్నట్లు తెలిపారు. సిఎస్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర నాయకులు శివశంకర్‌రావు, నాగరాజు, శ్రీలక్ష్మి, త్రినాథ్, ఎంవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

అట్రాసిటీ కేసుల నమోదులో నిర్లిప్తత

● ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ జవహర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు విషయంలో కొంత మంది అధికారులు నిర్లిప్తతతో వ్యవహరిస్తున్నారని ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 13 కేసులు వస్తే, కేవలం 3 కేసులు మాత్రమే నమోదు చేశారని విజయవాడలోని ఎస్‌సి కమిషన్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుడు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతా యుతంగా పనిచేసి, వారి దృష్టికి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేయాలన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణలో రాజీ పడేది లేదన్నారు. ఈ ఏడాది మొత్తం 135 అట్రాసిటీ కేసులు కమిషన్ దృష్టికి వచ్చాయని తెలిపారు. గడిచిన మూడు నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. భూములకు సంబంధించి రీ సర్వేలో ఫిర్యాదులొస్తే పోలీసులు స్వీకరించాలన్నారు. గురుకుల పాఠశాలల్లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసుపై చర్యలు తీసుకోవాలని కోరారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అధిక సంఖ్యలో అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు.

వైసిపి నేతలకు నోటీసులు

ప్రజాశక్తి- నెల్లూరు

నెల్లూరు జిల్లాలో మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం పర్యటించనున్న నేపథ్యంలో పలువురు వైసిపి నాయకులకు బుధవారం పోలీసులు నోటీసులు అందించారు. కోవూరు మాజీ శాసనసభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సిపి యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జునకు నోటీసులు అందించి ఎటువంటి ప్రదర్శనలు నిర్వహించొద్దని, రెచ్చగొట్టే విధమైన ప్రకటనలు చేయరాదని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు.

జగన్ పర్యటనకు గట్టి బందోబస్తు

జగన్ పర్యటనలో భద్రతాపరంగా ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు 900 మంది పోలీసు అధికారుల పర్యవేక్షణలో నిరంతర నిఘా కొనసాగుతుందని గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి తెలిపారు.

కిషోర్‌పై పదే పదే కేసులపై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

వైసిపి నాయకుడు తురకా కిషోర్‌పై పదే పదే కేసులు నమోదు చేయడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. బెయిల్‌పై బయటకు రాగానే మళ్లీ కేసు నమోదు చేసి అరెస్టు చేయడంలో ఆంతర్యం ఏమిటని పోలీసులను ప్రశ్నించింది. 2024లో ఘటన జరిగితే 14 నెలలకు కేసు నమోదు చేయడం ఏమిటని ఆరా తీసింది. విచారణను ఆగస్టు 4కు వాయిదా వేస్తూ జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ జగడం సుమతితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశించింది. గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలైన తన భర్త తురకా కిషోర్‌ను రెంటచింతల పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ ఆయన భార్య తురకా సురేఖ అత్యవసర లంచ్‌మోషన్ పిటిషన్ వేశారు. ఒకదాని తర్వాత మరో కేసు పెడుతున్నారని ఆమె న్యాయవాది చెప్పారు. ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్టు చేస్తున్నారని చెప్పారు. ఇలా 12 కేసులు పెట్టారన్నారు. దీనిపై ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది విష్ణుతేజ ప్రతివాదన చేస్తూ, కిషోర్‌పై హత్యాయత్నం ఫిర్యాదు మంగళవారం అందిందన్నారు. అతనిని కింది కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 8న ఘటన జరిగిందన్నారు. దీంతో హైకోర్టు పైవిధంగా ప్రశ్నించింది.

ఖజానాకు నష్టంపై పిల్

ప్రజాశక్తి-అమరావతి

గత ప్రభుత్వ చర్యల వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూరిందంటూ కూటమి సర్కారు అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతప్రతం ఆధారంగా సిబిఐ, ఇడి విచారణకు ఆదేశించాలంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఇడి, సిబిఐ, ఆదాయపు పన్నుశాఖ అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ఉండేలా దర్యాప్తును పర్యవేక్షించేందుకు రిటైర్డు న్యాయమూర్తి లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని ఢిల్లీకి చెందిన న్యాయవాది మెహక్ మహేశ్వరి పిల్‌లో కోరారు. నాటి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ పిల్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఎదుట బుధవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ మెహక్ మహేశ్వరి ఆన్‌లైన్ ద్వారా వాదనలు వినిపించారు. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా పడింది.

శివాజీ

రాజశేఖర్

శివాజీ, రాజశేఖర్‌కు బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డులు

ప్రజాశక్తి అమరావతి

ప్రజాశక్తి అమరావతి బ్యూరోలో పనిచేస్తున్న మంచికలపూడి శివాజీ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు ప్రజాశక్తి విలేకరి పీతల రాజశేఖర్ ఈ ఏడాది విఆర్ బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపికయ్యారు. ఆగస్టు 1వ తేదీన గుంటూరులో జరిగే మోటూరు హనుమంతరావు 24వ స్మారక సభలో ఈ అవార్డుల ప్రదానం జరుగుతుంది. ప్రజాశక్తి మెయిన్ పేజీల్లో ఎక్కువ ఉత్తమ కథనాలు రాసిన ఒకరిని, టాబ్లాయిడ్లలో అత్యధిక ఉత్తమ కథనాలు రాసిన ఒకరిని ప్రతిఏటా ఎంపిక చేసి, ఈ అవార్డులు ఇవ్వటం జరుగుతుంది. శివాజీ 2011లో ప్రజాశక్తి ఎటివిటి విభాగంలో చేరారు. 2013లో రాతపరీక్ష ద్వారా ప్రజాశక్తి జర్నలిజం కళాశాలకు ఎంపికై, శిక్షణ అనంతరం 2014 నుంచి ప్రజాశక్తి న్యూస్‌బ్యూరోలో పనిచేస్తున్నారు. రాజోలు విలేకరి రాజశేఖర్ 2009 నుంచి ప్రజాశక్తిలో పనిచేస్తున్నారు. ఈ ఏడాది అవార్డుకు ఎంపికైన శివాజీ, పీతల రాజశేఖర్‌లకు పత్రిక సంపాదకులు బి.తులసీదాస్, సిజిఎం వై.అచ్యుతరావు అభినందనలు తెలిపారు.

ఎంఇఒ-1 పోస్టును ఉమ్మడి సీనియార్టీతోనే భర్తీ చేయాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మండల విద్యాశాఖాధికారి (ఎంఇఒ-1) పోస్టును పంచాయతీరాజ్ యాజమాన్యాల ఉమ్మడి సీనియార్టీ ద్వారా భర్తీ చేయాలని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) డిమాండ్ చేసింది. జోన్-2 పరిధిలో ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేసే స్కూల్ అసిస్టెంట్ల ద్వారా పోస్టును భర్తీ చేసేందుకు వివరాలు సేకరించడాన్ని ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తోందని ఛైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన జిఒలు అమలు చేయాల్సి ఉండగా, ప్రభుత్వ అధికారులే పక్షపాత వైఖరితో వ్యవహరించడం సరైంది కాదని ఫ్యాప్టో కార్యవర్గం అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలన్నారు.

'మహిళలకు ఉచిత బస్సు'కు పరిమితుల్లేవు

- ఎక్కడ నుంచి ఎక్కడికైనా ప్రయాణించొచ్చు
- ఆర్‌టిసి ఎండి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణంపై ఇప్పటి వరకు ఎటువంటి ఆంక్షలూ నిర్దేశించలేదని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చని ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరులమలరావు తెలిపారు. గుంటూరు ఆర్‌టిసి బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు పథకం సన్నద్ధతపై అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ పథకం అమలులో ఎదురయ్యే సవాళ్లు, సమస్యలపై డిపో మేనేజర్లకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ప్రాంతీయ ఛైర్మన్ సురేష్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి చెందిన ఆధార్ కార్డు చూపి మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. ఇతర రాష్ట్రాల చిరునామాతో ఉండే ఆధార్ కార్డులు చెల్లవని చెప్పారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌తోపాటు నగరాల్లోని మెట్రో, సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశం అనంతరం దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని చెప్పారు. ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగును తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం అమలులో ఇబ్బందులను అధిగమించేందుకు ముందస్తుగా జిల్లాల పర్యటనలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌టిసి ఎండి ద్వారకా తిరుమలరావు

'ఉచిత బస్సు'కు నాలుగు కేటగిరీలు !

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి అమలులోకి తీసుకురానున్న ఆర్‌టిసిలో మహిళల ఉచిత ప్రయాణం పథకం కోసం నాలుగు కేటగిరిల బస్సులను కేటాయించనున్నట్లు తెలిసింది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో బస్సులను ఈ పథకం కోసం వినియోగించుకోవాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. దీనికి సంబంధించిన మరింత కసరత్తులో భాగంగా అధికారులు జిల్లాలకు, జోనల్ కార్యాలయాలకు వెడుతున్నారు. క్షేత్రస్థాయిలో జిల్లాల వారిగా అందుబాటులో ఉన్న బస్సులను, వాటి రన్నింగ్ కండిషన్‌ను పరిశీలించి తుది నివేదికను సిద్ధం చేయనున్నట్లు సమాచారం. ఆగస్టు మొదటివారంలో జరగనున్న కేబినెట్ సమావేశ:లతో చర్చించిన అనంతరం ఈ పథకాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అర్‌టిసి అధికారులు చెబుతున్న సమాచారం ప్రకారం రాష్ట్రంలోని 129 ఆర్‌టిసి డిపోల్లో 1,584 ఎక్స్‌ప్రెస్, 5,380 పల్లెవెలుగు , 289 మెట్రో,733 సిటీ బస్సులు ఉచిత ప్రయాణం పథకం కోసం అందుబాటులలో ఉన్నాయి. ప్రయాణీకుల రద్దీని బట్టి వీటిని కేటాయించనున్నారు. రద్దీకి అవకాశం ఉండే రూట్లకు సంబంధించి కూడా అధికారుల ఇప్పటికే నివేదిక సిద్ధం చేశారు. ఈ పథకం కోసం ఆధార్‌ను గుర్తింపుకార్డుగా అనుమతించాలని భావిస్తున్నారు.

మౌలికసదుపాయాలపై దృష్టి

బస్‌స్టేషన్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత నివ్వాలని ఈ ప్రక్రియలో భాగంగా బస్ స్టేషన్లు డిపోల్లో ఏమేమి సౌకర్యాలు కల్పించాలో గుర్తించి ప్రాధాన్యతగా ఆయా పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

బస్‌స్టేషన్లలో ప్రయాణీకుల రద్దీ పెరగనున్న నేపథ్యంలో మరుగుదొడ్ల సంఖ్య పెంచడం తప్పనిసరని భావిస్తున్నారు. బస్‌స్టేషన్స్‌లో మహిళా ట్రాఫిక్ గైడ్స్ కూడా నియమించనున్నారు. ఎక్కువ మంది ప్రయాణీకులు ప్రయాణించేందుకు వీలుగా సిటీ బస్సులమాదిరిగా రెండు సీట్ల విధానంతో పాటు ఫుట్‌బోర్డు ప్రయాణం నివారణకు డోర్స్ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

వైద్య మిత్రల వేతనాలు పెంచాలి

- సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్య మిత్రల వేతనాలు పెంచాలని, బదిలీలు చేపట్టాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబుకు, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు వినతిపత్రాన్ని బుధవారం అందజేశారు. అనేక ఏళ్ల నుంచి సేవలందిస్తున్న వైద్య మిత్రల్లో డిగ్రీలు, పిజిలు చదువుకున్నవారే అధికంగా ఉన్నారని తెలిపారు. క్లాస్-4 కేడర్‌తో సమానంగా వీరికి వేతనం చెల్లించడం సరైందని కాదన్నారు. వీరు నిర్వహిస్తున్న విధులు సీనియర్ అసిస్టెంట్, డిఇఒలతో సమానంగా ఉన్నందున వీరికి ఆ కేడర్‌కు చెల్లిస్తున్న వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ అంశంపై గతంలోనూ అనేక పర్యాయాలు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. గతంలో ఇంటి చిరునామాల ఆధారంగా బదిలీలు చేపట్టారని, ఇప్పుడు అదేవిధంగా బదిలీలు చేపట్టాలని కోరారు.

పోరాట ఫలితంగానే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - పార్వతీపురం

గిరిజనులు, సిపిఎం పోరాటం వల్ల అదాని హైడ్రోపవర్ ప్రాజెక్ట్ రద్దయిందని, దీన్ని రాష్ట్ర కమిటీ హర్షిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ తెలిపారు. పార్వతీపురంలోని సుందరయ్య భవనంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశం ఆమె మాట్లాడారు. హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు గత ప్రభుత్వం గిరిజన భూములను అప్పగించిందని, ఆనాటి నుంచి దఫదఫాలుగా సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం కూడా అదానికే వంత పాడుతూ భూములను అప్పగించడాన్ని గిరిజన ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. 1/70 చట్టాన్ని సవరించడాన్ని, అటవీ హక్కుల సంరక్షణ చట్టాన్ని మార్చడాన్ని, జిఒ 3 రద్దును ప్రతిఘటిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ప్రాంతం బంద్ చేపట్టారని తెలిపారు. ఆనాటి పోరాటాల ఫలితంగానే పాచిపెంట మండలం కారివలస, సాలూరు మండలం కురుకుట్టిలో అదాని పవర్ ప్రాజెక్టు నిర్మాణాల రద్దుకు ప్రత్యేక జిఒ విడుదలైందన్నారు.

స్మార్ట్ మీటర్లతో ప్రజలు తీవ్రమైన ఆర్థిక భారాలు ఎదుర్కొంటున్నారని, వాటిని కూడా రద్దు చేయాలని, అనంతగిరి, అరకు, వేపాడ మండలం మారిక, నెల్లూరు జిల్లా కరేడు ప్రాంతాల్లో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు సేకరిస్తున్న భూములను తిరిగి రైతులకు ఇవ్వాలని, ప్రాజెక్టుల ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ.. కురుకూటి ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఎన్నో కుట్రలు పన్నిందని, దీన్ని సిపిఎం కార్యకర్తలు, గిరిజనులు ఎదుర్కొన్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రజలంతా ముక్త కంఠంతో వ్యతిరేకించాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.వై.నాయుడు, కె.రామస్వామి పాల్గొన్నారు.

చెన్నై షాపింగ్‌మాల్ వద్ద సి ఐటియు ఆధ్వర్యాన బైఠాయించిన ఉద్యోగులు

చెన్నై షాపింగ్ మాల్‌లో ఉద్యోగుల తొలగింపు

- సిఐటియు ఆందోళనతో దిగొచ్చిన యాజమాన్యం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని చెన్నై షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న వందమంది ఉద్యోగులను యాజమాన్యం బుధవారం ఆపేసింది. దీంతో, వారంతా సిఐటియు ఆధ్వర్యంలో షాపింగ్ మాల్ వద్ద ధర్నా చేశారు. షాపింగ్ మాల్‌లోకి వేరే ఉద్యోగులను వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు నగర కార్యదర్శి బి రమణ, ఉపాధ్యక్షులు రెడ్డి శంకరరావు మాట్లాడుతూ తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకొనే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని తేల్చి చెప్పారు. దీంతో యాజమాన్యం తరపున ప్రతినిధి శేషు వచ్చి నాయకులతో మాట్లాడారు. ఎవరినీ తొలగించడం లేదని, కొంతమందిని హైదరాబాద్‌లో ఉన్న షాపునకు వెళ్లాలని చెప్పామని తెలిపారు. ఇది ఇష్టం లేకపోతే ఇక్కడే ఉంచుతామని నాయకులకు చెప్పారు. కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, మహిళా ఉద్యోగుల పట్ల సెక్యూరిటీ గార్డులు వేధింపులు ఆపాలని, వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, లంచ్ టైమ్ పెంచాలని, మహిళా ఉద్యోగులను రాత్రి తొమ్మిది గంటలకు పంపించాలని నాయకులు డిమాండ్ చేశారు. వీటన్నింటికీ రాత పూర్వక హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని చెప్పారు. వాటికి యాజమాన్య ప్రతినిధి అంగీకరించడంతో కార్మికులు ఆందోళన విరమించారు. విజయం సాధించడం పట్ల సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి శంకరరావు, కె సురేష్ అభినందనలు తెలిపారు.

మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు : డిజిపి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మానవ అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మంగళగిరి డిజిపి కార్యాలయంలో 'మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం-దోపిడీని అంతం చేయండి' అనే నినాదంతో కూడిన పోస్టరును డిజిపి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది వ్యక్తుల స్వేచ్ఛ, హక్కులు, మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరంగా పేర్కొన్నారు. బాధితుల హక్కుల పరిరక్షణకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్‌లో ఒక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

112కు ఫోన్ చేయండి

మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 112 నెంబరుకు ఫోన్ చేయడం లేక శక్తి యాప్‌లో ఇల్లీగల్ యాక్టివిటీస్ బటన్ ప్రెస్ చేయడం లేదా వాట్సాప్ నెంబరు 7993485111కు డయల్ చేయాలని డిజిపి పేర్కొన్నారు.

శ్రీవారిసేవలో ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారిని పలువురు సినీప్రముఖులు బుధవారం సందర్శించారు. విఐపి ప్రారంభ విరామ దర్శన సమయంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, నటుడు అశోక్ కుమార్, కన్నడ సినీనటుడు పునీత్ రాజ్ కుమార్ సతీమణి అశ్వినీ, హీరో కిరీటి తదితరులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా టిటిడి అధికారులు వారికి ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

బిల్లు చెల్లించినా సరఫరాకాని విద్యుత్

- స్మార్ట్ మీటర్ వల్ల రూ.60 వేల నష్టం
- లబోదిబోమంటున్న డెయిరీ వ్యాపారి

ప్రజాశక్తి - గండేపల్లి(కాకినాడ జిల్లా)

స్మార్ట్ మీటర్ల వల్ల నష్టాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. అధిక బిల్లుల సమస్య ఒక ఎత్తు అయితే సాంకేతిక లోపాలు వ్యాపారులను నష్టాల్లోకి నెట్టేస్తున్నాయి. స్మార్ట్ మీటర్ కారణంగా కాకినాడ జిల్లా గండేపల్లికి చెందిన డెయిరీ వ్యాపారి ఒక్క రోజులోనే రూ.60 వేల వరకూ నష్టపోయారు. బాధితుడు పల్లి వినయ్ తెలిపిన వివరాల మేరకు.. గండేపల్లిలో ఐదేళ్లుగా హెరిటేజ్ డీలర్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. తన వ్యాపారానికి విద్యుత్ సరఫరా చాలా ముఖ్యం. ఫిబ్రవరిలో గండేపల్లిలోని షాపులకు అదానీ కంపెనీకి చెందిన కొంత మంది వ్యక్తులు వచ్చి స్మార్ట్ మీటర్లను వద్దన్నా బిగించేశారు. స్మార్ట్ మీటర్ బిగించక ముందు సుమారు రూ.2 వేల వరకు బిల్లు వచ్చేది. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలకు సంబంధించి బిల్లులను సక్రమంగానే చెల్లించారు. జూన్ నెల బిల్లు రూ.3,277 వచ్చింది. ఇంత మొత్తం లేకపోవడంతో బిల్లు వెంటనే చెల్లించలేకపోయారు. దీంతో ఈ నెల 29న ఉదయం పది గంటల సమయంలోఅధికారులు విద్యుత్ సరఫరాను నిలిపేశారు. చేసేదిలేక తెలిసిన వారి వద్ద అప్పు తీసుకొని ఆర్‌సి ఛార్జ్ రూ.100లతో కలిపి మొత్తం రూ.3,377 అదేరోజున చెల్లించారు. బిల్లు చెల్లించి రెండు రోజులైనా విద్యుత్ సరఫరా రాలేదు. విద్యుత్ లేక ఫ్రీజర్లు ఆగిపోయాయి. దీంతో పాలు, పాల సంబంధిత పదార్థాలు పాడయ్యే పరిస్థితి వచ్చింది. చేసేదిలేక స్థానిక విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితంలేకుండా పోయింది. విద్యుత్ సిబ్బంది వచ్చినా విద్యుత్ సరఫరాను ఎలా పునరుద్ధరించాలో తెలీక వెళ్లిపోయారు. ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కాకినాడ నుంచి అదానీ కంపెనీకి చెందిన ఇద్దరు టెక్నీషియన్లు వచ్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి వెళ్లిపోయారు. ఫ్రీజర్లు ఆగిపోవడంతో పాలు, పెరుగు, పన్నీరు, బట్టర్, ఐస్‌క్రీమ్‌లు తదితర పదార్థాలు పాడయ్యాయని, ఈ కారణంగా రూ.60 వేలు నష్టం వాటిల్లిందని డెయిరీ వ్యాపారి వాపోయారు. స్మార్ట్ మీటర్లను తొలగించి గతంలో మాదిరిగా మీటరు వేయాలని ఆయన వేడుకుంటున్నారు.

BILL RECEIPT

Eastern power

PAYMENT RECEIPT

Transaction No :	PYTM25210147111
Consumer No :	1421600116002356
Date :	29-07-2025
Section :	GANDEPALLI
ERO :	ERO-JAGGAMPETA
Received From :	CHUNDRU MANIKYAMBA
Bill Amount :	9377
RC Amount :	100
Amount Paid :	9477.00

Note : It will take minimum. 3 hours to update successful transaction on the customer account.

చెల్లించిన బిల్లు , విజయ్ నిర్వహిస్తున్న డెయిరీ

బాధితుడు పల్లి వినయ్

సహాయ గణాంకాధికారి పోస్టులు భర్తీ చేయాలి

- డైరెక్టర్ బి గోపాల్‌కు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 300 సహాయ గణాంగ అధికారుల పోస్టులను మండలాల్లో తక్షణమే నియమించాలని ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ అండ్ స్టాటిస్టికల్ సబార్డినేట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ రజనీష్‌బాబు, బివి దుర్గాప్రసాద్ కోరారు. గొల్లపూడిలో ప్రణాళికా విభాగం కార్యాలయంలో సంఘం జనరల్‌బాడీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొమ్మిది రూరల్ మండలాల్లో, 9 అర్బన్ మండలాల్లో మొత్తం 18 చోట్ల సహాయ గణాంకాధికారి పోస్టులు మంజూరు చేయాలన్నారు. ప్రతి రెవెన్యూ డివిజన్లోనూ ఒక గణాంకాధికారిని ఏర్పాటు చేయాలని, సహాయ గణాంకాధికారి పేరును మండల ప్రణాళిక గణాంకాధికారిగా మార్చాలని కోరారు. ఉప గణాంకాధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే కంప్యూటర్లు, లేజర్ ప్రింటర్లు, బడ్జెట్ ప్లానును మార్చి ప్రతినెలా ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని కోరారు. దీనికి స్పందించిన గణాంకశాఖ డైరెక్టర్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు చెంచురెడ్డి, ఎపిఎస్ నాయుడు, బివి మాధవి, సిహెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లూలూకు కేటాయించిన భూముల్లో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

లూలూకు భూ కేటాయింపులపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

టిడిపి కూటమి ప్రభుత్వం విశాఖ సాగర తీరంలో విదేశీ బహుళజాతి సంస్థ లూలూ మాల్‌కు చట్టవిరుద్ధంగా భూ కేటాయింపులు చేయడాన్ని ఖండిస్తూ ఆ భూముల్లో సిపిఎం ఆధ్వర్యాన మంగళవారం నిరసన తెలిపారు. భూ కేటాయింపులు రద్దు చేయాలని, అక్రమ కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే సిబిఐతో సమగ్ర దర్యాప్తు జరపాలని, సదరు భూములను సైన్స్ పార్క్‌గా అభివృద్ధి చేయాలని నినదిస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ.. విశాఖ తీరంలో లూలూకు కేటాయించిన భూములు అత్యంత విలువైనవని తెలిపారు. ఆ భూములు సిఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రతి ఏటా నావికా విన్యాసాలు జరుగుతున్నాయని, దేశ రక్షణకు సంబంధించి అనేక కార్యకలాపాల నిర్వహణకు ఈ ప్రాంతం వేదికవుతోందని, అంతటి కీలక ప్రాంతంలో ఒక విదేశీ బహుళజాతి సంస్థను ఎలా అనుమతిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ 13.74 ఎకరాల భూమి సుమారు మూడు వేల కోట్ల రూపాయలు విలువగలదని, చదరపు అడుగు భూమిని కేవలం రూ.1.50లకు కేటాయించడం దారుణమని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద మొత్తంలో భూములను స్వదేశీ, విదేశీ బహుళ జాతి సంస్థలకు, ప్రయివేటు వ్యక్తులకు రాకెట్ వేగంతో కట్టబెడుతోందని విమర్శించారు. కార్యక్రమంలో జివిఎంసిలోని సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.గంగారావు, పార్టీ జిల్లా నాయకులు పి.మణి, కుమార్, బొట్టా ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

హెచ్చు టారిఫ్‌లతో అనిశ్చితి

- ఐఎంఎఫ్ అంచనా

వాషింగ్టన్ : అమెరికా విధాన మార్పులు, వాణిజ్య ఆటంకాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనిశ్చితిని ఎదుర్కోవచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనా వేసింది. ఈ ఏడాది 2025లో గ్లోబల్ ఆర్థిక వృద్ధి 3.0 శాతంగా, 2026లో 3.1 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. ఇది గత దశాబ్దం సగటు వృద్ధితో సమానం. జపాన్ మినహా ప్రధాన ఆర్థిక వ్యవస్థల వృద్ధి అంచనాలు స్వల్పంగా పెరిగాయి. కాగా.. అమెరికా అమలు చేస్తోన్న 17 శాతం సుంకాలు గ్లోబల్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని ఐఎంఎఫ్ తన రిపోర్ట్‌లో హెచ్చరించింది. డాలర్ విలువ తగ్గడం, ఐరోపాలో ఆర్థిక ఉద్దీపనలు, అమెరికాలో టాక్స్ తగ్గింపు, తగ్గిన ఇంధన ధరలు సానుకూల ప్రభావం చూపొచ్చని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పియరీ ఒలివియర్ గౌరించాస్ పేర్కొన్నారు. ఏప్రిల్‌లో ఊహించిన 24 శాతం సుంకాల కంటే 17 శాతం తక్కువైనప్పటికీ, ఈ సుంకాలు గ్లోబల్ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తాయన్నారు

ఐడిబిఐ బ్యాంక్ ఛైర్మన్ మనోహరన్ మరణం

ముంబయి : ఐడిబిఐ బ్యాంక్ పార్ట్ టైమ్ ఛైర్మన్, స్వతంత్ర డైరెక్టర్ టిఎన్ మనోహరన్ (69) ముంబయిలో నిద్రలో గుండెపోటుతో మరణించారు. 2022 ఫిబ్రవరి నుంచి ఐడిబిఐ బ్యాంక్‌తో అనుబంధం కలిగి ఉన్నారు.

తన విస్తృత అనుభవంతో బ్యాంక్‌కు మార్గదర్శనం చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, చార్టర్డ్ అకౌంటెంట్ అయిన మనోహరన్ కెనరా బ్యాంక్ మాజీ ఛైర్మన్‌గా, సత్యం కంప్యూటర్స్ రివైవల్‌లో కీలక పాత్ర పోషించారు. ఆయన మరణంపై ఐడిబిఐ బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ఆసుస్ బ్రాండ్‌అంబాసీడర్‌గా రాజ్ షమానీ

హైదరాబాద్ : అసూస్ ఇండియా ప్రముఖ పాడ్‌కాస్టర్ రాజ్ షమానీని ఎక్స్‌పర్ట్‌బుక్ సిరీస్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యం భారతీయ నిపుణుల ఆశయాలను, పురోగతిని, విజయాన్ని శక్తివంతం చేయడం లక్ష్యంగా ఉందని ఆసంస్థ పేర్కొంది. రాజ్ షమానీ 1.8 కోట్ల సబ్‌స్క్రైబర్లను కలిగి ఉన్నారు.

ఇండిగో లాభాల్లో 21 శాతం తగ్గుదల

న్యూఢిల్లీ : బడ్జెట్ ఎయిర్‌లైన్స్ కంపెనీ ఇండిగో మాతృసంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ 2025 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 21 శాతం తగ్గుదలతో రూ.2,161 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.2,727 కోట్ల లాభాలు సాధించింది.

ఇదే సమయంలో రూ.19,571 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన జూన్ త్రైమాసికంలో 5 శాతం పెరిగి రూ.20,496 కోట్లుగా చోటు చేసుకుంది. ముఖ్యంగా విమానాశ్రయాల ఫీజులు 26.5 శాతం పెరగడంతో తమ సంస్థ లాభాలు తగ్గినట్లు ఇండిగో పేర్కొంది.

మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే సురేంద్రబాబు

పారిశ్రామికవేత్తలను బెదిరిస్తోన్న వైసిపి

- మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రాకుండా వైసిపి బెదిరిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పరిశ్రమలను ఏర్పాటు చేసి తీరుతామని చెప్పారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో బుధవారం ఆయన పర్యటించారు. స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలిసి మంత్రి విలేకరులతో మాట్లాడారు. రాయలసీమ వాసిగా ఐదు సంవత్సరాలు జగన్ అధికారంలో ఉండి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. సీమ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మూడు ప్రాంతాల అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెట్టారన్నారు. పోలవరం పూర్తిచేసే, బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు సాగునీటిని అందించే ప్రక్రియను తమ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. లిక్కర్ స్కాంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికీ శిక్ష తప్పదన్నారు. ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి కక్ష సాధింపు రాజకీయాలూ లేవని తెలిపారు.

ఎంఎస్ఎంఇ పనులు వేగవంతం

- అధికారులకు మంత్రి కొండపల్లి ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎంఎస్ఎంఇ కార్యక్రమాల అమలు వేగవంతం కావాలని, వాటి లబ్ధి చివరి ప్రయోజనదారుల వరకూ చేరాలన్నదే తమ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న ఎంఎస్ఎంఇ పథకాలపై బుధవారం మంగళగిరి కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి సాధనాలు రూపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రత్యేక రంగాలవారీ నైపుణ్యాలను అందించాలని, సాధారణ పద్ధతులు ఫలితాలను ఇవ్వలేదని పేర్కొన్నారు. అలాగే కామన్ ఫెసిలిటీ సెంటర్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అమల్లో ఎదురయ్యే అడ్డంకులను తక్షణమే అధిగమించాలని సూచించారు.

రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఇ ఫెర్ఫార్మెన్స్ పథకం అమల్లో భాగంగా కలెక్టర్లు నేరుగా జోక్యం చేసుకోవాలని తెలిపారు. ఉన్న పథకాలు వ్యాపారవేత్తలకు తెలిస్తేనే ఉపయోగపడతాయని, సిఎం విశ్వకర్మ పథకంతోపాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, సిఇఒ విశ్వమనోహర్‌తోపాటు పరిశ్రమలశాఖ, ఎంఎస్ఎంఇడిసి అధికారులు పాల్గొన్నారు.

ఎంఇఒలకు బదిలీలు కల్పించాలి

- తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మండల విద్యాశాఖ అధికారులకు బదిలీల అవకాశం కల్పించాలని తెలుగునాడు ఉపా ధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, ఎస్ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2017 నుంచి ఒకేచోట మండల విద్యాశాఖ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ఖాళీగా ఉన్న ఎంఇఒ పోస్టులను ఉద్యోగోన్నతులతో భర్తీ చేయాలని కోరారు.

సంపాదకీయం

అభద్రత...!

సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కోటి ఆశలతో ఆ రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని స్థితి నెలకొంటోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు కొద్దిరోజుల క్రితం చేసిన ప్రకటన ఈ పరిస్థితికి తాజా నిదర్శనం. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట! ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు! దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం.

భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను ఆ సంస్థ చెబుతోంది. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

ఏమైనప్పటికీ, సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై గళం విప్పాలి!

మహనీయుని మాట



ఏ విషయాన్నయినా
నిగ్రహం కోల్పోకుండా
వినగలిగే సామర్థ్యాన్ని
విద్య ప్రసాదిస్తుంది.

- రాబర్ట్ ఫ్రాస్ట్,
అమెరికన్ కవి.

Robert Frost

అభివృద్ధి మాటున భూ దోపిడి

విశ్లేషణ

సుంకర రాజేంద్ర ప్రసాద్

చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారికి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతం అలల సవ్వడికి ఐదు వందల మీటర్ల దూరంలో పచ్చని తివాచీ పరిచినట్లుండే ఒక పల్లెటూరు. తరతరాల విజ్ఞానం, శ్రమ శక్తితో నిర్మించుకున్న ఒక స్వయం సమృద్ధ నాగరికతకు ప్రతిరూపం, అదే కరేడు గ్రామం. ఉలవపాడు మండలంలోని పది చిన్న పల్లెల సమాహారమైన కరేడు, ప్రశాంతతకు, కష్టించి సంపాదించుకున్న సంపదకు, ఆహ్లాదకర వాతావరణానికి ఆలవాలం. మనిషికి, మట్టికి మధ్య ఉన్న బంధానికి నిలువెత్తు సాక్ష్యం. కేరళ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను పోలి ఉన్న ప్రకృతి అందాలు కరేడు గ్రామాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తున్నాయి.

కరేడు: ఒక జీవనాడి, ఒక నాగరికత

పదిహేనవ శతాబ్దానికి చెందిన శివాలయంలోని శిలాశాసనాలు... ఈ గ్రామం శతాబ్దాలుగా జీవనాధారమైన ఒక నాగరికతా కేంద్రమని, 1482వ సంవత్సరం నుండి మనుగడలో ఉన్నదని తెలియజేస్తున్నాయి. ఇక్కడి ప్రజలు తరతరాలుగా ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని, సాగుకు పనికి రాకుండా ఉన్న భూమిని ఓపికగా చదును చేసి, దానిని సారవంతమైనదిగా మలిచారు. ఇక్కడ ఒక అద్భుతమైన, ప్రత్యేకమైన తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ ఉంది. సముద్రపు ఉప్పు నీటి చెంతనే ఉన్నప్పటికీ, కేవలం 15 అడుగుల లోతులోనే తియ్యని నీటి ఊటలు ఉబికి వస్తాయి. ఇది కేవలం నీరు కాదు, ఈ గ్రామానికి జీవనాడి. మన్నేరు, రాళ్లపాడు క్యాచ్‌మెంట్‌ల నుండి నీరు, 1300 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో విస్తరించిన కరేడు చెరువులోకి చేరుకొని, కరేడు గ్రామ వ్యవసాయానికి సమర్థవంతంగా సహకరిస్తోంది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినపుడు ఆ పరిసర ప్రాంతాల దాహార్తిని తీరుస్తోంది. గతంలో ఒక సందర్భంలో ఐదు సంవత్సరాలు వరుసగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినపుడు కూడా ఆ ప్రాంత ప్రజలకు ఈ చెరువులోని నీరు ఎంతో ఉపయోగపడిందని గ్రామస్తులు తెలియజేశారు.

వ్యవసాయ అద్భుతాలు, ఆర్థిక స్వయం సమృద్ధి

ఆ ప్రకృతి సంపదను ఆధారంగా చేసుకుని, కరేడు రైతులు తీర ప్రాంత నేలల్లో వ్యవసాయ అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆధునిక స్ప్రింక్లర్లను ఉపయోగించి, వేలాది ఎకరాల్లో ఏడాది పొడవునా వేరుశనగ, చేమదుంప, ఆకుకూరలు, పదిహేను రకాలకు పైగా కూరగాయలు పండిస్తూ చుట్టుపక్కల జిల్లాల ప్రజల ఆకలి తీరుస్తున్నారు. అరటి, కొబ్బరి, సపోటా తోటలతో ఈ ప్రాంతం తోటల అభివృద్ధిలో ముందు ఉంది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన, జిఐ-ట్యాగ్ పొందిన ఉలవపాడు మామిడి పండ్లకు ఈ ప్రాంతం పుట్టినిల్లు. ఇక్కడి రైతుల నర్సరీలు వేప, మద్ది మొక్కల నాట్లను తయారు చేసి నాలుగు రాష్ట్రాల అటవీ శాఖలకు సరఫరా చేస్తున్నాయి.

నెల్లూరు జిల్లాలో 16-17 పాలెములు ఉన్న ఒకే ఒక్క గ్రామం కరేడు మాత్రమే. ఈ గ్రామంలో సుమారు 16,000 జనాభా వుంది. వారు 1,300 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న కరేడు చెరువులో నీటిని వినియోగించుకొని సంవత్సరానికి మూడు పంటలు పండించుకుంటూ పిల్లలను చదివించుకుని, అభివృద్ధిలోకి వస్తున్నామని చెప్పారు. ఒకరిపై ఒకరు ఆధారపడి జీవించే ఒక అందమైన కుటుంబం వీరిది. 5,000 మందికి పైగా మత్స్యకారులు సముద్రమే జీవనాధారంగా బతుకుతున్నారు. తీరప్రాంతమంతటినీ సర్వే చేసి, ఇక్కడి నీరు ప్రత్యేకంగా రొయ్యల పెంపకానికి అనువైనదని నిర్ధారించుకున్న తర్వాత స్థాపించిన పద్నాలుగు పెద్ద రొయ్యల హేచరీలు, వందలాది మంది స్థానికులకు, ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ మొత్తం ఆర్థిక వ్యవస్థ తరతరాల జ్ఞానం, అవిశ్రాంత శ్రమతో నిర్మితమైన ఒక స్వయం సమృద్ధ గ్రామీణ సంపద. ఇది కేవలం భూమి కాదు, ఇది కులమతాలకు అతీతంగా ప్రజలు సామరస్యంగా జీవించే ఒక సజీవ వారసత్వం. అందుకే గ్రామస్తులు గర్వంగా, అదే సమయంలో భయంగా ఇలా అన్నారు, "ఇదే మా జన్మభూమి. ఇదే మా జీవితం. మాకు తెలిసిందల్లా ఇదే. దీన్ని వదిలి మేమెక్కడికి వెళ్ళగలం?"

కార్పొరేట్ కన్ను: అభివృద్ధి ముసుగులో వినాశనం

ఈ స్వయం సమృద్ధ జీవనంపై ఇప్పుడు ఒక భారీ ప్రాజెక్ట్ రూపంలో పెనునీడ కమ్ముకుంది. ఇండో సోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎస్‌పిఎల్) అనే కంపెనీ, "ఇంటిగ్రేటెడ్ సోలార్ పీవీ మాడ్యూల్ తయారీ కేంద్రాన్ని" నిర్మించాలని యోచిస్తోంది. దీని కోసం, గత ప్రభుత్వం ఆ ప్రాంతంలో భూమిని కేటాయించగా, ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని బి.పి.సి.ఎల్ కు కేటాయించి, దానికి బదులుగా కరేడులో భూమిని కేటాయించడానికి పూనుకుంది. ఆ కంపెనీకి ప్రభుత్వం కట్టబెట్టదలుచుకున్న సామాజిక సంపదను, వనరులను, ఆర్థిక సహాయాన్ని ఒక్కసారి పరిశీలించినట్లయితే దిగ్భ్రాంతిగొలుపుతుంది.

ఆ సంఖ్యలను ఒకసారి పరిశీలిద్దాం.

సారవంతమైన భూమి : 8,348 ఎకరాలు కేవలం కరేడు గ్రామంలోనిది. ఇది రాళ్లురప్పలతో నిండిన బీడు భూమి కాదు, వేలాది మందికి జీవనాధారమైన, మూడు పంటలు పండే, నీటిపారుదల ఉన్న సారవంతమైన నేల.

మంచినీరు: సోమశిల రిజర్వాయర్ నుండి ప్రతి రోజు 115 మిలియన్ లీటర్లు, స్థానిక చెరువు, చెన్నాయపాలెం చెరువుల నుండి రోజుకు 7 మిలియన్ లీటర్లు (ఎం.ఎల్.డి) ఈ కంపెనీకి ఇవ్వడానికి ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చారు. ఇది ఆ మొత్తం ప్రాంత వ్యవసాయంపై, ప్రజల నీటి అవసరాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకు రైతుల నిరసన

> ఈ స్వయం సమృద్ధ జీవనంపై ఇప్పుడు ఒక భారీ ప్రాజెక్ట్ రూపంలో పెనునీడ కమ్ముకుంది. ఇండో సోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎస్‌పిఎల్) అనే కంపెనీ, "ఇంటిగ్రేటెడ్ సోలార్ పీవీ మాడ్యూల్ తయారీ కేంద్రాన్ని" నిర్మించాలని యోచిస్తోంది. దీని కోసం, గత ప్రభుత్వం ఆ ప్రాంతంలో భూమిని కేటాయించగా, ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని బి.పి.సి.ఎల్ కు కేటాయించి, దానికి బదులుగా కరేడులో భూమిని కేటాయించడానికి పూనుకుంది. ఆ కంపెనీకి ప్రభుత్వం కట్టబెట్టదలుచుకున్న సామాజిక సంపదను, వనరులను, ఆర్థిక సహాయాన్ని ఒక్కసారి పరిశీలించినట్లయితే దిగ్భ్రాంతిగొలుపుతుంది.

ప్రజాధనం: రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి పన్ను మినహాయింపులు, సబ్సిడీల రూపంలో మొత్తం రూ.46,429.5 కోట్లు. ఇది ప్రజా ధనాన్ని ఒక ప్రైవేట్ కంపెనీకి నేరుగా బదిలీ చేయడమే.

ఉద్యోగాల హామీ: ఈ కంపెనీ ద్వారా 13,000 ఉద్యోగాలకు అవకాశం ఏర్పడుతుందని చెబుతున్నారు. వేలాది మంది రైతులు, వ్యవసాయ కూలీలు, హేచరీ కార్మికులు, మత్స్యకారుల శాశ్వత జీవనోపాధిని నాశనం చేసి, కంపెనీకి కట్టబెట్టే సామాజిక సంపదను, భూమిని, ప్రకృతి వనరులతో పోల్చుకున్నపుడు ఈ సంఖ్య చాలా హాస్యాస్పదంగా కనిపిస్తుంది.

తేదీ	ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)	ఇండోసోల్‌కు మంజూరు చేసిన ముఖ్య రాయితీ
సెప్టెంబర్ 2022	జీవో ఎం.ఎస్ నెం.66 (పరిశ్రమలు)	"మెగా ప్రాజెక్ట్" కేటగిరీ కింద ప్రాథమిక ఆమోదం మరియు భారీ ప్రోత్సాహకాల ప్యాకేజీ.
సెప్టెంబర్ 2022	జీవో ఎం.ఎస్ నెం.19 (ఇంధనం)	రాయలసీమ జిల్లాల్లో సోలార్ అండ్ విండ్ పవర్ ప్రాజెక్టుల కోసం విస్తారమైన భూముల కేటాయింపు.
జనవరి 2023	జీవో ఎం.ఎస్ నెం.4 (పరిశ్రమలు)	కంపెనీకి అన్ని అనుమతులను వేగవంతం చేయడానికి ప్రత్యేక "ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్" (పి.ఐ.యు) ఏర్పాటు.
ఫిబ్రవరి 2023	జీవో ఎం.ఎస్ నెం.16 (జలవనరులు)	సోమశిల రిజర్వాయర్ నుండి పోర్ట్ మరియు పారిశ్రామిక కార్యకలాపాల కోసం 50 ఎం.ఎల్.డి నీటి కేటాయింపు.
నవంబర్ 2023	జీవో ఎం.ఎస్ నెం.112 (పరిశ్రమలు)	అప్పటికే ఇచ్చిన ఉదారమైన ప్యాకేజీకి అదనంగా మరిన్ని ప్రత్యేక రాయితీల మంజూరు.
మార్చి 2025	జీవో ఎం.ఎస్ నెం.43 (పరిశ్రమలు)	రాష్ట్రం నుండి మొత్తం రూ.41,254.5 కోట్ల భారీ ప్రోత్సాహక ప్యాకేజీకి తుది ఆమోదం.
ఏప్రిల్ 2025	జీవో ఎం.ఎస్ నెం.17 (జలవనరులు)	సోమశిల రిజర్వాయర్ నుండి సంవత్సరానికి 1.4823 టి.ఎం.సి నీటి కేటాయింపు (ప్రతి రోజు పదకొండు కోట్ల యాభై లక్షల లీటర్ల నీరు)
ఏప్రిల్ 2025	జీవో ఎం.ఎస్ నెం.18 (జలవనరులు)	స్థానిక గ్రామ చెరువుల నుండి అదనంగా ప్రతి రోజు 70 లక్షల లీటర్ల మంచినీటి కేటాయింపు.

ఈ ఉత్తర్వులను జారీ చేయడంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ఒక కంపెనీ కోర్కెలను తీర్చడానికి ఎంత అసాధారణ సామర్థ్యంతో పనిచేసిందో చెప్పే కథ.

ఇది కేవలం ఒక భూ లావాదేవీ కాదు. ఇది ఆహార భద్రతను అందించే భూమి, కరువు ప్రాంత రైతుల కోసం ఉద్దేశించిన నీటిని, రాష్ట్రవ్యాప్త అభివృద్ధికి ఉపయోగపడాల్సిన ప్రజాధనాన్ని ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించడం. ఇది ప్రజా ప్రయోజనం, ప్రభుత్వ ప్రాధాన్యతలు, "అభివృద్ధి" అనే పదానికే మచ్చ తెచ్చే చర్య.

వరాల జల్లు: అసాధారణ వేగం, అసాధారణ మద్దతు

ఈ ఒక్క ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం చూపిన వేగం, అందించిన మద్దతు అసాధారణం. ప్రభుత్వ ఉత్తర్వుల (జీవోలు) కాలక్రమాన్ని పరిశీలిస్తే, ప్రజా సంక్షేమ పథకాల విషయంలో కనపడని సామర్థ్యంతో, నిరంతరాయంగా రాయితీలు ఇస్తూనే ఉన్నారు (పట్టిక). ప్రభుత్వం ఈ ఒక్క కంపెనీకి అన్ని అనుమతులను శరవేగంగా మంజూరు చేయడానికి ఒక ప్రత్యేక "ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్" (పి.ఐ.యు)ని కూడా ఏర్పాటు చేసింది. ఇది అసాధారణమైన చర్య.

భూమి పుత్రుల ఆవేదన

"వాళ్ళు మమ్మల్ని మనుషుల్లా కాదు, పశువుల్లా చూస్తున్నారు. ఇక్కడి నుండి మమ్ముల్ని వెళ్లగొట్టేందుకే చూస్తున్నారు," అని ఒక రైతు ప్రజాభిప్రాయ సేకరణలో ఆవేదనతో అన్నాడు. "ఇది మా జన్మభూమి. మా చెమటతో ఈ నేలను తడిపాం, ఈ నేల మమ్మల్ని పెంచింది. మా నుండి దీన్ని లాక్కుంటే, మీరు మా జీవనోపాధిని కాదు, మా ప్రాణాలనే తీసేసినట్టు" అని మరో రైతు ఆవేదన వెలిబుచ్చారు. ఈ ఆవేదన కరేడులోని ప్రతి గడపలోనూ ప్రతిధ్వనిస్తోంది. రైతులు అభివృద్ధికి వ్యతిరేకులు కారు, కానీ అభివృద్ధి ముసుగులో జరుగుతున్న ఈ వినాశకరమైన భూసేకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వారు నిరసనలు తెలిపారు, అధికారులను వేడుకున్నారు. వారి అభ్యంతరాలు స్పష్టమైనవి, బలమైనవి:

జీవనోపాధిని నాశనం చేయడం : ఇది అభివృద్ధి కాదు, ఉద్యోగాల సృష్టి కాదు. ఇది ఒక జీవన విధానాన్ని నలిపివేయడం. తరతరాలుగా వస్తున్న వ్యవసాయ జ్ఞానాన్ని నాశనం చేయడం. రైతుల నుండి మార్కెట్‌కు సరుకులు తీసుకెళ్లే సరఫరాదారులు, కూలీలు, అనుబంధ వ్యాపారాల మొత్తం వ్యవస్థను కుప్పకూల్చడం.

విభజించు-పాలించు నీతి : కంపెనీ ప్రతినిధులు, స్థానిక అధికారులు తమ ఐక్యతను దెబ్బతీయడానికి బ్రిటిష్ కాలం నాటి "విభజించు-పాలించు" ఎత్తుగడలను ఉపయోగిస్తున్నారని, దాని కోసం అన్ని మార్గాలను ఎంచుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

అఖిల భారత న్యాయవాదుల సంఘం గ్రామాలను సందర్శించిన తర్వాత, ప్రజల తీవ్ర వ్యతిరేకతను ధృవీకరించింది. "మీ జీవితం ఈ భూమితో, సముద్రంతో ముడిపడి ఉంది. మేము మీకు న్యాయ సహాయం అందిస్తాం. మీ పోరాటంలో మేము పూర్తి భాగస్వాములుగా ఉంటాం," అని న్యాయవాదులు గ్రామస్తులకు ధైర్యం చెప్పారు.

(ముగింపు) రేపటి సంచికలో)

/ వ్యాసకర్త అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ /

సనాతనమా? 'స్వ'నాతనమా?

పీ పీ

మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు వసూళ్ల పరంగా విజయవంతం కాకపోవడం అటుంచితే కథాంశంపరంగా మాత్రం సృష్టికర్తల ఆశలు విఫలం అయ్యాయనేది నిస్సందేహం. ఇంతకు ముందు కూడా రజాకార్, కన్నప్ప, ఆదిపురుష్ లాంటి కృత్రిమ ప్రయత్నాలను ప్రేక్షకులు తోసిపుచ్చారు. చరిత్రను, కల్పనను కలగలిపి సనాతనం పేరుతో మతాల మధ్య విద్వేషం పెంచే ప్రయత్నాన్ని ఆదరించకపోవడం ఊహించదగిందే. ఎన్టీఆర్, ఎస్వీఆర్ వంటి దిగ్గజాలు, కె.వి.రెడ్డి, కమలాకర కామేశ్వరరావు వంటి గొప్ప దర్శకుల కారణంగా ఈ తరహా చిత్రాలకు తెలుగువారు పేరుగాంచారు. బొబ్బిలి యుద్ధం, మహామంత్రి తిమ్మరుసు, అమరశిల్పి జక్కన్న, మహాకవి కాళిదాసు, పల్నాటి యుద్ధం వంటి చరిత్ర చిత్రాలు గొప్ప స్ఫూర్తినిచ్చాయి. పాతాళభైరవి నుంచి బాహుబలి వరకూ కూడా జానపద చిత్రాలనూ గొప్పగా ఆదరించారు. వాటి తీరు వేరు. చరిత్ర చిత్రాలైనా ఒకింత కల్పన వుంటుంది. కానీ కల్పననే చరిత్రగా చూపించడం ఆర్‌ఆర్‌ఆర్ తో మొదలైంది. రాజమౌళి ఆ విషయం సూటిగా ముందే చెప్పేశారు. కానీ వీరమల్లు అలా కాదే? అభిమాన నటులు, ఫార్ములాలు మామూలే గానీ ఒక రాజకీయ కోణంలో సామాజిక స్పర్థను పెంచే ఆలోచన ఎవరు ఎలా చేసినా అవాంఛనీయమే. నటుడు ప్రకాశ్‌రాజ్ అదే సూటిగా విమర్శించారు. తన రాజకీయ అవసరాల కోసం దర్శకుడిపై ఒత్తిడి తెచ్చి ఒప్పుకోకపోతే అతన్ని మార్చి మరీ తన ప్రచారాన్ని పెంచుకోవడానికి ఇలా తీసి నిర్మాతకు కూడా నష్టం తెచ్చిన పవన్ కల్యాణ్‌కు మానవత్వం లేదని ఆయన ఆగ్రహించారు. మొత్తానికి సనాతనం పేర స్వనాతనం, బెడిసి కొట్టిందన్నమాటే!

> కల్పననే చరిత్రగా చూపించడం ఆర్‌ఆర్‌ఆర్ తో మొదలైంది. రాజమౌళి ఆ విషయం సూటిగా ముందే చెప్పేశారు. కానీ వీరమల్లు అలా కాదే? అభిమాన నటులు, ఫార్ములాలు మామూలే గానీ ఒక రాజకీయ కోణంలో సామాజిక స్పర్థను పెంచే ఆలోచన ఎవరు ఎలా చేసినా అవాంఛనీయమే. నటుడు ప్రకాశ్‌రాజ్ అదే సూటిగా విమర్శించారు. తన రాజకీయ అవసరాల కోసం దర్శకుడిపై ఒత్తిడి తెచ్చి ఒప్పుకోకపోతే అతన్ని మార్చి మరీ తన ప్రచారాన్ని పెంచుకోవడానికి ఇలా తీసి నిర్మాతకు కూడా నష్టం తెచ్చిన పవన్ కల్యాణ్‌కు మానవత్వం లేదని ఆయన ఆగ్రహించారు. మొత్తానికి సనాతనం పేర స్వనాతనం, బెడిసి కొట్టిందన్నమాటే!

ప్రాంతీయులతో కమలం కమాల్

దేశవ్యాపితంగానూ ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో బిజెపి సాగిస్తున్న ద్వంద్వ నాటకాలు, దాగుడు మూతలు ఒక పట్టాన బోధపడవు. టిడిపి, వైసిపి, జనసేన నేరుగా కలిసి వున్నాయి గానీ వైసిపి, బిఆర్‌ఎస్‌లు కూడా మోడీని పల్లెత్తు మాటనే పరిస్థితి వుండదు. పైగా లోపాయికారిగా సంబంధాలపై సందేహాలు కూడా తీరేవి కావు. ఎవరికో ఎందుకు? బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ కుమార్తె, ఎంఎల్‌సి కవితే తమ నేతలు బిజెపిలో విలీనానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తనకు తెలిసిందని ప్రకటించారు. లిక్కర్ స్కాములో జైలులో వున్న కవిత తర్వాత బెయిలుపై విడుదలయ్యారు. వ్యవస్థాగత, కుటుంబపరమైన వివాదాల తర్వాత ఆమె బహిరంగంగానే కెసిఆర్ బిజెపిని విమర్శించడం లేదని ఆమె రాసిన లేఖ లీకు చేశారు. దానిపై అధినేత మాట్లాడలేదు గానీ ఆమె అగ్రజుడైన కెటిఆర్ మాత్రం పైపైన అర్థమనస్కంగా సమాధానమిచ్చి సరిపెట్టారు. అయితే ఇప్పుడు ఏకంగా బిజెపి ఎం.పి సి.ఎం రమేష్ కెటిఆర్ తన పార్టీని విలీనం చేస్తానని తనతో ప్రతిపాదించారని వెల్లడించారు. ఇందుకు సాక్ష్యాధారాలు వున్నాయన్నారు. ఇది నిజమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ బలపర్చారు. ఈ ఆరోపణపై కెటిఆర్ నిప్పులు కక్కుతారని అనుయాయులు ఎదురు చూస్తే ఆయన పొడిపొడిగా సరిపెట్టారే తప్ప సూటిగా చర్చకు సిద్ధం కాలేదు. ఇక ఇప్పుడు కెసిఆర్ స్వయంగా రంగంలోకి దిగి తమ నాయకులను పిలిపించి రేవంత్ సర్కారుపైన పోరాటం గురించి మాట్లాడారట. బనకచర్ల ద్వారా జరిగే నష్టం గురించి బరిలో దూకాలని పిలుపునిచ్చారే తప్ప భాజపాతో బంధంపై కిమ్మన్నట్టు లేదు. రేవంత్‌కూ చంద్రబాబుకూ బంధం వున్నదని దాడి చేయడమే గాని బిజెపి కేంద్రంలో కూర్చుని రెండు రాష్ట్రాల వివాదాలను రాజేస్తున్న తీరును దాటేస్తున్నారు. ఈ మధ్యలో విలీనం చర్చను గోదావరిలోనో కృష్ణలోనో కలిపేస్తున్నారు. బిజెపి ఎం.పి అధికారికంగా ఆధారాలతో చెప్పాక కూడా గులాబీ బాస్‌లు ఆగ్రహంతో స్పందించడం లేదంటే అర్థమేంటి? వారే అలా వుంటే ముగ్గురూ మోడీ విధేయులుగా వున్న ఎ.పి పార్టీల మాటేముంటుంది?

సోనియాగాంధీ కన్నీళ్లు

ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో బలవంతంగా ఆలస్యంగా జరుగుతున్న చర్చ అడుగడుగునా మోడీ సర్కారు ఇరకాటాన్ని ప్రతిబింబిస్తున్నది. కాంగ్రెస్‌పై ఎదురుదాడి ఇందుకు విరుగుడుగా భావించడం ఊహించదగిందే. దీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పొరబాట్లు చాలా వున్నాయి. అయితే కాంగ్రెస్ నాయకులందరినీ దేశద్రోహులుగా, పాకిస్తాన్ అనుకూలురుగా చిత్రించడం మాత్రం దారుణం. స్వయంగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలు నెహ్రూనే దేశానికి చేటు చేశారని ఆరోపించడం బాధ్యతా రాహిత్యం. బంగ్లాదేశ్ యుద్ధం సమయంలో నాయకత్వం వహించిన ఇందిర కంటే తాము గొప్ప పాత్ర నిర్వహించామని వారు కోతలు కోసి భంగపడ్డారు. ఉగ్రవాదులు చనిపోతే సోనియాగాంధీ కన్నీళ్లు పెట్టుకున్నారని ఎగతాళి చేశారు. ఇందుకు ప్రియాంకగాంధీ తగు సమాధానమే ఇచ్చారు. 'మా నాన్న ఉగ్రవాదానికి బలైనప్పుడు అమ్మ కన్నీళ్లు పెట్టుకున్నారని' రాజీవ్‌గాంధీ హత్యను గుర్తు చేశారు. బంగ్లాదేశ్ యుద్ధం సమయంలో ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ మొహం మీదే తిరస్కారం ప్రకటించారని ఆ ధైర్యంలో కాస్తయినా మోడీకి వుందా అని రాహుల్‌గాంధీ సవాల్ చేశారు (అప్పుడు మనకు అండగా నాటి సోవియట్ యూనియన్ వుండేదనుకోండి). ఇందిర కూడా పదవిలో వుండగానే దారుణ హత్యకు గురైనారు. నేనే యుద్ధం ఆపించానని ట్రంప్ చెబుతుంటే అవి అబద్ధాలని ఎందుకు చెప్పలేరని రాహుల్ ఎన్నిసార్లు రెట్టించినా మోడీ అటూఇటూ తిప్పి చెప్పడం తప్ప సూటిగా స్పందిస్తేనా? దౌత్య మర్యాదలట. ఆ మర్యాదలు, మన్ననలూ లేని అసలే మనమంటే లెక్క లేని ఆ దొరగారు మాత్రం ఇప్పుడే 26 శాతం టారిఫ్‌ల బెదిరింపులకు దిగారే?

అభిప్రాయం

'బాబా' శతజయంతి వేడుకలా!

మన పాలకులు మత మౌఢ్యాన్ని పెంచి పోషిస్తున్నారు. కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికే విద్యార్థుల సిలబస్‌లో చరిత్ర, సైన్స్ పాఠాలను తొలగించి, వాటి స్థానంలో మతపరమైన అంశాలు చొప్పించారు. గీతను, భూత వైద్యాన్ని కూడా బోధిస్తున్నారు. మన రాష్ట్రంలో పుట్టపర్తి సాయిబాబా శత జయంతిని రాష్ట్ర పండుగగా చెయ్యాలని ఒక జీవో విడుదల చేసింది ప్రభుత్వం. లౌకిక దేశంలో ఒక బాబా పుట్టినరోజుని ప్రభుత్వ పండగగా జరుపుకోవటం బహుశా దేశ చరిత్రలో ఇదే మొదటిది కావచ్చు. ఏ బాబా చరిత్ర చూసినా ఏముంది గర్వకారణం! హత్యలు అత్యాచారాలు, భూకుంభ కోణాలు, మాదకద్రవ్యాల అమ్మకాలు అన్నట్లుగా బాబాల ఆశ్రమాలు తయారైనాయి. ఆశ్రమాలన్ని ఆధ్యాత్మికం పేరుతో నేర సామ్రాజ్యాలుగా మారిపోయాయి. రాజకీయ నాయకులకు, బాబాలకు అంత దగ్గర సంబంధాలున్నాయి. సాయిబాబా ఒక మోసకారి. మ్యాజిక్కులు నేర్చుకుని వాటిని మహత్యాలుగా ప్రచారం గావించుకుని వేల కోట్లు కూడబెట్టాడు. ఇలాంటివారిని ది డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీ యాక్ట్ 1954 కింద అరెస్టు చెయ్యాలి. చేయకపోగా శతజయంతులకు పూనుకోవటం విచారకరం. ఇతర దేశాలలో కూడా ఈయన అనైతిక చేష్టలు మారుమోగిపోయాయి. ఆ రోజుల్లో పత్రికలను చూస్తే తెలుస్తుంది. పుట్టపర్తి ఆశ్రమములో 1993 జూన్ 6న హత్యలు జరిగాయి. ఎవరు చేశారు? ఎందుకు చేశారు? విచారించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనుంది. ఆ పని చెయ్యలేదు. సాయిబాబా శతజయంతి సందర్భంలో ఆయన గురించి ఏమి సందేశం విడుదల చేస్తుంది ప్రభుత్వం? మ్యాజిక్కులు నేర్చుకుని మహత్యాలుగా ప్రచారం చెయ్యమంటుందా! చీటింగ్ ఎలా చెయ్యలో నేర్చుకోమంటుందా? మహిమలున్నాయని చెప్పుకునే సాయిబాబా తనకు తుంటి విరిగితే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి ఎందుకు పోయాడు? ఇటువంటి సాయిబాబా పుట్టినరోజును ప్రభుత్వ పండగగా ప్రభుత్వం జరుపుతుంటే ఇలాంటి పనికిమాలిన, అప్రజాస్వామిక పనులు ప్రభుత్వాలు ఆచరిస్తుంటే ఇపుడు కాకపోతే ఎపుడు ఉద్యమిస్తాం? మేధావులు ఇప్పటికైనా కదలాలి. ఈ దుస్థితి నుండి ప్రజలను చైతన్యం చెయ్యకపోతే దేశం అధోగతి కావటం తథ్యం.

- నార్నె వెంకట సుబ్బయ్య, హేతువాద సంఘం అధ్యక్షులు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.40 కోట్ల హైడ్రోఫోనిక్ గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో బుధవారం రూ.40 కోట్ల గంజాయిని అధికారులు పట్టుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాంకాక్ నుంచి ఓ మహిళా ప్రయాణికురాలు బుధవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. పక్కా సమాచారంతో ఎన్‌డిపిఎస్ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. సదరు మహిళను తనిఖీ చేయగా.. ఆమె వద్ద పెద్దమొత్తంలో హైడ్రోఫోనిక్ గంజాయి గుర్తించారు. దాన్ని స్వాధీనం చేసుకుని, ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పట్టుబడిన హైడ్రోఫోనిక్ గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.40 కోట్ల వరకు ఉంటుందని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు అంచనా వేశారు.

(See regulation-15(1) (a))

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & 1st Floor, Sri. Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 500020.

OA 1084/2023

Bank of Maharashtra, Suryaraopet Branch, Vijayawada,
Rep. by its Branch Manager ....Applicant
Versus
1. M/s. Sri Surya Aqua Traders; Rep. by its Managing Partner & Partner
2. Sri Vathsavayi Sai Venkata Subramanya Varma
3. Smt. Kunche Sri Lakshmi ....Defendants

To:
D1: M/s. Sri Surya Aqua Traders; Rep. by its Managing Partner, Sri V.S. Venkata Subramanya Varma & Partner, Smt. Kunche Sri Lakshmi, Having Premises at: D. No. 4-1, Pedamiram, Kalla Mandalam, West Godavari District, A.P-534204 and D. No.40-5/3-1B, Flat No.A2, First floor, Land Mark Pride Apartment, Patamata, Benz Circle, Vijayawada, Krishna District, Andhra Pradesh-520011.

SUBSTITUTE SERVICE OF SUMMONS BYWAY OF PAPER PUBLICATION

1) Whereas the applicant has instituted the above application u/s 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act., 1993 against you for the recovery of a sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10:30 a.m.** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **29-09-2025** to answer the claim.
2. A copy of the application and annexure are to be collected on your appearance before the Tribunal.
3. If you intended to file any documents, you file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
5. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the **24th day of July, 2025.**

Sd/- Signature of the Officer
Authorised to issue Summons

క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి ఆఫీసు: 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. సెల్: 7625079146.
Ph.No.0863-2333064, Email: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు & హామీదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/ చార్జ్‌చేయబడినది, దానిని **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్., గుంటూరు** బ్రాంచి యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది. **శ్రీ గొల్లపల్లి ప్రేమ సుందరం తండ్రి గొల్లపల్లి దేవిడ్ ప్రభాకర్ సుందరం** మరియు **కీ॥శే॥ గొల్లపల్లి మేరీ వినయ కుమారి** యొక్క ఇతర చట్టబద్ధ వారసులందరి నుండి **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కుగల బకాయిగా **30.07.2025** నాటికి **రూ.2,16,508/- (రూపాయలు రెండు లక్షల పదహారు వేల ఐదు వందల ఎనిమిది మాత్రమే)** లను దానిపై తదుపరి వడ్డీ & ఇతర చార్జీలతోసహా రికవరీచేయుట కొరకు, **04.09.2025**న **"ఎక్కడ ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఇ-వేలం నిర్వహించుట ద్వారా విక్రయించబడుతుంది. రిజర్వు ధర: **రూ.7,00,000/- (రూపాయలు ఏడు లక్షలు మాత్రమే)** మరియు ధరావత్తు డిపాజిట్: **రూ. 70,000/- (రూపాయలు డెబ్బై వేలు మాత్రమే).**

స్థిరాస్తి వివరణ:
గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, యనమదాలా గ్రామపంచాయతి, ప్రత్తిపాడు మండలం,, యనమదాలా గ్రామం యొక్క డోర్ నం.587/బి-ఎ, మరియు ఎక.0.21 సెంట్ల విస్తీర్ణం 592/బి-ఎ, పూర్తి విస్తీర్ణం ఎక.0.61 సెంట్లు, విస్తీర్ణం ఎక.0.25 సెంట్లు ఇతరులకు విక్రయించిన తరువాత మిగతా విస్తీర్ణం ఎక.0.36 సెంట్లు, ప్లాట్లుగా అభివృద్ధిపరిచి మరియు యనమదాల పంచాయతి సెక్రటరీ నుండి పి.ఆర్.నం.12/15 ఆధారంగా ఆమోదం తీసుకొని, ప్లాట్ నం.1, విస్తీర్ణం 271.68 చ.గ.ల ఖాళీ సైటు యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** 15 అ.ల వెడల్పు రోడ్డు-52.9అ.లు, **దక్షిణం:** బొంతు పున్నయ్య ఆస్తి-44.0అ.లు, **పడమర:** గుంటూరు రామారావు ఆస్తి-52.6అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నం.2-49.5అ.ల ఆస్తి. ఈ పై సరిహద్దుల్లో 271.68చ.గ.లు లేదా 227.15చ.మీ.ల విస్తీర్ణంతో ఖాళీ సైటు. **రుణభారాలు: నిల్.**
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & షరతులు క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధికార వెబ్‌సైట్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx). లో ఇవ్వబడినవి. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు లింకు : www.bankeauctionwizard.com

తేది: 30.07.2025, ప్రదేశం: గుంటూరు. సం/- అధీకృత అధికారి క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) | CIN :L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు : కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 1 Fax: +91 44 4564 4022

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ & నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ- రుణగ్రహీతలపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం
1	10237408, 10395854, 10397588 & 10397652.	ఆస్తి పై రుణం	1) శ్రీ భాస్కర్ కాంట్రాక్టర్స్ కంపెనీ 2) రేగళ్ల సునంద 3) రేగళ్ల ప్రతాప రెడ్డి 4) రాచమల్లు అశోక్ రెడ్డి 5) వినీల రేగళ్ల 6) చెన్నారెడ్డి మద్దిరెడ్డి	23.08.2023	INR 4,47,97,150.71/-

ఆస్తి చిరునామా : ఐటం-1 : అశోక్ నగర్, పటమట, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 పరిధిలోని డోర్ నెం.30-3-27/2, ఆర్ఎస్ నెం.2/2 (191.33 చ.గ.లు), ఆర్.ఎస్ నెం.3/5 (496 చ.గ.లు)లోగల అన్ని ఈస్‌మెంట్ హక్కులతో ఫ్లింత్ ఏరియా 3514.1చ.అ.లు, ఉమ్మడి ఏరియా 200 చ.అ.లు, కార్ పార్కింగ్ ఏరియా 400 చ.అ.లతో "శ్రీ సాయి అనికేత్ అపార్ట్‌మెంట్స్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.101 మరియు 102 కలిగిన అందులోని త్రీ బెడ్రూమ్ ఫ్లాట్స్‌తో పాటుగా సైట్ యొక్క 646.33 చ.గ.లు (540.40చ.మీ.ల) పూర్తి విస్తీర్ణంలోని 120 చ.గ.లు (100.332 చ.మీ.ల) విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం మొత్తం. సరిహద్దులుగా: **సైట్ సరిహద్దులు: తూర్పు: దివ్యసాయి టవర్స్ అపార్ట్‌మెంట్స్ ఆస్తి, పడమర: డా.బొప్పన సుధామయి ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: కరుమూరి లలితా దేవి ఆస్తి** ఫ్లాట్ సరిహద్దులు: గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.101 మరియు 102: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

ఐటం-2 : అశోక్‌నగర్, పటమట, విజయవాడమునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట సబ్‌రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 పరిధిలోని డోర్ నెం.30-3-27/2, కొత్త అసెస్‌మెంట్ 263601 (పాత అసెస్‌మెంట్ నెం.1064, ఓల్డ్ డోర్ నెం.60-3-27, ఓల్డ్ అసెస్‌మెంట్ నెం.34585ఏ), ఆర్.ఎస్.నెం.2/2, ఆర్.ఎస్.నెం.3/5లోని అన్ని ఈస్‌మెంట్ హక్కులతో ఫ్లింత్ ఏరియా 2084.96చ.అ.లు, ఉమ్మడి ఏరియా 100 చ.అ.లు, కార్ పార్కింగ్ ఏరియా 200 చ.అ.లతో"శ్రీ సాయి అనికేత్ అపార్ట్‌మెంట్స్" యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.301 కలిగిన అందులోని ఫ్లాట్‌తోపాటుగా సైట్ యొక్క 1110.33 చ.గ.లు (928.38 చ.మీ.ల) పూర్తి విస్తీర్ణంలోని 60 చ.గ.లు (50.16 చ.మీ.ల) విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం మొత్తం. సరిహద్దులుగా: **స్థలానికి సరిహద్దులు : తూర్పు: దివ్యసాయి టవర్స్ అపార్ట్‌మెంట్ల ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: మున్సిపల్ రోడ్, దక్షిణం: కరుమూరి లలితా దేవి మరియు కెవి.ఎస్.రాజు మొదలైన వారి ఆస్తి** ఫ్లాట్ సరిహద్దులు: రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.301: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

ఐటం-3 : అశోక్‌నగర్, పటమట, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌ఏరియా, పటమట సబ్‌రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 పరిధిలోని డోర్ నెం.30-3-27/2, కొత్త అసెస్‌మెంట్ 263601 (పాత అసెస్‌మెంట్ నెం.1064, ఓల్డ్ డోర్ నెం.60-3-27, ఓల్డ్ అసెస్‌మెంట్ నెం.34585ఏ), ఆర్.ఎస్.నెం.2/2, ఆర్.ఎస్.నెం.3/5లోని అన్ని ఈస్‌మెంట్ హక్కులతో ఫ్లింత్ ఏరియా 3272.65చ.అ.లు, ఉమ్మడి ఏరియా 100 చ.అ.లు, కార్ పార్కింగ్ ఏరియా 200చ.అ.లతో "శ్రీ సాయి అనికేత్ అపార్ట్‌మెంట్స్" యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.502 కలిగిన అందులోని ఫ్లాట్‌తోపాటుగా సైట్‌యొక్క 1110.33 చ.గ.లు (928.38 చ.మీ.ల) పూర్తి విస్తీర్ణంలోని 60 చ.గ.లు (50.16 చ.మీ.ల) విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగం మొత్తం. సరిహద్దులుగా: **స్థలానికి సరిహద్దులు : తూర్పు: దివ్యసాయి టవర్స్ అపార్ట్‌మెంట్ల ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: మున్సిపల్ రోడ్, దక్షిణం: కరుమూరి లలితా దేవి మరియు కెవి.ఎస్.రాజు మొదలైన వారి ఆస్తి.** ఫ్లాట్ సరిహద్దులు: నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం.502: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

తేది : 31-07-2025
ప్రదేశం : క్రిష్ణా, ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు తర్వాత వచ్చిన బిల్లుల గురించి చిరు వ్యాపారితో అడిగి తెలుసుకుంటున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

అదాని కోసమే పేదలపై భారాలు

- స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తే అడ్డుకోండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అదాని కోసమే స్మార్ట్ మీటర్ల విద్యుత్ భారాలను ప్రజలపై మోపుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ తెలిపారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, భారాలకు వ్యతిరేకంగా సిపిఎం, ప్రజా సంఘాల వేదిక ఆధ్వర్యంలో బుధవారం ప్రచార యాత్రలు, ర్యాలీలు నిర్వహించారు. అనంతపురం జిల్లా గుంతకల్లులోని తిలక్ నగర్‌లో రాంభూపాల్ పర్యటించి స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే అనర్థాలు, భారాలను ప్రజలకు వివరించారు. వాణిజ్య భవన సముదాయాలకు సంబంధించి గతంలో ఉన్న సాధారణ మీటర్లు, ప్రస్తుతం ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్ల తర్వాత వచ్చిన బిల్లుల వ్యత్యాసాన్ని తెలుసుకున్నారు. స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు తర్వాత బిల్లులు పెరిగాయంటూ సిపిఎం నాయకుల ఎదుట వ్యాపారులు వాపోయారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ.. టిడిపి కూటమి ప్రభుత్వం అదానికి అనుకూలంగా ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతూ ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తోందని, దీనిని ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు పగులకొట్టాలని పిలుపునిచ్చిన నారా లోకేష్, ఇతర కూటమి నాయకులు ఇప్పుడెందుకు నోరు మెదపడంలేదని నిలదీశారు. వ్యాపారాల్లో ఆదాయం లేక, అదనపు కరెంటు బిల్లులు చెల్లించలేక చిరు వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తోన్న స్మార్ట్‌మీటర్లు భవిష్యత్తులో విద్యుత్ ప్రయివేటీకరణకు సంకేతాలన్నారు. స్మార్ట్ మీటర్లతో ప్రజల వ్యక్తిగత గోప్యతకు ప్రమాదం ఏర్పడుతుందనే అనుమానాలూ ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించే నిర్ణయాలు చేయాలని డిమాండ్ చేశారు. మొండిగా స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయాలని చూస్తే ప్రజల పక్షాన నిలబడి అడ్డుకుంటామని హెచ్చరించారు.

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం మోసయ్యపేటలోనూ, కె.కోటపాడు మండల కేంద్రంలోనూ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. విశాఖ జిల్లాలోని నీలమ్మ వేపచెట్టు ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. గోడలకు స్టిక్కర్లు అతికించారు. ఏలూరులోని జీలుగుమిల్లి, పవర్‌పేట రైల్వే స్టేషన్ వద్ద ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ద్వారకాతిరుమలలో కరపత్రాలు పంపిణీ చేశారు. వేలేరుపాడులో ధర్నా, ర్యాలీ నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ప్రచార యాత్ర నిర్వహించారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ప్రారంభమైన యాత్ర ప్రకాశం చౌక్, కెఎల్‌ఎం రోడ్డు, మావుళ్లమ్మ గుడి వీధి మీదుగా సాగింది. ఇంటింటా ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. తాడేపల్లిగూడెంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు.

డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి

- సమీక్షలో మంత్రి నిమ్మలకు తెలిపిన అధికారులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ ఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడుకు పోలవరం అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతిపై జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సి నరసింహమూర్తి, ఎస్‌ఇలు, ఇఇలు పాల్గొన్నారు. పోలవరం పనులు వేగంగా జరుగుతున్నట్లు మంత్రికి అధికారులు వివరించారు. డయాఫ్రం వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పరోగతిలో ఉందని తెలిపారు. 373 ప్యానల్స్‌కు గానూ ఇప్పటి వరకూ 130 పూర్తి చేశామన్నారు. వరద కాలంలోనూ పనులు ఆగకుండా డీవాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గ్యాప్-1 ఎర్తకం రాక్ ఫిల్ డ్యామ్ పనులు 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. గ్యాప్-2 ఇసిఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్ల సిడబ్ల్యుసి, పిపిఎ ఆమోదం పొందిన వెంటనే నవంబరుకు పనులు మొదలుపెడతామని వివరించారు. పోలవరం ఎడమకాలువ పనులు పూర్తిచేసి సిఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా చూడాలన్నారు. పోలవరం ఎడమకాలువ పనులు పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్ వద్ద వంతెన పనులు ఆగస్టులోగా పూర్తి చేయాలని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయిగానీ, ఒక తట్టమట్టి పనులుగానీ చేయలేదని మంత్రి విమర్శించారు.

లిక్కర్ స్కామంతా కట్టుకథలే

- మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లిక్కర్ కేసులో ప్రభుత్వం, పోలీసులు కట్టుకథలు అల్లుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లిక్కర్ కేసులో జగన్‌పై విష ప్రచారం చేయడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో రూ.11 కోట్లు లిక్కర్ కేసుకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. రాజ్ కేసిరెడ్డి మాస్టర్ మైండ్ అని చెబుతూనే అట్టపెట్టెల్లో రూ.11 కోట్లు దాచాడని చెబుతున్నారని, మాస్టర్ మైండ్ అలా చేస్తారా అని అన్నారు. జగన్ పర్యటన నేపథ్యంలో నెల్లూరులో వైసిపి కార్యకర్తలందరికీ నోటీసులు ఇస్తున్నారని వివరించారు.

కమీషన్ల కోసం దౌర్జన్యం : తలారి

రాష్ట్రంలో కాంట్రాక్టులు, కమీషన్ల కోసం కూటమి నేతలు దౌర్జన్యాలు చేస్తున్నారని, పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేస్తున్నారని వైసిపి పిఎసి సభ్యులు తలారి రంగయ్య ఆరోపించారు. కియా పరిశ్రమలో కాంట్రాక్టులు తమకే కావాలంటూ కోటమి నేతలు వేధింపులకు దిగుతున్నారని అన్నారు. రాయలసీమలో సోలార్, పంప్డ్ విద్యుత్ ప్రాజెక్టులు, ఇప్పుడు కియా దేన్నీ వదిలిపెట్టకుండా వేధిస్తున్నారని అన్నారు.

కావలిలో సినిమా థియేటర్ దగ్ధం

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు జిల్లా కావలిలోని స్రవంతి సినిమా థియేటర్ దగ్ధమైంది. థియేటర్‌లో ఆధునికీకరణ పనులు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ జరగడంతో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగ వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారి వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే థియేటర్‌లోని ఫర్నీచర్ మొత్తం కాలి బూడిద అయ్యింది.

పవర్ ప్రాజెక్టు భూములు
పేదలకు పంపిణీ చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిన సామాజిక కార్యకర్త ఇఎఎస్ శర్మ

ప్రజాశక్తి - పార్వతీపురం

కొమరాడ మండలంలో పవర్ ప్రాజెక్ట్ కోసం సేకరించిన 1126 ఎకరాల భూమిని ఆదివాసీ గిరిజనులకు, భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, సామాజిక కార్యకర్త ఇఎఎస్ శర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఈనెల 27న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణికి లేఖ రాశారు. కొమరాడ మండలంలో ఆల్ఫా ఇన్ఫ్రా ప్రాప్ అనే కంపెనీకి 2010లో అప్పటి ప్రభుత్వం పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 640.75ఎకరాల భూమిని కేటాయించింది. జీవో 466 ప్రకారం కొమరాడ మండలంలోని పెదకర్జాల, రేగులపాడు, శివరాంపురం, కోటిపాం గ్రామాల్లో 675.75ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. దీనిలో 273.46ఎకరాల ప్రభుత్వ భూమి, 249.26ఎకరాల డి పట్టా, 79 ఎకరాల జలవనరులు వున్నాయి. పెదఖర్జేల, రేగులపాడు గ్రామాలు షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నాయి. కోటిపాం,పెదకర్జాల,రేగులపాడు గ్రామాల్లో ట్రైబల్ సబ్ ప్లాన్ కింద రూ.686లక్షలతో వనకాబడి సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ఇలాంటి ప్రాంతంలో ప్రయివేటు కంపెనీకి భూములు కేటాయించడం గిరిజనులకు అన్యాయం చేయడమేనని భావిస్తున్నారు. జంఝావతి, నాగావళి నదుల నుంచి 1.5 టిఎంసి నీటిని పవర్ ప్రాజెక్ట్ అవసరాల కోసం కేటాయించాలని నిర్ణయిం చారు. ఈ భూములు కాక ఆల్ఫా ఇన్ఫ్రా ప్రాప్ కంపెనీ మరో 465.51ఎకరాల భూమిని అక్రమంగా కొనుగోలు చేసింది. కొమరాడ, పెదకర్జాల, రేగులపాడు, శివరాంపురం, కోటిపాం, చినకర్జాల గ్రామాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా కంపెనీ ఈ భూములు కొనుగోలు చేసింది. అయితే గత 15 ఏళ్లుగాఈ 1126.06 ఎకరాల భూములు నిరుపయోగంగా వున్నాయి. 2013 డిసెంబర్ 13న కేంద్ర పర్యావరణ శాఖ ఇచ్చిన అనుమతిని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా రద్దు చేసింది. దీంతో చట్ట విరుద్ధంగా కంపెనీ కొనుగోలు చేసిన, సేకరించిన భూములను ఆదివాసీ గిరిజనులు, భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతూ ఇఎఎస్ శర్మ రాష్ట్ర మంత్రులకు లేఖ రాశారు.

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance | **రిజిష్టర్డు ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్ల కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్) ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్), ముంబయి-400059
బ్రాంచ్ ఆఫీసు: సుప్రియ టవర్స్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.5-37-155, 4/15 బ్రాడిపేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002

ఏదైతే,
క్రింది సంతకందారులు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది. సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియామాల క్రింద రుణగ్రహీత శ్రద్ధ వహించగలరు.

క్ర. సం.	రుణగ్రహీత / సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబరు	ఆస్తి వివరణ/ స్వాధీనం చేసుకొన్న తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులోని మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	శ్రీనివాసరావు కావూరు (రుణగ్రహీత), కావూరు జ్యోతి (సహ-రుణగ్రహీత), LHGTR00001423394.	కర్లపాలెం గ్రామం నల్లమోతువారిపాలెం, లలిత త్రిపుర సుందర ఆలయం దగ్గర, 289 గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522111. సరిహద్దులు: ఉత్తరం: హెచ్ ముత్తయ్య ఆస్తి, దక్షిణం: ఎం రాంబాబు మరియు వెంకటరావు ఆస్తి, తూర్పు: గుర్రాల వెంకయ్య ఆస్తి, పడమర: ఐ వెంకటరావు ఆస్తి మరియు సర్కార్ డొంకా /స్వాధీనతా తేదీ: జులై 25, 2025	16-03-2023 Rs. 14,22,084/-	గుంటూరు

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: 31 జులై, 2025, ప్రదేశం: గుంటూరు — అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీస్ చిరునామా : చోళా క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

స్వాధీనతా ప్రకటన
(అనుబంధం-4) (రూల్ 8(1) క్రింద)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించమని రుణగ్రహీతలు **(దిగువ పేర్కొన్న పేర్లు మరియు చిరునామాలకు)** మిమ్మల్ని కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదినాటి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాలను రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబరు	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనతా ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనతా తేది
1.	రుణ ఖాతా నెంలు : HL01JAE000056950 శ్రీమతి విష్ణుదాస్యం రమాదేవి (భర్త లేట్ శ్రీజగన్ మోహనరావు విష్ణుదాస్యం యొక్క తెలిసిన చట్టపరమైన వారసుడు మరియు సహ-రుణగ్రహీత) శ్రీ విష్ణుదాస్యం రాంకిషన్ ఇరువురి నివాసం : (తండ్రి శ్రీ జగన్ మోహనరావు విష్ణుదాస్యం యొక్క తెలిసిన చట్టపరమైన వారసుడు) 6-535/1, కాకాని నగర్, వై వై కాలనీ జగ్గయ్యపేట, ఈశ్వరరావు హోటల్ దగ్గర, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్ 521175. ఇక్కడ కుడా : ఆర్.ఎస్ నెం: 58/2డి, సమీప డోర్ నెం: 6-1112/10, ఫ్లాట్ నెం: జిఎఫ్-3 (గ్రౌండ్ ఫ్లోర్), "ఎస్వీఎస్ టవర్స్", ఫ్లాట్ నెం: 1 & 2 (పార్ట్), వార్డ్ నెం: 8, మార్కెట్ యార్డ్‌కు ఎదురుగా రోడ్డు, జగ్గయ్యపేట నుండి కోదాడ రోడ్డు, జగ్గయ్యపేట జగ్గయ్యపేట మునిసిపాలిటీ, కృష్ణా జిల్లా -521175 ఆంధ్రప్రదేశ్	19-05-2025	12-05-2025 నాటికి రూ. 21,42,542/- (రూపాయలు ఇరవైఒక లక్షల నలభై రెండు వేల ఐదు వందల నలభై రెండు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	ఏ-షెడ్యూల్ : ఐటం నెం. 1 : ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట పట్టణం, జగ్గయ్యపేట ఎస్ఆర్ఓ పరిమితులు,ఆర్ఎస్ నెం.58/2డిలోని విస్తీర్ణం ఎక 0.06 సెంట్లు 163 చదరపు లింకులు లేదా 298.33 చదరపు గజాల స్థలం, సమీప డోర్ నెం.6-1112/10, ఎక 0.06 సెంట్లు 163 చదరపు లింకులు (లేదా) 298.33 చదరపు గజాల స్థలం కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: దొప్పలపూడి వెంకట శివ సాయిరాం స్థలం-89.6 అ.లు, దక్షిణం: ఐటెం నెం.2 సైట్ 30 అ.లు, పడమర: ఇతరుల సైట్-89.6 అ.లు, ఉత్తరం:30 అ.ల వెడల్పు రోడ్డు-30 అ.లు. ఐటెం నెం.2 : ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట పట్టణం, జగ్గయ్యపేట ఎస్ఆర్ఓ పరిమితులు, ఆర్ఎస్ నెం.58/2డి, విస్తీర్ణం ఎక 0.00 సెంట్లు 783 చదరపు లింకులు లేదా 37.916 చదరపు గజాలు, సమీప డోర్ నెం.6-1112/10, ఎక.0.00 సెంట్లు 783 చదరపు లింకులు (లేదా) 37.916 చ.గ.ల స్థల కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: దొప్పలపూడి వెంకట శివ సాయిరాం స్థలం-8.75 అ.లు, దక్షిణం: వైదేహి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్లు-39 అ.లు, పడమర: ఇతరుల స్థలం-75 అ.లు, ఉత్తరం: ఐటం నెం.1 యొక్క 39 అ.లు, పైన పేర్కొన్న 1వ మరియు 2వ ఐటంలో మొత్తం విస్తీర్ణం ఎక 0.06 సెంట్లు 946 లింకులు లేదా 336.24 చ.గ.ల స్థలం, దీనిలో ఎస్‌వీఎస్ టవర్స్ పేరు మరియు శైలిలో అపార్ట్‌మెంట్ నిర్మాణంలో వుంది, ఇందులో సిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తులు ఉన్నాయి, దీనిలో గ్రౌండ్ ఫ్లోర్ జిఎఫ్3 ఫ్లాట్‌తో పాటు 27 చ.గ.ల పేర్కొనబడని మరియు విభజించబడని ఉమ్మడి వాటా స్థలం, ఫ్లింత్ ఏరియా 1182 చ.అ.లు, కార్ పార్కింగ్‌తో సహా 80చ.అ.ల ఉమ్మడి ఏరియా. మొత్తం 1262 చ.గ.లు కలదు. ఫ్లాట్ సరిహద్దులుగా ఉంది: ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి కారిడార్ & మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై అన్ని సౌలభ్య హక్కులతో.	స్వాధీనత తేది : 26-05-2025

తేది : 26-07-2025
ప్రదేశం : క్రిష్ణా
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Home Finance | **రిజిష్టర్డు ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.
బ్రాంచి చిరునామా: 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాశ్ స్క్వైర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆం.ప్ర-520007.
బ్రాంచి చిరునామా: సుప్రియ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్ పైన, డోర్ నం.5-37-155, 4/15, బ్రోడిపేట్, గుంటూరు, ఆం.ప్ర-522002.
దిగువ రుణగ్రహీతలు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు) & చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	పువ్వాడ హేమంత్ కుమార్ (రుణగ్రహీత), పి.వి.రమణరావు (సహ-రుణగ్రహీత), ఫ్లాట్ నం.130, బసవధ్యాయ, గ్రౌండ్ ఫ్లోర్, 25వ క్రాస్, కెహెచ్‌బి బండెమర్ లేఔట్, సాటిలైట్ టౌన్,బెంగళూరు, కర్నాటక-560060. LHVJW00001395270.	పెనమకూరు, తోట్లవల్లూరు మండలం, వుయ్యూరు ఎస్ఆర్ఓ, విజయవాడ, ఆం.ప్ర-521180 వద్దగల 381.9చ.గ.ల విస్తీర్ణానికి ఆర్ఎస్ నం. 302/6, 302/7 వద్ద 2000చ.అ.ల విస్తీర్ణపు గ్రౌండ్ ఫోర్ ఆర్‌సిసి భవనము, డోర్ నం.4-34, అసెస్మెంట్ నం. 634 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: దావు శేషు బాబు ఆస్తి, దక్షిణం: కనకమేడల రత్నవాణి ఆస్తి, తూర్పు: కనకమేడల రత్నవాణి ఆస్తి, పడమర: 4 గజాల వెడల్పు ఉమ్మడి బాట.	19-07-2025 Rs. 29,41,053.76/-	04/07/2025
2.	అన్నబత్తుల గౌరి శంకర్ (రుణగ్రహీత), అన్నబత్తుల స్వప్న (సహ-రుణగ్రహీత), 86-15-2210, భాను ప్రసాద్ కాలనీ, లాలాపురం రోడ్, గుంటూరు, ఆం.ప్ర-522003/LHGTR00001409981	చౌడవరం, గుంటూరు, ఆం.ప్ర-52003 వద్ద ఛిట్ కాలేజీ దగ్గర, డోర్ నం.514/3సి1బి లోగల ప్లాట్ నం.22 యొక్క 166.66చ.గ.లు లేదా 139.3చ.మీ.ల సైటు గల ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.23 ఆస్తి, దక్షిణం: ప్లాట్ నం.21 ఆస్తి, తూర్పు: 30అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.17 ఆస్తి,	19-07-2025 Rs. 10,45,652.04/-	09/07/2025
3.	సిహెచ్. ఆనంద ప్రసాద్ (రుణగ్రహీత), శ్రీ విద్యా చౌటుపల్లి (సహ-రుణగ్రహీత), డోర్ నం.3-47, రేమల్లె, బాపులపాడు, మచిలీపట్నం, ఆం.ప్ర-521110. LHVJW00001428747.	రేమల్లే గ్రామం, రైస్ మిల్ రేమల్లె గ్రామ పంచాయతి దగ్గర, విజయవాడ, ఆం.ప్ర-521137 వద్దగల 1452చ.గ.లు లేదా 121.40చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైటు, ఆర్ఎస్ నం.191-7-బి లో డోర్ నం.3-12 దగ్గర ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: విక్రేతల మిగతా సైటు, దక్షిణం: పెద్దిబోయిన యేసు ఆస్తి, తూర్పు: కొంత భాగంతో విక్రేత ఆస్తి, & కొంత భాగంతో ఇతరుల ఆస్తి, పడమర: 23 లింకుల ఉమ్మడి బాట.	19-07-2025 Rs. 10,14,526/-	09/07/2025
4.	గుగ్గులోతు శివ నాయక్ (రుణగ్రహీత), గుగ్గులోతు ఇందిరా(సహ-రుణగ్రహీత), డోర్ నం.10-318, గొట్టముక్కల రోడ్, ఇందిరా కాలనీ, విజయవాడ, ఆం.ప్ర-521180. LHVJW00001433323.	ఇందిరా కాలనీ, కంచికచెర్ల, జగ్గయ్యపేట్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-521175 వద్ద మేచెర్ల నాగేశ్ యొక్క ఎక.0.02సెంట్లు లేదా 97చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ సైటు, ఆర్ఎస్ నం.452/2 లో డోర్ నం.10-317 దగ్గర ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: పొన్న లక్ష్మిపతి యొక్క ఖాళీ సైటు, దక్షిణం: రోడ్డు & కవటొ ధమయంతి ఇల్లు, తూర్పు: కవటి రాంబాబు ఇల్లు, పడమర: మెచర్ల నాగేశ్ ఇల్లు.	19-07-2025 Rs. 7,05,151/-	09/07/2025
5.	పల్లపాటి యదీద్య (రుణగ్రహీత), ముర్కిపూడి అనుషా (సహ-రుణగ్రహీత), డోర్ నం.4-97, భీమవరం, సత్తెనపల్లి, గుంటూరు, ఆం.ప్ర-522403, LHVJW00001549278.	ఏ-షెడ్యూలు: నరసారావుపేట్ రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ రోడ్, కృష్ణా నగర్, డోర్ నం.12-13-2 దగ్గర, నరసారావుపేట్ రెవెన్యూ డివిజన్ నం. 299/ఎ, లో 446.81 చ.గ.ల సైటునకుగాను, 29.78చ.గ.లు లేదా 24.89చ.మీ.లు, &446.81చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: గోదవర్తి అప్పారావు మొ॥వారి ఇల్లు, దక్షిణం: కందుకూరు ఐలయ్య ఇల్లు, పడమర: కందుకూరు చిట్టిబాబు మొ॥వారి ఇల్లు, ఉత్తరం: 30అ.ల వెడల్పు రోడ్డు, షెడ్యూలు-బి: పై ఏ-షెడ్యూలు సైటు యొక్క సదరు పూర్తి విస్తీర్ణంలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏదైతే ఫ్లాట్ నం.101లో శన్ముఖ రెసిడెన్సీ పేరున నిర్మించిన నిర్మాణాలు. సరిహద్దులు: కృష్ణా నగర్ ఏరియా, వినుకొండ రోడ్, నరసారావుపేట, పల్నాడు జిల్లా, గుంటూరు, ఆం.ప్ర-522601 వద్ద నవ్య ఫ్యామిలీ రెస్టారెంట్ దగ్గర షన్ముఖ రెసిడెన్సీ వద్ద: తూర్పు: గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, దక్షిణం: మెట్లు & ఫ్లాట్ నం.101, పడమర: గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, ఉత్తరం: ఉమ్మడి కారిడార్ & మెట్లు & ఫ్లాట్ నం.102,	19-07-2025 Rs. 34,91,925/-	09/07/2025
6.	పల్లపాటి యదీద్య (రుణగ్రహీత), ముర్కిపూడి అనుషా (సహ-రుణగ్రహీత), డోర్ నం.4-97, భీమవరం, సత్తెనపల్లి, గుంటూరు, ఆం.ప్ర-522403, LHVJW00001549287.	ఏ-షెడ్యూలు: నరసారావుపేట్ రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ రోడ్, కృష్ణా నగర్, డోర్ నం.12-13-2 దగ్గర, నరసారావుపేట్ రెవెన్యూ డివిజన్ నం. 299/ఎ, లో 446.81 చ.గ.ల సైటునకుగాను, 29.78చ.గ.లు లేదా 24.89చ.మీ.లు, &446.81చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: గోదవర్తి అప్పారావు మొ॥వారి ఇల్లు, దక్షిణం: కందుకూరు ఐలయ్య ఇల్లు, పడమర: కందుకూరు చిట్టిబాబు మొ॥వారి ఇల్లు, ఉత్తరం: 30అ.ల వెడల్పు రోడ్డు, షెడ్యూలు-బి: పై ఏ-షెడ్యూలు సైటు యొక్క సదరు పూర్తి విస్తీర్ణంలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏదైతే ఫ్లాట్ నం.101లో శన్ముఖ రెసిడెన్సీ పేరున నిర్మించిన నిర్మాణాలు. సరిహద్దులు: కృష్ణా నగర్ ఏరియా, వినుకొండ రోడ్, నరసారావుపేట, పల్నాడు జిల్లా, గుంటూరు, ఆం.ప్ర-522601 వద్ద నవ్య ఫ్యామిలీ రెస్టారెంట్ దగ్గర షన్ముఖ రెసిడెన్సీ వద్ద: తూర్పు: గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, దక్షిణం: మెట్లు & ఫ్లాట్ నం.101, పడమర: గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, ఉత్తరం: ఉమ్మడి కారిడార్ & మెట్లు & ఫ్లాట్ నం.102,	19-07-2025 Rs. 1,48,991.4/-	09/07/2025
7.	కొరివి సురేశ్ బాబు (రుణగ్రహీత), కొరివి ధనలక్ష్మి (సహ-రుణగ్రహీత), డోర్ నం.6-69, తురకపాలెం పేద పలకలూరు, గుంటూరు, ఆం.ప్ర-522005. LHGTR00001508168.	నల్లపాడు గ్రామం, తురకపాలెం గ్రామపంచాయతి, నల్లపాడు శివారు & సబ్-డిస్ట్రిక్ట్ గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522005 వద్దగల అసెస్మెంట్ నం.253 ఖాళీ సైటు వద్ద 220.16చ.గ.లు లేదా 184.07చ.మీ.ల విస్తీర్ణంతో గ్రామ డివిజన్ నం.508లో డోర్ నం.5-69 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: కొరివి అహోరం ఆస్తి సరిహద్దు, దక్షిణం: పంచాయతి రోడ్డు, తూర్పు: కొరివి నరసయ్య యొక్క ఆస్తి సరిహద్దు, పడమర: సుధర్శనం జగన్నాధం ఆస్తి.	19-07-2025 Rs. 23,09,229/-	09/07/2025
8.	కొరివి సురేశ్ బాబు (రుణగ్రహీత), కొరివి ధనలక్ష్మి (సహ-రుణగ్రహీత), డోర్ నం.6-69, తురకపాలెం పేద పలకలూరు, గుంటూరు, ఆం.ప్ర-522005. LHGTR00001508319.	నల్లపాడు గ్రామం, తురకపాలెం గ్రామపంచాయతి, నల్లపాడు శివారు & సబ్-డిస్ట్రిక్ట్ గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522005 వద్దగల అసెస్మెంట్ నం.253 ఖాళీ సైటు వద్ద 220.16చ.గ.లు లేదా 184.07చ.మీ.ల విస్తీర్ణంతో గ్రామ డివిజన్ నం.508లో డోర్ నం.5-69 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: కొరివి అహోరం ఆస్తి సరిహద్దు, దక్షిణం: పంచాయతి రోడ్డు, తూర్పు: కొరివి నరసయ్య యొక్క ఆస్తి సరిహద్దు, పడమర: సుధర్శనం జగన్నాధం ఆస్తి.	19-07-2025 Rs. 32,087.08/-	09/07/2025

నోటీసుకు ప్రత్యామ్నాంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తిరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: జులై 31, 2025
ప్రదేశం: విజయవాడ, గుంటూరు, జగ్గయ్యపేట
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

బల్క్‌డ్రగ్ పార్కుపై నిరసన ర్యాలీ

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆగస్టు 6న బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు కోసం తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బుధవారం మత్స్యకారుల తో కలిసి బల్క్ డ్రగ్ పార్క్ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు. బల్క్‌డ్రగ్ పార్కు వస్తే జరిగే ప్రమాదాలను వివరిస్తూ ఆ ప్రదర్శనలో అస్తి పంజరాలతో కూడిన బ్యానర్లు చుట్టుకుని నిరసనకారులు ముందుకు కదిలారు. అక్కడ జరిగిన సభలో లోకనాథం మాట్లాడారు.

కోర్టు తీర్పులను అమలు చేయవద్దు

- ఎంఇఒపై ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర
- ఇబ్బంది పెట్టవద్దని కాళ్లు పట్టుకున్న ఎంఇఒ

ప్రజాశక్తి - బలిజిపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

'ఎమ్మెల్యే గారూ... మీరు చెప్పినట్లే అన్నీ చేస్తాను.. మీ కాళ్లకు దండం పెడతాను...నన్ను ఇబ్బంది పెట్టవద్దు' అంటూ పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం ఎంఇఒ-2 శ్రీనివాసరావు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కాళ్ల మీద పడి వేడుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. అరసాడ మండల ప్రాథమిక పాఠశాలలో ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులను, వాచ్‌మేన్‌లను తొలగించడాన్ని నిరసిస్తూ వారంతా కోర్టును ఆశ్రయించారు. కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఆ తీర్పును అమలు చేయవద్దంటూ ఎమ్మెల్యే ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం కెజిబివి హాస్టల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మండలస్థాయి టిడిపి నాయకులు, ప్రజల సాక్షిగా వేదికపైన ఎంఇఒను తన నోటికి వచ్చినట్లు దుర్భాషలాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అరసాడలో మధ్యాహ్నం భోజనం నిర్వాహకుల తొలగింపు విషయంలో గతంలో వారంతా హైకోర్టుకు వెళ్తే ఫైల్‌పై తప్పుడు సంతకం పెట్టినందుకు స్వయంగా సుమారు రూ.70వేలు వరకు జరిమానా చెల్లించానన్నారు. ఇకపై కోర్టు మెట్లు ఎక్కలేనని, జరిమానా కట్టలేనని, సంతకాలు పెట్టలేనని ఎమ్మెల్యేకు తేల్చి చెప్పానని అన్నారు. తాను న్యాయం కోసం పోరాడుతుంటే వారు అన్యాయం వైపు వెళ్లమని ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే కాలుపై పడి ప్రాధేయపడినా నా మాట విననందున ఎర్రజెండా పట్టుకొని రోడ్డున పడతావు అంటూ దుర్భాషలాడారని ఆవేదన వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: AT VIJAYAWADA

O.S. No. 2204 of 2023

BETWEEN:

INABARTULA ANNAPURNA @SAMPURNAMMA,
W/o Late Koteswara Rao,
R/o D.No.77-7/1-22,
Near Gayatri Public Schhol,
Prakash Nagar, Vijayawada,
Krishna District
... **Plaintiff**

AND

DASARI VENKAYAMMA
W/o. Choppara Narasimha Rao,
R/o. D.No. 30-4-19/2,
Ramaswamy Veedhi,
Karmikapuram, Vijayawada-02.
... **Defendant 1**

Please take notice that the plaintiff filed the above suit before the above said Hon'ble Court and the matter is posted to **07.08.2025** for your appearance.

Hence you are hereby required to appear before the Hon'ble Court on **07.08.2025** in person or through Advovcate, failing which the matter will be decided in your absence.

// By Order of the Hon'ble Court Dt.30.06.2025 //

S.A. Jilani, Advocate
D.No.18-8-20,
Gousia Masjid Complex,
Vijayawada.
Mobile: 9951686949

Vijayawada
Dt. 30.07.2025

ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు ప్రవహిస్తున్న వరద

జలాశయాలకు పెరుగుతున్న వరద

- ప్రకాశం బ్యారేజీకి 87 వేల క్యూసెక్కులు
- కృష్ణా తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్రంలోని ప్రధాన జలశయాలకు వరద ఉధృతి కొనసాగుతుంది. నాగార్జునసాగర్ జలాశయానికి వరద ఉధృతితో పెరగడంతో డ్యాం 26 క్రస్ట్ గేట్లను పైకి ఎత్తి 3,11,625 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకుగాను 586 అడుగులుగా ఉంది. గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా బుధవారం రాత్రి 300.32 టిఎంసిల నీటి నిల్వ కొనసాగుతోంది. నాగార్జునసాగర్ లోని డ్యాం దిగువ భాగాన, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద, పాత బ్రిడ్జి వద్ద, లాంచి స్టేషన్ లాంటి పర్యటక ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ పెరిగింది.

ప్రకాశం బ్యారేజీ 70 గేట్లు ఎత్తివేత

నాగార్జున సాగర్ నుంచి పులిచింతలకు 3,01,561 క్యూసెక్కుల నీరు వస్తోంది. పులిచింతల నుంచి 3,01,561 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. దీంతో ప్రకాశం బ్యారేజీకి 87,441 క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. మొత్తం 70 గేట్లల్లో 55 గేట్లను ఒక అడుగు, 15 గేట్లను రెండు అడుగుల మేర పైకి ఎత్తారు. గురువారం ఉదయానికి మూడు లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వరద వల్ల ముంపు సమస్య ఏర్పడవచ్చునని పల్నాడు జిల్లా దాచేపల్లి నుంచి బాపట్ల జిల్లా రేపల్లే వరకు ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

శ్రీశైలానికి వరద ఉధృతి

కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి వరద ఉధృతి పెరుగుతుండడంతో శ్రీశైలం జలాశయం ఎనిమిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి 2,16,152 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం సాయంత్రం ఆరు గంటల సమయానికి జూరాల నుంచి 1,75,655 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 1,10,478 క్యూసెక్కులతో కలిపి మొత్తము 2,86,133 క్యూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. జలాశయం నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.70 అడుగులుగా ఉంది. నీటి నిలువ సామర్థ్యం 215 టిఎంసిలుకు గాను ప్రస్తుతం 202.967 టిఎంసిలుగా నమోదైంది. రెండు విద్యుత్ కేంద్రాల నుంచి 65,972 క్యూసెక్కులు, శ్రీశైలం గేట్ల ద్వారా 2,16,152క్యూసెక్కుల నీటిని దిగువ నాగర్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు.

చాపకింద నీరులా మైక్రో ఫైనాన్స్

- విస్తరించిన రుణ సంస్థలు
- వీధిన పడుతున్న కుటుంబాలు

ప్రజాశక్తి -పెనుకొండ

కియా కార్ల పరిశ్రమ రాకతో పెనుకొండ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ కియా అనుబంధ పరిశ్రమలు, గార్మెంట్ సంస్థలున్నాయి. వేలాది మంది మహిళలు గార్మెంట్స్ లో పనులకు వెళుతారు. పేద, దిగువ మధ్యతరగతి జనాభా గణనీయంగా ఉన్న ఈ ప్రాంతంపై కర్నాటక, తమిళనాడుకు చెందిన మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. కొన్ని సంస్థలు ఇక్కడే కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని రుణాలు ఇస్తున్నాయి. ఒకపెనుకొండ పట్టణంలోనే రూ.5 నుంచి రూ.7 కోట్లు పైగా మైక్రో ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇచ్చాయి. వీటి ప్రతినిధులు ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో డబ్బువసూలు చేస్తూ బెదిరిస్తూ కనిపిస్తుంటారు.

పురుష సంఘాలు ఏర్పాటు చేసి అప్పులు

సాధారణంగా మహిళా సంఘాలకు అప్పులు ఇవ్వడం చూశాం. అయితే మైక్రో ఫైనాన్స్ సంస్థలు పురుషులతో సంఘాలను ఏర్పాటుచేసి అప్పులిస్తున్నాయి. గ్రామాల్లో డబ్బులు అవసరమున్నవారిని గుర్తించి ఐదుగురు పురుషులను ఒక సంఘంగా ఏర్పాటు చేస్తున్నాయి. సంఘానికి రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు అప్పులు ఇస్తాయి. సంస్థ ప్రతినిధులు అడ్వాన్స్‌గా రూ.లక్షకు రూ.10వేల చొప్పున తీసుకుని ఆపై వారంవారం సంఘం రూ.10వేలు చెల్లించేవిధంగా ఒప్పందం కుదుర్చుకుంటారు. ఈ విధంగా పది వారాల పాటు రికవరీ ఏజెంట్లు ఇళ్ల వద్దకు వచ్చి డబ్బులు వసూలు చేసుకుని వెళ్తారు. గ్రూపులో ఏ ఒక్కరు వాయిదా ఆలస్యం చేసిన మిగిలిన వారిని బాధ్యులను చేసి వారినుంచి సొమ్ము వసూలు చేస్తారు. ఒకవారం వాయిదా ఆలస్యమైతే చక్రవడ్డీతో వసూలు చేస్తారు. మహిళా సంఘాల గ్రూపులకు కూడా ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇస్తుండటం గమనార్హం.

పేదలే టార్గెట్

మైక్రో ఫైనాన్స్ సంస్థలు ప్రధానంగా పేదలను టార్గెట్ చేస్తున్నాయి. వారి నుంచి రేషన్ కార్డ్, ఓటరు ఐడీ, ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలను తీసుకుని రుణాలు ఇస్తున్నాయి. బ్యాంకుల్లో రుణాలు పొందాలంటే నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్, సిబిల్ స్కోర్, నెల వేతనం, ఐటీ రిటర్న్ ఇలా అనేక నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. లేదంటే బంగారం, ఆస్తులు వంటివి తనఖా పెట్టాలి. అయితే మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఎలాంటి పూచీకత్తు లేకుండా కేవలం ధ్రువపత్రాలను తీసుకొని రుణాలు ఇస్తున్నాయి. దీంతో పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు.

చిరు వ్యాపారులే లక్ష్యం

జిల్లాలోని మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ కేంద్రాలలో టీ కొట్టు దుకాణాలు, కిరాణా దుకాణాలు, కూరగాయలు, చికెన్ సెంటర్ల నిర్వాహకులే లక్ష్యంగా ఈ సంస్థలు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తాయి. వాటి ప్రతినిధులు రోజువారీ, లేక వారం వారం వాయిదాల పద్ధతిలో డబ్బులు వసూలు చేస్తారు. ఫైనాన్స్ సంస్థలు డబ్బు వసూలు కోసం నిరుద్యోగులైన యువకులను తక్కువ వేతనాలకే ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఈ యువకులు రికవరీ ఏజెంట్లుగా అప్పు తీసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేసుకుని సంస్థల్లో చెల్లిస్తుంటారు. అప్పులు చెల్లించడం ఏ మాత్రం ఆలస్యమైన ఈ రికవరీ ఏజెంట్లు చేసే అఘాయిత్యాలు అన్ని ఇన్నీకావు. అప్పు తీసుకున్న వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరువు తీస్తారు. కొంతమంది వీరి ఆగడాలు భరించలేక గ్రామం వదిలి వెళ్లిన సంఘటనలున్నాయి.

ఐదు కేంద్రాల్లో మైక్రోఫైనాన్స్ సంస్థలు

జిల్లాలోని పెనుకొండ, పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, హిందూపురం కేంద్రాలుగా ఈ మైక్రోసంస్థలు కార్యకలాపాల కొనసాగిస్తున్నాయి. కొందరు ప్రయివేటు వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి అనధికారికంగా ఫైనాన్స్ సంస్థలు నడుపుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఏ మాత్రం పట్టించుకోకుండా అధిక వడ్డీలకు అప్పులిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. అప్పులు తీసుకున్న వారితో ప్రాంసరీనోటు, చెక్కులు రాయించుకుంటారు. కొన్ని సందర్భాల్లో ఆస్తుల ఒరిజనల్ పత్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. అప్పులు చెల్లించకపోతే వడ్డీలకు వడ్డీలు వేసి వారి ఆస్తులు తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు.

భూములిచ్చాం.. ఉపాధి కల్పించండి

- కియా పరిశ్రమ భూ నిర్వాసితులు

ప్రజాశక్తి-పెనుకొండ

కియా పరిశ్రమ వస్తే తమ తలరాతలు మారుతాయి అని తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డామని చివరకు వైఎస్ఆర్సిపి నాయకులు కోట్లరూపాయలు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకున్నామని కియా పరిశ్రమ కు భూములు కోల్పోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని అఫీషియల్ క్లబ్బులో కియా పరిశ్రమ నిర్మాణ నేపథ్యంలో భూములు కోల్పోయిన రైతులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటగిరి పాలెంకు చెందిన రైతు కేశవయ్య మాట్లాడుతూ తనకున్న పది ఎకరాల భూమిని కియా పరిశ్రమ కోసం ప్రభుత్వం తీసుకుందన్నారు. భూములు తీసుకున్న సందర్భంలో పరిశ్రమలో భూములు ఇచ్చిన రైతుల కుటుంబంలోని అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారన్నారు. పరిశ్రమ ఏర్పాటై ఏళ్లు గడుస్తున్న భూములు కోల్పోయిన రైతు కుటుంబాల్లోని అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క సెంటు భూమి పరిశ్రమకు ఇవ్వని రామ్మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి కియా అనుబంధ పరిశ్రమలలో కాంట్రాక్ట్ తీసుకుని వారి అనుచరులను ఉద్యోగాల్లో పెట్టుకున్నారన్నారు. భూములు కోల్పోయిన రైతుల నోట్లో మట్టి కొట్టి వైసిపి నాయకులు దోచుకు తింటున్నారని ఆయన విమర్శించారు. సాయి గీత సంస్థ పేరుతో రామ్మోహన్ రెడ్డి, అతని బావమరిది నరసింహారెడ్డి శంకు చక్ర పేరుతో సుధాకర్ రెడ్డి ఎస్కేఎస్ సంస్థ పేరుతో దుద్దేబండ సర్పంచి భర్త శ్రీకాంత్ రెడ్డి, కాసు సంస్థ పేరుతో కాకినాడకు చెందిన ఒక వ్యక్తి కియా అనుబంధ పరిశ్రమలలో కాంట్రాక్టు పొంది దోచుకు తింటున్నారని ఆయన ఆరోపించారు. భూములు ఇచ్చిన రైతులు ఉపాధి కల్పించంచాలని అన్ని సంస్థల చుట్టూ తిరిగిన స్పందించలేదన్నారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాల్లో ఎంబీఏ, బీటెక్ తదితర ఉన్నత చదువులు చదివిన పిల్లలు ఉన్నారని అలాంటి వారికి మరుగుదొడ్లు శుభ్రపరచడం వంటి పనులు ఇస్తే ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. ఈ విషయం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి సవితకు ఈ విషయం చెప్పినా వారు స్పందించలేదన్నారు. తమకు ఉపాధి కల్పించాలని పరిశ్రమ వద్దకు వెళ్లి ఆందోళన చేశామన్నారు. రైతుల ఉపాధి కోసం వెళితే వైసిపి మాజీ మంత్రులు, నాయకులు దాడులకు వెళ్లారని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. కియా పరిశ్రమ వస్తే అందరూ అభివృద్ధి చెందుతారని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు చెప్పితే ఆయన మాటలను నమ్మి భూములను ఇచ్చామని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ ప్రాంతానికి వచ్చి తాము అధికారంలోకి వస్తే రైతులకు భూములు తిరిగి వెనక్కు ఇప్పిస్తామని అన్నారని చెప్పారు. అయితే అధికారం వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలు నాయకులు అద కియా పరిశ్రమలో దోచుకుతింటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు రైతుల కోసం సహకరించాలని కోరారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరగకపోతే తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ సమావేశంలో కియా పరిశ్రమకు భూములు ఇచ్చిన రైతులు రామాంజనేయ, రామాంజనేయులు, పెద్దన్న, సోము, చిన్న పోతన్న, లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటగిరి పాలెం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న పాలకులు

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ పాలన సాగిస్తున్నాయని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు విమర్శించారు. పుట్టపర్తిలో విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సహజ వనరులన్నింటినీ పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు దారాధత్తం చేస్తున్నాయన్నారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి పాలన సాగిస్తున్నాయన్నారు. కనీస వేతనాల అమలు కావడం లేదన్నారు. అదనపు పనిగంటల భారాన్ని కార్మికులపై మోపుతున్నారని తెలిపారు. పెనుకొండ సమీపంలోని కియా పరిశ్రమలో ఇటీవల 6000 మంది కార్మికులను తొలగించారన్నారు. కార్మికులు పని చేస్తున్న పరిశ్రమలో ఉద్యోగ భద్రత లేదన్న దానికి ఇది నిదర్శనం అన్నారు. ప్రతి కార్మికునికి కేంద్ర ప్రభుత్వం రూ.5000 చెల్లిస్తుందని ఆ మొత్తాన్ని కియా యజమాన్యం తన ఖాతాలో వేసుకుంటోందని విమర్శించారు. రాయలసీమలో సౌర శక్తి, సోలార్ ఉత్పత్తిని కూటమి ప్రభుత్వం ఆదానీకి కట్టబెట్టిందన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకునేందుకు ప్రభుత్వాలు అదానికి అనుమతులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. స్మార్ట్‌మీటర్లు వస్తే విద్యుత్ భారాలు పెరగడంతో పాటు వ్యవసాయం, ఎస్‌సిలకు అందుతున్న ఉచిత విద్యుత్ రద్దు అవుతుందన్నారు. ఇలాంటి వాటికి వ్యతిరేకంగా కార్మికులు, ప్రజల పక్షాన సిఐటియు పోరాటం సాగిస్తుందన్నారు. త్వరలో సిఐటియు జాతీయ మహాసభలు జరుగుతాయని, అందులో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సులో పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు, అంగన్‌వాడీలు, ఆయాలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

వేలము ప్రకటన

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా కోర్టు, గుంటూరు
E.P.No. 601/2019 in AOP No.679/2014
బిట్వీన్:
M/s. Shriram City Union Finance Limited, Guntur Branch rep by its Authorised Person / Office Assistant. -DHr
And
1) M.Nageswara Rao @ Rohit and Another -JDrs

పై నంబరు ఎగ్జిక్యూషన్ పిటీషనులో 1వ జెడిఆర్ అయిన **యమ్.నాగేశ్వరరావు గారికి** సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నది. ఈ కేసులో జప్తు కాబడిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీకోర్టు వారు బహిరంగ వేలము వేయుటకు **ది.18-08-2025 తేదీకి** వాయిదా వేసి యున్నారు కనుక వేలములో పాల్గొనదలచిన వారు పై **తెలిపిన తేదీన ఉదయము గం. 10-30 ని.లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి వేలములో పాల్గొనవలసినది.

వేలము వేయబోవు ఆస్తి వివరములు:
గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, ఆంజనేయపేట, 1వ లైను లొకాలిటీ, పాత వార్డు నెం.1, కొత్త వార్డు నెం.2, బ్లాక్ నెం.3, టి.యస్.నెం.1/51 మరియు టౌన్ సర్వేయర్ చేత సర్వే చేయబడిన దాని ప్రకారము, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్‌లోని ఫైల్ నెం. 4/11, తేది.11-2010, అసెస్‌మెంట్ నెం.7954, టి.యస్.నెం.51 నందు 136 చ॥గ॥ లేదా 113.71 చ॥మీ॥ విస్తీర్ణముగల ఇంటి స్థలము మరియు పాత MTC రూఫ్ ఇల్లు, 1447 చ॥అ॥ విస్తీర్ణములోని పాత డోర్ నెం. 4-14-90, ప్రస్తుత డోర్ నెం.4-14-83. **సరిహద్దులు: తూర్పు:** పలుకూరి పున్నయ్య యొక్క ఆస్తి - 29అ॥; **దక్షిణం:** పలుకూరి పున్నయ్య యొక్క ఆస్తి - 44అ॥; **పడమర:** మునిసిపల్ రోడ్డు - 27.1అ॥; **ఉత్తరం:** మువ్వా కోటిరెడ్డి యొక్క ఆస్తి - 44అ॥. ఈ పై హద్దుల మధ్య 136 చ॥గ॥ లేదా 113.71 చ॥మీ॥ విస్తీర్ణము గల ఇంటి స్థలము మరియు అసెస్‌మెంట్ నెం.7954 మరియు ప్రస్తుత డోర్ నెం.4-14-83 నందు నిర్మించిన పాత MTC రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము మాత్రము. (కొరిటెపాడు యస్.ఆర్.ఓ. నందు కరస్పాండ్స్ డాక్యుమెంట్ నెం. 367/2011 ప్రకారము ఆస్తి)

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.హెచ్.ఆర్. విలువ	: 10,00,000/-
అమీనా విలువ	: 30,00,000/-
హియరింగ్	: ది.18-08-2025
ఫర్దర్ హియరింగ్	: ది.25-08-2025

లంకా వంశీకృష్ణ, డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది
హెచ్.నెం.3-21-2, (బి-1/8), 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు-522006. ఫోన్: 0863-2952914.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
40-1-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010. ఫోన్: 0866-2474781 / 2481731. సెల్: 7625079119.
Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987LC008699

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు) (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారము కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: **శ్రీమతి సునీత మువ్వ (దరఖాస్తుదారు), మరియు శ్రీ సూర్యనారాయణ మువ్వ (సహ-దరఖాస్తుదారు)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 17,07,418/- (అక్షరాలా పదిహేడు లక్షల ఏడు వేల నాలుగు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 12-05-2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారము **తేదీ. 26-07-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 17,07,418/- (అక్షరాలా పదిహేడు లక్షల ఏడు వేల నాలుగు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)** వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా ఆస్తి షెడ్యూలు

షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, కానూరు గ్రామం, ఆర్.ఎస్.నెం.4, సమీప డోర్.నెం. 20-302 లో మొత్తం 586.6 చదరపు గజాలు (490.45 చదరపు మీటర్లు) విస్తీర్ణంలో 23 చదరపు గజాలు (19.23 చదరపు మీటర్లు) అవిభాజ్య వాటా గల భూమిలో శివజ్యోతి రెసిడెన్సీలోని మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 800 చదరపు అడుగులు, కామన్ ఏరియా 175 చదరపు అడుగులు మరియు పార్కింగ్ ఏరియా 25 చదరపు అడుగులు గల ఫ్లాట్ నెం. టిఎఫ్-2. **స్థలం హద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ఉప్పులూరి శ్యామలాంబ గారి ఆస్తి, **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఫ్లాట్ నెం. టిఎఫ్-1, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. టిఎఫ్-3.

తేది: 30-07-2025
ప్రదేశము: విజయవాడ
సం/- అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

- జెఎన్‌టియుజివి గేటు వద్ద విద్యార్థులు ఆందోళన
- దిగొచ్చిన యాజమాన్యం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జెఎన్‌టియుజివి హాస్టల్లో సమస్యలతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి ఉన్నఫలంగా ఫీజు బకాయి ఉందని చెప్పి హాస్టల్ నుండి కట్టు బట్టలతో తాళాలు వేసి బయటకు పంపించేశారు. దీంతో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి విద్యార్థులు ధర్నాకు దిగారు. యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల నుంచి మెయింటెనెన్స్ అని చెప్పి రూ.7500 రూపాయలు ఒక్కో విద్యార్థి దగ్గర్నుంచి వసూలు చేస్తున్నా ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన చెందారు. స్టడీ సర్టిఫికెట్ కోసం పర్మిషన్ల కోసం అని చెప్పి ప్రతిదానికి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఉన్నఫలంగా సివిల్, మెటలార్జికల్ బ్రాంచ్ కోర్సులు మార్చాని, దీనివలన విపరీతంగా ఫీజులు పెరిగి కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దీంతో ప్రిన్సిపాల్ వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు డి.రాము, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, జగదీష్, చిన్నబాబు, రవి, పట్టణ అధ్యక్షులు సూరిబాబు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి ఆఫీసు: 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. సెల్: 7625079146.
Ph.No.0863-2333064. Email: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు & హామీదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, దానిని **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్., గుంటూరు బ్రాంచి** యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది. సదరు తేదీల నుండి సదరు రుణగ్రహీతలు& హామీదారుల నుండి **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు గల తదుపరి బకాయి లను దానిపై తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా రికవరీచేయుట కొరకు, **21.09.2025న "ఎక్కడ ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఇ-వేలం నిర్వహించుట ద్వారా విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణగ్రహీతలు & హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది	సదరు తేదీ నాటికి బకాయి మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్
1	శ్రీమతి లింగంపల్లి అరుణ (రుణగ్రహీత) & శ్రీ లింగంపల్లి ఆంజనేయులు (సహ-రుణగ్రహీత)	03-05-2024	30.07.2025 నాటికి రూ. 12,35,236/- (రూపాయలు పన్నెండు లక్షల ముప్పై ఐదు వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే)	రూ. 7,60,000/- (రూపాయలు ఏడు లక్షల అరవై వేలు మాత్రమే)	రూ. 76,000/- (రూపాయలు డెబ్బై ఆరు వేలు మాత్రమే)
	స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, ప్రత్తిపాడు మండలం, ఈనమడల గ్రామ పంచాయతీ, ఈనమదల, ఈనమడల గ్రామం యొక్క డోర్ నం.340-4ఎ, పిఆర్ నం.13/15, ప్లాట్ నం.13(పార్ట్) దక్షిణం, విస్తీర్ణం 260చ.గ.ల సైటు కొన్న మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** ఇతరుల ల్యాండ్, **దక్షిణం:** 55అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** 30అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.13 ఉత్తర భాగం ఆస్తి. ఈ సరిహద్దుల్లో 260చ.గ.లు లేదా 217.38చ.మీ.ల విస్తీర్ణపు సైటు. **రుణభారాలు: నిల్;**				
2	శ్రీమతి బోరుగడ్డ పార్వతి (రుణగ్రహీత) & మిస్ నివేదిత బోరుగడ్డ (సహ-రుణగ్రహీత)	03-05-2024	30.07.2025 నాటికి రూ. 12,46,330/- (రూపాయలు పన్నెండు లక్షల నలభై ఆరు వేల మూడు వందల ముప్పై మాత్రమే)	రూ. 6,80,000/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై వేలు మాత్రమే)	రూ. 68,000/- (రూపాయలు అరవై ఎనిమిది వేలు మాత్రమే)
	స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, ప్రత్తిపాడు మండలం, ఈనమడల గ్రామ పంచాయతీ, ఈనమదల, ఈనమడల గ్రామం యొక్క డోర్ నం.340-4ఎ, పిఆర్ నం.13/15, ప్లాట్ నం.16(పార్ట్) ఉత్తరం, ప్లాట్ నం.17(పార్ట్) దక్షిణం,, విస్తీర్ణం 250చ.గ.ల సైటు కొన్న మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** ఇతరుల ల్యాండ్, **దక్షిణం:** ప్లాట్ నం.16 దక్షిణ భాగం ఆస్తి, **పడమర:** 30అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.17 ఉత్తర భాగం ఆస్తి. ఈ సరిహద్దుల్లో 250చ.గ.లు లేదా 209.02చ.మీ.ల విస్తీర్ణపు సైటు. **రుణభారాలు: నిల్.**				

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు & షరతులు క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధికార వెబ్‌సైట్ : **(https://www.canfinhomes.com/SearchAuction.aspx).** లో ఇవ్వబడినవి. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు లింకు : **www.bankeauctionwizard.com**

తేది: 30.07.2025, ప్రదేశం: గుంటూరు. సం/- అధీకృత అధికారి క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

AXIS BANK LIMITED

రీటైల్ లెండింగ్ మరియు చెల్లింపు గ్రూపు (లోకల్ ఆఫీస్ / శాఖ) : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, లోన్ సెంటర్, గ్రౌండ్ ఫ్లోర్, 16-6-238, 2వ వీధి, శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు - 524 001.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (3) తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే, మీ అభ్యర్థన పై దిగువ పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకు పేరున ఇంట్రస్ట్ [illegible]

[illegible]

అక్రమ అరెస్టులు హిందూత్వ ఎజెండాలో భాగమే

ఛత్తీస్‌గడ్ జైల్లో నన్స్‌తో బృందా కరత్ ములాఖాత్

దుర్గ్ : ఛత్తీస్‌గఢ్‌లో మానవ అక్రమ రవాణా , బలవంతపు మత మార్పిడి ఆరోపణలతో ఇద్దరు కాథలిక్ నన్‌లను అరెస్టు చేయడం "రాజ్యాంగ విరుద్ధమే కాదు చట్టవిరుద్ధం" అని సిపిఎం నాయకులు బృందకరత్ విమర్శించారు వారిని వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ సెంట్రల్ జైలులో కేరళకు చెందిన ఇద్దరు నన్స్‌ను కలవటానికి నిరాకరించిన ఛత్తీస్‌గఢ్ సర్కారు దిగివచ్చింది. బుధవారం నన్స్‌ను కలవటానికి అనుమతించింది. దీంతో వారితో ములాఖాత్ అయ్యాక.. కరత్ మాట్లాడుతూ.. బిజెపి, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కుట్రలో భాగంగా వారిని జైలులో పెట్టారని ఆరోపించారు."ఇది దేశంలోని క్రైస్తవులపై లక్ష్యంగా చేసుకున్న దాడి" అని అన్నారు. వామపక్ష పార్టీల ప్రతినిధి బృందం, ఒక కాంగ్రెస్ నాయకుడితో కలిసి జైలు వెలుపల విలేకరులతో మాట్లాడారు.

25న ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వే స్టేషన్‌లో నన్స్ ప్రీతి మెర్రీ , వందన ఫ్రాన్సిస్‌లతో పాటు సుకమాన్ మాండవిని ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) అరెస్టు చేశారు. స్థానిక భజరంగ్ దళ్ కార్యకర్త ఫిర్యాదు మేరకు నన్స్‌ను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. "మేం విన్న , చూసిన దాంతో తీవ్రంగా కలత చెందాం. కల్పిత కేసు ఆధారంగా, ఇద్దరు నన్స్‌ను అరెస్టు చేశారు" అని కరత్ అన్నారు.పేదల మధ్య కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న ఇద్దరు నన్స్ బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా జైలుకు పంపిందని పేర్కొన్నారు. "నన్స్ అనారోగ్యంతో ఉన్నారు. జ్వరం ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. అయినప్పటికీ వారిని నేలపై పడుకోబెట్టారు... దేశంలో ఏం జరుగుతోంది. ఇది (చర్య) చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం , చట్టవిరుద్ధం. ఇది దేశంలోని క్రైస్తవులపై లక్ష్యంగా చేసుకున్న దాడి. ప్రాథమిక మానవ విలువలను కూడా తుంగలో తొక్కుతున్నారు" అని ఆమె విమర్శించారు. "చట్టబద్ధమైన పాలన లేదు, బదులుగా గూండాల పాలన ఉంది" అని, ఒక అమాయకుడైన ఓ గిరిజన వ్యక్తిని కూడా అరెస్టు చేశారని తెలిపారు. గిరిజనుల శ్రేయోభిలాషి అని చెప్పుకునే బీజేపీ..గిరిజనుడిపై దాడికి పాల్పడటం "ఇది మన దేశం ముందు సిగ్గుచేటు" అని ఆమె పేర్కొన్నారు. "భారతీయ పౌరులకు దేశంలో ఎక్కడైనా ప్రయాణించడానికి , ఉపాధిని పొందే హక్కు ఉంది. అన్ని ఆరోపణలు నిరాధారమైనవి. ఈ దేశంలోని మైనారిటీలపై దాడి చేయడం హిందూత్వ ఎజెండా అని, అందువల్లే ఈ అక్రమ రవాణా ఆరోపణను మోపారు" అని ఆమె ఆరోపించారు. ప్రతినిధి బృందం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయిని కూడా కలిసింది, ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సిఎంను కలిసిన వారిలో బృంద కరత్, సిపిఎం ఎంపీలు కె. రాధాకృష్ణన్, ఎ.ఎ. రహీం, సిపిఐ నాయకులు అన్నీ రాజా, ఎంపిలు పి.పి. సునీర్, జోస్ కె. మణి.తదితరులు ఉన్నారు.

నన్‌ల అరెస్టుపై ప్రధానిని కలవనున్న కేరళ ఎల్‌డిఎఫ్ ఎంపీలు

తిరువనంతపురం : చత్తీస్‌ఘడ్‌లో నన్‌ల అరెస్టు విషయమై ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాలను కలుసుకోవాలని కేరళకు చెందిన ఎల్‌డిఎఫ్ ఎంపీలు భావిస్తున్నారు. బలవంతంగా మత మార్పిడికి ప్రయత్నిస్తున్నారని, మానవ అక్రమ రవాణాకు యత్నిస్తున్నారన్న నిరాధారమైన అభియోగాలపై కేరళకు చెందిన నన్‌లను దుర్గ్ రైల్వే స్టేషన్‌లో ఈ నెల 25న అరెస్టు చేశారు. బుధవారం దుర్గ్ సెంట్రల్ జైల్లో నన్‌లను కలిసిన ఎల్‌డిఎఫ్ ప్రతినిధి బృందంలో భాగస్వామిగా వున్న డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఎ.ఎ.రహీమ్ మీడియాతో మాట్లాడుతూ, ఆ నన్‌లను త్వరగా విడుదల చేయాలని, బజరంగ్ దళ్ కార్యకర్తల ఆదేశాల మేరకు స్థానిక లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వారిపై నమోదు చేసిన బూటకపు అభియోగాలను కొట్టివేయాలని ఎంపీలు డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఆ నన్‌లకు ముందస్తు బెయిల్ పొందడమనేది కఠినమైన కర్తవ్యంగా కనిపిస్తోందని రహీమ్ వ్యాఖ్యానించారు. సిస్టర్స్ బెయిల్ పిటిషన్‌ను పరిశీలించేందుకు బెంచ్‌కు అధికార పరిధి లేదంటూ దుర్గ్‌లోని ట్రయల్ కోర్టు ఈ విచారణ ప్రక్రియకు దూరంగా వుందని ఆయన చెప్పారు. ఎఫ్ఐఆర్‌లోని మానవ అక్రమ రవాణా విభాగం ఈ కేసును విచారించకుండా బెంచ్‌ను నిరోధించిందని కోర్టు పేర్కొన్నట్లు రహీమ్ చెప్పారు. తమకందిన ప్రాథమిక సమాచారం ప్రకారం కోర్టు ఈ కేసును బస్తర్‌లోని జగదల్‌పూర్‌లో గల జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ప్రత్యేక కోర్టుకు నివేదించనుందని రహీమ్ తెలిపారు. దుర్గ్‌లోని సెషన్స్ కోర్టు ఆవరణలోకి చొచ్చుకువచ్చిన బజరంగ్‌దళ్ కార్యకర్తలు నన్‌లకు బెయిల్ పొందే అర్హత లేదంటూ గట్టిగా రెచ్చగొట్టే నినాదాలు చేశారని చెప్పారు. .

మణిపూర్‌లో మరో ఆరునెలల పాటు రాష్ట్రపతి పాలన

- ప్రతిపక్షాల ఆందోళనల మధ్య లోక్‌సభలో తీర్మానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. దీంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ఆగస్టు 13 తరువాత మరో ఆరు నెలలు పొడిగింపు ఉంటుంది. బుధవారం ఈ తీర్మానాన్ని లోక్‌సభలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాల ఆందోళన మధ్య ఈ తీర్మానం మూజువాణి ఓటుతో ఆమోదించారు. మణిపూర్‌లో ఫిబ్రవరి 13న రాష్ట్రపతి పాలన విధించామని, ఏప్రిల్ 2న సభ దానిని ఆమోదించిందని స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. రాష్ట్రపతి పాలనకు పార్లమెంటు ఆమోదం ఆరు నెలల పాటు చెల్లుబాటు అవుతుందని ఆయన అన్నారు. మణిపూర్ సంక్షోభాన్ని "మానవ కల్పిత విపత్తు" అని కాంగ్రెస్ ఎంపి ఆంటో ఆంటోనీ అభివర్ణించారు. మణిపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి ఎబి అకోయిజామ్ మాట్లాడుతూ రాష్ట్రపతి పాలన విధించే తీర్మానంపై గతంలో జరిగిన చర్చలో మణిపూర్‌కు చెందిన ఏ సభ్యుడిని మాట్లాడటానికి అనుమతించలేదని గుర్తు చేశారు. మణిపూర్‌ను దేశానికి అణగదొక్కినట్లుగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రంలో శాంతి నెలకొని ఉందని కేంద్ర హెూం సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అన్నారు. రాష్ట్రపతి పాలన విధించినప్పటి నుండి, గత నాలుగు నెలల్లో ఒకే ఒక్క మరణం సంభవించి, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదనని అన్నారు. అంతకు ముందు తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష ఎంపిల వాగ్వాదానికి దిగడంతో లోక్‌సభ రణకలాపాలు అరగంట పాటు వాయిదా పడ్డాయి. సభా కార్యక్రమాలకు అధ్యక్షత వహించిన కుమారి సెల్జా సభ్యులను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. కానీ రెండు వైపుల నుండి నిరంతర నినాదాల హోరెత్తడంతో సభను వాయిదా వేయాల్సి వచ్చింది. బీహార్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఎనిమిదో రోజు ప్రతిపక్షాలు గళమెత్తాయి. అలాగే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో కార్మికుల అరెస్టులపై కూడా నిరసన తెలిపారు. బుధవారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం, వాయిదా తరువాత పెద్ద ఎత్తున ఇండియా బ్లాక్ ఎంపిలు నిరసనకు దిగారు. మకర ద్వారానికి ఎదుగురుగా చేపట్టిన ఈ ఆందోళనలో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్, సిపిఎం ఎంపిలు అమ్రారామ్, శివదాసన్, జాన్ బ్రిట్టాస్, టిఎంసి ఎంపిలు డెరిక్ ఓ బ్రెయిన్, సాగరికా ఘోష్, డిఎంకె ఎంపిలు కనిమొళి, ఎ. రాజాతో పాటు ఇండియా బ్లాక్ ఎంపిలు పాల్గొన్నారు. బీహార్ ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'సర్-ప్రజాస్వామ్యంపై దాడి' అనే భారీ బ్యానర్, ఎస్ఐఆర్‌ని ఆపాలి, ఓటు లూటీ ఆపాలనే ప్లకార్డులను ప్రదర్శించారు.

సిఐడి మాజీ చీఫ్ సంజయ్ బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ సిఐడి మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌పై విచారణ గురువారానికి వాయిదా పడింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అమానుల్లా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి ధర్మాసనం విచారించింది. సంజయ్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ హాజరుకానందున విచారణను వాయిదా వేయాలని జూనియర్ న్యాయవాది కోరారు. అయితే, గతంలో కూడా ఇలాగే జరిగిందని ధర్మాసనం దృష్టికి ప్రభుత్వం తరపున అదనపు సోలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు తీసుకొచ్చారు. విచారణలో తీవ్ర జాప్యం కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీంతో కపిల్ సిబల్ గురువారం జరిగే వాదనలకు హాజరు కావాలని తెలిపింది.

ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసుపై వాయిదా

ఏపి, కర్ణాటక మధ్య అంతరాష్ట్ర సరిహద్దు గుర్తింపు, మైనింగ్ లీజుల భౌగోళిక పరిధి గుర్తింపుపై సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. ఈ పిటిషన్‌ను బుధవారం సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. మైనింగ్‌ల సరిహద్దుల గుర్తింపు కోసం కమిటీ నియమించాలని ఏపి ప్రభుత్వం కోరింది. కమిటీలో ఎవరెవరు ఉండాలన్న దానిపై తమ అభిప్రాయం తెలిపేందుకు ఏపి ప్రభుత్వం సమయం కోరింది. దీంతో తదుపరి విచారణను ధర్మాసనం ఆగస్టు 12కు వాయిదా వేసింది.

ప్రయోగాన్ని గ్యాలరీల్లో వీక్షిస్తున్న విద్యార్థులు

'నిసార్' ప్రయోగం విజయవంతం అనంతరం మాట్లాడుతున్న ఇస్రో చైర్మన్ నారాయణన్

వాతావరణ సమాచారం అందించనున్న 'నిసార్'

- మొదటిసారిగా నాసా-ఇస్రో సంయుక్తంగా రాకెట్ ప్రయోగం
- ఈ ఏడాది ఆఖరు నాటికి గగనయాన్-1 : ఇస్రో చైర్మన్ వి నారాయణన్

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా)

నిసార్ ఉపగ్రహం పూర్తిగా వాతావరణ సమాచారం కోసం చేస్తున్న ప్రయోగం. 2,392 కిలోల బరువు కలిగిన ఈ ఉపగ్రహం ప్రతి 12 రోజులకు ఒకసారి భూమిని చుడుతూ పరిశీలించిన సమాచారాన్ని ఇస్రో కేంద్రానికి స్పష్టమైన త్రీడీ చిత్రాలను అందించనుంది. ప్రకృతి విపత్తులను ముందుగానే తెలియజేస్తుంది. భూకంపాలు, వరదలు, అగ్నిపర్వతాల విస్ఫోటనాలు, సునామి వంటి విపత్కర ప్రమాదాల సమాచారాన్ని ముందుగానే అందిస్తుంది. మంచు పర్వతాల కదలికలు, కొండల చర్యలు, కదలకలను నిసార్ ఉపగ్రహం ద్వారా గుర్తించవచ్చు. ఇది నిఘా ఉపగ్రహంగా కూడా ఉపయోగపడుతుంది. ఈ ఉపగ్రహం ప్రయోగం విజయవంతమైన సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ ఇస్రో-నాసా బంధం బలపడి రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని, నిసార్ ఉపగ్రహంలోని సాంకేతిక పరికరాలను సంయుక్తంగా రూపొందించామని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని వాణిజ్య ప్రయోగాలు జరుగుతాయని, చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడతామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగనయాన్-1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

గ్యాలరీలో పదివేల మంది వీక్షకులు..

గతంలో ఎప్పుడూ లేనివిధంగా శ్రీహరికోట గ్యాలరీలో దాదాపు పది వేల మంది విద్యార్థులు ఈ ప్రయోగాన్ని వీక్షించారు. ప్రయోగం అనంతరం హర్షధ్వానాలతో శ్రీహరికోట మార్మోగింది. ప్రయోగం విజయవంతం కావడంతో నాసా శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గాజాలో కరువు రక్కసికి మరో ఏడుగురు బలి

- ఆహార కేంద్రాల వద్ద దాడుల్లో 12 మంది మృతి

గాజా : గాజాలో తాజాగా మరో ఏడుగురు కరువు రక్కసికి బలయ్యారు. దీంతో, ఇజ్రాయిల్ ఆంక్షలతో కృత్రిమంగా కల్పించబడిన కరువు కాటకాలు, పోషకాహార లోపం వల్ల మరణించిన వారి సంఖ్య 154కి చేరిందని గాజా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. పోషకాహార లోపం, ఆహార కొరత, సరైన చికిత్స లేకపోవడం వంటి కారణాలతో నిర్వాసిత శిబిరాల్లోనే వృద్ధులు కూడా డజన్ల సంఖ్యలో మరణిస్తున్నారని, ఇవేవీ ఏ లెక్కలకు నోచుకోవడం లేదని యూరో-మెడిటేరినియన్ మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ తెలిపింది. తమ బృందం క్షేత్ర స్థాయిలో జరిపిన పరిశోధనలో ఈ విషయాలు బయటపడ్డాయని వెల్లడించింది. మరోవైపు గాజాలో ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతునే వున్నాయి. బుధవారం తెల్లవారు జాము నుండి ఈ దాడుల్లో మృతి చెందిన వారు 21మంది కాగా, వారిలో 12మందికి పైగా ఆహార కేంద్రాల వద్ద జరిగిన దాడుల్లోనే కన్నుమూశారు. ఇదిలావుండగా, గాజాలో యుద్ధాన్ని ఆపేసేందుకు, శాశ్వత శాంతి ప్రక్రియను కొనసాగించేందుకు ఇజ్రాయిల్ వెంటనే చర్యలు తీసుకోని పక్షంలో సెప్టెంబరు నాటికల్లా పాలస్తీనాను తాము ప్రత్యేక దేశంగా గుర్తిస్తామని బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ ప్రకటించారు. ఇప్పటివరకు గాజా యుద్ధంలో 60వేల మందికి పైగా మరణించారు. లక్షా 50వేల మంది గాయపడ్డారు.

బందీల నిర్వచనాన్ని మార్చిన మంత్రి

బందీలను కాపాడటమనేది గాజాలో ప్రాథమిక లక్ష్యం కారాదని ఇజ్రాయిల్ మంత్రి అమిచె ఇలియాహు వ్యాఖ్యానించారు. అయినా వారిని బందీలు అనరాదని, యుద్ధ ఖైదీలు అనాలని, యుద్ధాన్ని ముగిస్తేనే యుద్ధ ఖైదీల విడుదల వుంటుందని ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. "వారిని మీరు బందీలుగా నిర్వచిస్తే ముందు వారిని విడిపించడమనేదే లక్ష్యంగా వుంటుంది, కానీ ఇక్కడ అది ప్రాథమిక లక్ష్యం కారాదని అన్నారు. కాగా ఈ వ్యాఖ్యలను ఇజ్రాయిల్ బందీలు,ఆచూకీ గల్లంతైన కుటుంబాల ఫోరం తీవ్రంగా ఖండించింది. మెజారిటీ ఇజ్రాయిల్ ప్రజలు కూడా వెంటనే బందీలు తిరిగి రావాలని కోరుకుంటున్నారని పేర్కొంది.

(మొదటి పేజీ తరువాయి)

వరకూ చర్చ జరిపే విషయంపై నిర్ణయం తీసుకునేది బిజినెస్ అడ్వయిజరీ కమిటీ అని, కానీ ఎవరు సమాధానం ఇవ్వాలని నిర్ణయం తీసుకునేది ప్రభుత్వం, ప్రధానమంత్రి అని అమిత్ షా అన్నారు. ప్రధాన మంత్రిని ఏమి అడగదలుచుకున్నారో వాటికి సమాధానం ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. దీనికి నిరసగా, ప్రధానమంత్రే సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సభ నుంచి ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

మోడీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నాశనం చేసిందని ప్రతిపక్ష ఎంపిలు అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ఆ పేరు పెట్టడాన్ని ఎస్‌పి ఎంపి జయా బచ్చన్ ప్రశ్నించారు. పహల్గాం ఉగ్రదాడిలో పలువురు మహిళలు సిందూరం కోల్పోతే 'సిందూర్' అని పేరు పెట్టడం ఏమిటని నిలదీశారు. దీనికి అధికార పార్టీ ఎంపిలు కొందరు జోక్యం చేసుకునే ప్రయత్నం చేయడంతో జయాబచ్చన్ సీరియస్ అయ్యారు. 'మీరైనా మాట్లాడాలి, నేనైనా మాట్లాడాలి. మీరు మాట్లాడినప్పుడు నేను అడ్డుకోలేదు. మహిళలు సభలో మాట్లాడినప్పుడు నేను కూడా ఎప్పుడూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ప్లీజ్ మైండ్ యువర్ టంగ్' అని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి ఇంటెలిజెన్స్ వైఫల్యమే కారణని తప్పుపట్టారు. 'మీరు ప్రజల విశ్వాసాన్ని నాశనం చేశారు. బాధిత (పహల్గాం) కుటుంబాల వారు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు' అని అన్నారు. "ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటు చర్చకు ముందే పహల్గామ్ దాడి చేసిన వారిని హతమార్చడం ఆశ్చర్యకరమైన యాదచ్ఛికం" అని టిఎంసి ఎంపి డోలా సేన్ అన్నారు. శివసేన ఎంపి సంజయ్ రౌతు, ఎంపి కపిల్ సిబల్ తదితరులు మాట్లాడారు. అమిత్ షా మాట్లాడుతూ "వారు (ప్రతిపక్ష నాయకులు) ఎవరి అభ్యర్థన మేరకు కాల్పుల విరమణ జరిగిందని అడుగుతున్నారు. అది ఎవరి అభ్యర్థన మేరకు జరగలేదు. పాకిస్తాన్ మోకాళ్లపైకి వచ్చి, మా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంఒ)కి ఫోన్ చేసి ఆపమని వేడుకుంది" అని అన్నారు.

ప్రధాని మోడీ మౌనం వీడాలి

సింధూ జలాలపై ఆంక్షలు కొనసాగుతాయి : ఎస్.జైశంకర్

విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ సింధూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన అన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడంతో నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోడీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. పాక్‌పై భారత్ కేవలం 22 నిమిషాల్లో ప్రతీకారం తీర్చుకుందని, ఇది ఆన్ రికార్డ్ అని కేంద్ర మంత్రి జెపి నడ్డా అన్నారు. సాయుధ బలగాలకు రాజకీయ నాయకత్వం దిశానిర్దేశం చేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 370వ అధికరణ రద్దు స్థానిక ఉగ్రవాదానికి తెరపడిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తరువాత పాక్ వైఖరిని ఎండగడుతూ ప్రపంచ దేశాల్లో పర్యటించిన అఖిల పక్ష పార్టీలను ఆయన అభినందించారు.

ట్రంప్ గురించి మాట్లాడటానికి ప్రధాని మోడీ ఎందుకు భయపడుతున్నారు?
సిపిఎం రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ గురించి ప్రధాని మోడీ మాట్లాడటానికి ఎందుకు భయపడుతున్నారని సిపిఎం రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్ ప్రశ్నించారు. ప్రధాని మోడీ పార్లమెంట్‌లో గంటకు పైగా మాట్లాడారని, కానీ ట్రంప్ గురించి ప్రస్తావించలేదని విమర్శించారు. ట్రంప్ చెత్తగా మాట్లాడుతున్నారని ప్రధాని చెప్పాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. బుధవారం రాజ్యసభలో పహ్లగాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చలో సిపిఎం తరపున ఆయన మాట్లాడారు. "డొనాల్డ్ ట్రంప్ చెత్త మాటలు చెబుతున్నారని మన ప్రధానమంత్రి నోట వినాలని కోరుకుంటున్నాం. కానీ ఆయన మాట్లాడకపోవడం దారుణం. మేము దానిని ఖండిస్తున్నాం. మేము ప్రభుత్వానికి మద్దతు ఇస్తాం" అని అన్నారు. పుల్వామా దాడి స్వతంత్ర భారత దేశంలో జరిగిన అతిపెద్ద భద్రతా వైఫల్యాలలో ఒకటని, నవ భారత్ గత వైఫల్యాలను జరుపుకుంటున్నట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. పార్లమెంట్ దాడి కావచ్చు, ఉరి ఘటన కావచ్చు, పుల్వామా కావచ్చు, పహల్గాం దాడి కావచ్చు అని అన్నారు.

ట్రంప్, మోడీ అబద్ధాలు చెప్తున్నారు : సిపిఐ కె.నారాయణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇద్దరూ అబద్ధాలు చెప్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. పహల్గామ్ వెళ్లి అక్కడి స్థానికులను అడిగితే అసలు వాస్తవాలు బయటపడుతాయని అన్నారు. ప్రపంచంలో అబద్ధాలు అనర్గళంగా మాట్లాడే వారిలో మోడీ, కెసిఆర్ ముందుటారని ఎద్దేవా చేశారు. ఉగ్రవాదులు మతం ఆధారంగా చంపారని మోడీ అంటున్నారని, ఉగ్రవాదులు ఇష్టం వచ్చినట్లుగా చంపి వెళ్లిపోతారు తప్ప వివరాలు అడగరని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో చనిపోయిన వారికి రూ.లక్ష మాత్రమే ఇచ్చి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. తాను చెబితేనే యుద్ధాన్ని ఆపారని ట్రంప్ అంటున్నారని, పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు మోడీ ఆపామని అంటున్నారని, ఇందులో ఏది నిజమో చెప్పాలని నారాయణ ప్రశ్నించారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఉగ్రవాదులను హతమార్చడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. దేశంలో ప్రతి దు:ఖ పూరిత ఘటనను బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు వారి స్వలాభం కోసం రాజకీయంగా వాడుకుంటాయని విమర్శించారు. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన మూడు రోజులకు మోడీ బీహార్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు.

ఆస్ట్రేలియాలో పిల్లలకు యుట్యూబ్ నిషేధం...

- 16 ఏళ్లలోపు వారికి అనుమతించని ప్రభుత్వం
- డిసెంబర్ నుండి అమల్లోకి

సిడ్నీ : ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.16 ఏళ్లలోపు పిల్లలకు యుట్యూబ్‌ని నిషేధిస్తూ బుదవారం ప్రకటన విడుదల చేసింది. వారి భద్రత, మానసిక ఆర్యోగం కోసమని తెలిపింది. పిల్లలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్ వంటి సామాజిక మాధ్యమాలను నిషేధిస్తు గత నవంబర్‌లో చట్టం చేసింది. అయితే యుట్యూబ్‌ను మినహాయించింది. తాజాగా నిషేధం ప్రకటించింది. దీనిపై న్యాయపోరాటం చేస్తామని యుట్యూబ్ మాతృ సంస్థ అల్ఫాబెట్ తెలిపింది.

ఎందుకు నిషేధం :

గత నెలలో ఇంటర్నెట్ రెగ్యులేటర్ సంస్థ ఆస్ట్రేలియాలో ఓ సర్వే నిర్వహించింది. ఆ సర్వేలో 37% మంది పిల్లలు యుట్యూబ్‌లో హానికరమైన, అసభ్యకరమైన కంటెంట్ చూస్తున్నారని, ఇది మిగతా సామాజిక మాధ్యమాల కంటే అధికమని ప్రకటించింది. ఇతర మాధ్యమాలతో సహా యుట్యూబ్‌ను నిషేధించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈమేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంటోనీ అల్బనీస్ ప్రకటించారు. పిల్లలపై వీటి ప్రభావం ప్రతికూలంగా ఉందని, సోషల్ మీడియా సంస్థలు సామాజిక భాధ్యతను గుర్తించాలన్నారు. అయితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో అనుమతిస్తున్నామని తెలిపారు. ఈ చట్టాన్ని ఉల్లంఘిచిన సామాజిక మాధ్యమాల సంస్థలకు 49.5 మిలియన్ల ఆస్ట్రేలియన్ డాలర్లు (సుమారు రు॥250 కోట్లు) జరిమానా విధించే అవకాశం ఉంది. మరోవైపు యుట్యూబ్ యాజమాన్యం తమది సోషల్ మీడియా కాదని అవసరమైన, విలువైన వీడియోలను అందించే వేదికని, దీనిపై చట్టపరంగా ముందుకు వెళ్తామని పేర్కొంది.

(మొదటి పేజీ తరువాయి)

విమానాశ్రయాలను, హార్బర్లను మూసివేశారు. విమానాలను రద్దు చేశారు. అమెరికా వాతావరణ విభాగం కూడా కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు వెంటవెంటనే తీరానికి పలుసార్లుగా వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం కూడా భారీగా ఉంటుందని పేర్కొంది.

అలాస్కాను తాకిన సునామీ

సునామీ అలలు ఇప్పటికే తీరప్రాంతాలను తాకడం ప్రారంభించాయని పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం (పిటిడబ్ల్యుసి) నిర్ధారించింది. ప్రస్తుతం హవాయిలోని ఓహు ఉత్తర తీరంలోని హలైవాలో ఒక సునామీ అల 4 అడుగుల (1.2 మీటర్లు) ఎత్తుతో ఎగసిపడిందని పేర్కొంది. అంతేకాదు అలలు దాదాపు 12 నిమిషాల వ్యవధిలో పలుసార్లు వచ్చినట్టు తెలిపింది.

అత్యంత శక్తివంతమైన భూకంపం

రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం (8.8 తీవ్రత) అధునిక ప్రపంచ చరిత్రలో నమోదైన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఒకటని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) పేర్కొంది. అయితే ఈ భూకంపం తరువాత వరుసగా పలుమార్లు భూమి కంపించిందని, అందులో రిక్టర్ స్కేల్‌పై 6.9 తీవ్రతో సంభవించిన ఒక ప్రకంపన కూడా వుందని తెలిపింది.

హవాయి, అలాస్కాలోని అలూటియన్ దీవుల్లోని కొన్ని ప్రాంతాలు సహా, ఉత్తర కాలిఫోర్నియాలోని కొన్ని ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. పిటిడబ్ల్యుసి, నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఓఎఎ) రెండూ ఈ సునామీలపై నిరంతర నిఘా ఉంచాయి.

జపాన్‌లో తీరప్రాంతాలను ఖాళీ చేస్తున్న ప్రజలు

మరోవైపు జపాన్‌లోనూ సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దాదాపు 20 లక్షల మంది ప్రజలు తీర ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. దీంతో రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది.

వణికిన ఆసియా తూర్పు తీరం!

ఫిలిప్పీన్స్‌లో

ఫిలిప్పీన్స్ తీరంలో 3 అడుగుల కంటే తక్కువ ఎత్తులో సునామీ అలలు వచ్చే అవకాశం ఉందని ఫిలిప్పీన్స్ అధికారులు హెచ్చరించారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వాస్తవానికి ఇవి పెద్ద అలలు కాకపోయినప్పటికీ, ఇవి తీరప్రాంతంలోకి చొచ్చుకువచ్చి, గంటల తరబడి నీరు నిలిచి వుండే అవకాశం ఉందని పేర్కొన్నారు.

న్యూజిలాండ్‌లో అనూహ్యమైన ఉప్పెనలు

న్యూజిలాండ్ తీరంలో బలమైన, అసాధారణ ప్రవాహాలు, అనూహ్యమైన ఉప్పెనలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

కనుక బీచ్‌లు, నౌకాశ్రయాలు, నదీ పరివాహక, నదీ ముఖద్వారాల వద్ద ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. వాస్తవానికి భూకంప కేంద్రం నుంచి దాదాపు 6000 మైళ్లు (9,600 కి.మీ) దూరంలో న్యూజిలాండ్ ఉంది.

షాంఘైలో వేలాదిమంది తరలింపు

సునామీ ఎఫెక్ట్ చైనాపై కూడా ఉంది. అంతేకాదు సునామీతోపాటు అక్కడ తుపాను ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ప్రభావిత దేశాల్లో రష్యా, జపాన్, అమెరికా, ఈక్వెడార్, వాయవ్య హవాయి, చిలీ, ఫ్రెంచ్ పాలినేసియా, చైనా, బ్రూనై తదితరదేశాలున్నాయి.

అత్యంత తీవ్రత కలిగిన పది భారీ భూంకపాలు ఇవే..

బుధవారం రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించిన నేపథ్యంలో ఇప్పటివరకు ప్రపంచ దేశాలను వణికించిన మొదటి పది భారీ భూ కంపాలు ఎప్పుడెప్పుడు వచ్చాయో చూద్దాం.

- 1960లో చిలీలో అతి తీవ్రమైన భూకంపం సంభవించింది. బయోబియో ప్రాంతంలో నమోదైనీ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 9.5గా నమోదైంది. దీన్ని వాల్డివియా భూకంపం లేదా గ్రేట్ చిలీ భూకంపంగా ప్రస్తావిస్తారు. ఈ విపత్తులో 1655మంది మరణించారు. 20లక్షల మంది నిరాశ్రయులయ్యారు.
- 1964లో అమెరికాలోని అలాస్కాలో సంభవించిన భూకంపం రిక్టర్ స్కేలుపై 9.2గా నమోదైంది. దీన్ని గ్రేట్ అలాస్కా భూకంపం లేదా గుడ్ ఫ్రైడే భూకంపం అని పిలుస్తారు. 130మంది మరణించగా, 2300కోట్ల డాలర్ల మేరకు ఆస్తి నష్టం సంభవించింది.
- 2004లో ఇండోనేషియాలోని సుమత్రా దీవుల్లో సంభవించిన భూకంపం రిక్టర్ స్కేలుపై 9.1గా నమోదైంది. దీని ప్రభావం ధాటికి పెద్ద ఎత్తున సునామీ విరుచుకుపడింది. ఈ భూకంపం 2,80,000మందిని పొట్టనబెట్టుకుంది. దక్షిణాసియా, తూర్పు ఆఫ్రికాల వ్యాప్తంగా 11లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.
- 2011లో జపాన్‌లోని తొహొకులో భూకంపం సంభవించింది. దీని తీవ్రత 9.1గా నమోదైంది. ఈ ప్రకృతి వైపరీత్యాంలో 15వేలమంది అశువులు బాశారు. లక్షా 30వేలమంది నిరాశ్రయులయ్యారు.
- రష్యాలోని కమ్చట్కా కరి దీవిలో 1952లో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత 9గా నమోదైంది. రిక్టర్ స్కేలుపై 9 తీవ్రతతో ప్రపంచవ్యాప్తంగా నమోదైన మొదటి భూకంపం ఇదే. ఈ ప్రభావానికి హవాయి దీవిలో పెద్ద ఎత్తున సునామీ సంభవించింది. 10లక్షల డాలర్లకు పైగా నష్టం సంభవించింది.
- చిలీలోని బయోబియో ప్రాంతంలో 2010లో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. 523 మంది మరణించారు. 3,70,000కు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి.
- ఈక్వెడార్‌లోని ఎస్మారాల్డ్స్‌లో 1906లో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈక్వెడార్-కొలంబియా భూకంపంగా దీన్ని పిలుస్తారు. ఈ ధాటికి బలమైన అలలు ఎగిసిపడ్డాయి. 1500మందికి పైగా మరణించారు. శాన్‌ఫ్రాన్సిస్కో వరకు దీని ప్రభావం కనిపించింది.
- 1965లో అమెరికాలోని అలాస్కాలో 8.7 తీవ్రతతో భూకంపం వచ్చింది. 35 అడుగుల ఎత్తున సముద్రపు అలలు ఎగిసిపడ్డాయి.
- 1950లో భారతదేశంలోని అరుణాచల్‌ప్రదేశ్‌లో 8.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. 780మంది మరణించారు. అస్సాం-టిబెట్ భూంకంపగా దీన్ని ప్రస్తావిస్తారు. ఈ భూకంపం ధాటికి ఈ ప్రాంత వ్యాప్తంగా పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడడం, భూమి బీటలు వారడం, ఇసుక తుపాను రావడం, భూమి తీవ్రంగా కంపించడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి.
- 2012లో ఇండోనేషియాలోని సుమత్రా దీవుల్లో 8.6 తీవ్రతతో భూకంపం సంభవించింది.

శతవసంతాల పోరాట ధీర

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ పనిలో వి.ఎస్ ఇచ్చిన మార్గదర్శకాలను గుర్తు చేసుకున్నారు. వి.ఎస్ పోరాట స్ఫూర్తి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్న యువత, విద్యార్థుల ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. మహిళల భద్రత కోసం చేసిన ఆయన చేసిన కృషిని పొలిట్‌బ్యూరో సభ్యురాలు మరియం ధావ్లే గుర్తు చేశారు. మహిళా పక్షపాతిగా, మహిళా సాధికారిత కోసం పరితమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, నీలోత్పల్ బసు, ఆర్. అరుణ్ కుమార్, అమ్రా రామ్, కేంద్ర కమిటీ సభ్యుడు అనురాగ్ సక్సేనా, సిపిఐ ఎంపి సంతోష్ కుమార్, సిపిఐ (ఎంఎల్) నాయకుడు రాజారాం సింగ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర కమిటీ నాయకులు, రైతు, కార్మిక సంఘాల నాయకులు విఎస్‌కు నివాళులర్పించారు.

సులోచన ఫామ్‌హౌస్‌లో రూ.11 కోట్ల నగదు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

వసతి గదులు ఉన్నాయి. స్టోర్ రూమ్‌లో బియ్యం బస్తాల మధ్య అట్టపెట్టెల్లో నగదు దాచి ఉంచారు. పక్కా సమాచారంతో వెళ్లిన సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకొని ఇడి, ఐటి అధికారులకు సమాచారమిచ్చారు. అత్యధిక మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టిలరీల నుంచి గత వైసిపి ప్రభుత్వ పెద్దలు రూ.3,500 కోట్ల ముడుపులు కొల్లగొట్టారనేది సిట్ ఆరోపణ.

కళాశాల అనుమతులు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

విద్యా వ్యాపారంతో లిక్కర్ వ్యాపారం తెలంగాణ రాష్ట్ర విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకమని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రణయ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపి లిక్కర్ కుంభకోణంలో వర్ధమాన్ కళాశాల యాజమాన్యం కుమ్మక్కు అయిందని, వెంటనే కళాశాల యాజమాన్యాన్ని అదుపులోకి తీసుకుని విచారించాలని డిమాండ్ చేశారు. కళాశాల లైసెన్స్ రద్దు చేసి, ఆర్థిక కుంభకోణాలను వెలికి తీయాలని కోరారు. లేనిపక్షంలో కళాశాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

జీవన సారథం

గట్టిగా మాట్లాడడం కాదు.
మాట విలువ పెంచుకోవాలి.
వాన చినుకులకే పంట
పండుతుంది. ఉరుములకు కాదు.

మీ కోసం

వెన్నలోంచి చెడువాసన వస్తుంటే
కరివేపాకు, కొత్తిమీరని వెన్న కరగ
బెట్టేముందే కలపాలి. ఆ తరువాత
ఫిల్టర్ చేస్తే నెయ్యి రుచిగా
ఉంటుంది.

స్వాతంత్ర్య భారతి

అంబేద్కర్ మహనీయుని
ఆశయాల నందుకోండి
బుద్ధుని బోధనల సారాన్ని
ఆకళింపు చేసుకోండి
సర్వోన్నత భారతిగా
నవ భారతిని దిద్దరండి!
అంటరానితనాన్ని తరిమేసి
అందర్ని అక్కున చేర్చుకోండి
భిన్నత్వంలో ఏకత్వం లాంటి
సమైక్య భారతిని స్వాగతించండి!
వర్గ వర్ణ వివక్షతకు
వీడ్కోలు పలకండి
వసుదైక కుటుంబంగా
నవ్య భారతావనిని నింపండి!

- ఆళ్ల నాగేశ్వరరావు,
గుంటూరు,
74166 38823.

వర్షం - హర్షం

వాన కురిసె మెండుగా
వాగు పారె నిండుగా
ఆహ్లాదం పండగా
ఆనందం నిండగా

చల్లదనం చేరగా
వేడి, ఉక్క పోవగా
నిద్ర పట్టె హాయిగా
నేల చినుకు తాకగా
మనసులెల్ల మురియగా
సంతోషం పొంగగా
ఒకరి కొకరు తోడుగా
కలసి నడిచి సాగగా
గాలివీచె మెల్లగా
చేలు తలలు ఊపగా
రైతులంత మురియగా
వారి కళ్ళు మెరుపుగా

లోకమంత పచ్చగా
నవ్వెందోయ్ తీయగా

- నారంశెట్టి ఉమామహేశ్వరరావు,
పార్వతీపురం
9490799203

నేను గీసిన బొమ్మ



ఎస్‌వి లిషాన్,
ఐదో తరగతి,
భాష్యం లిటిల్
ఏంజెల్స్,
ఎన్‌ఎడి,
విశాఖపట్టణం.

పి.సాయి రెడ్డి
10వ తరగతి
అరవింద హై స్కూలు కుంచనపల్లి
గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వర్షాకాలం.. కరెంట్‌తో జరభద్రం..

ప్రస్తుత వర్షాకాలంలో తరచుగా వర్షాలు కురుస్తున్నాయి. కురుస్తున్న వర్షాలు, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల కారణంగా విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అందుకే ప్రజానీకం విద్యుత్ వైర్లలో ఎక్కడైనా అస్తవ్యస్తతను గుర్తిస్తే విద్యుత్‌శాఖ అధికారులకు తెలియ జేయాలి. ముందుగా ప్రమాదాన్ని గుర్తించి సమాచారం ఇవ్వటం ద్వారా తగిన జాగ్రత్తలు పాటించి పెను ప్రమాదాల నుంచి రక్షించే అవకాశం ఉంటుంది. తద్వారా పశువులు, ఇతర జంతువులు, మనుషుల ప్రాణాలకు ప్రమాదం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టగలుగుతారు. వర్షాకాలంలో ఇంకా ఏయే జాగ్రత్తలు తీసుకోవాలంటే ...



విద్యుత్ హెవీలైన్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్థంభాలు, ఇతర విద్యుత్ పరికరాల వద్ద ప్రమాదాలను గుర్తిస్తే సమీపంలోని విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేస్తే వారు స్పందించి సరిచేస్తారు. ఇది ప్రతిఒక్కరూ బాధ్యతగా గుర్తించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరుతున్నాం. ఎక్కడికక్కడ వాననీరు చేరడం, బలమైన గాలులకు వైర్లు తెగిపోవటం, గోడలు తడిచిపోవటంతో స్విచ్‌బోర్డులు కూడా షాక్ కొడుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో విద్యుత్‌షాక్ నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి కొన్ని తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలి.

వర్షాకాలం వానలు కురిసే కాలం. ఈ కాలంలో కాలు బయట పెట్టాలంటే అప్రమత్తంగా ఉండాల్సిందే. మరీ ముఖ్యంగా నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే వాన నీటిలో ఎక్కడ మ్యాన్‌హోల్ ఉందో అనే భయం. దాంట్లో పడితే ఇక ప్రాణాలపై ఆశలు వదులు కోవాల్సిందే. వర్షంతోపాటు గాలి కూడా వీస్తే ఇక విద్యుత్ స్థంభాలు విరిగిపోవటం, నేలకూలవాటం జరుగుతుంటాయి. అప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. అలాగే వాన నీటిలో కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతుంటాయి. ఆ సమయంలో వాటిని తగిలితే పెనుప్రమాదమే సంభవిస్తుంది. నీటితో పుట్టిన విద్యుత్ కూడా నీటి తడి తగిలితే ప్రాణాంతకంగా మారుతుంది. రాబోయే రెండు నెలల్లో వర్షాలు కురుస్తూనే ఉంటాయి. భారీవర్షాలు, తుఫాన్లు, వరదలు వంటివి ఈ కాలంలోనే సంభవిస్తుంటాయి. ఈదురుగాలులతో కరెంట్ స్థలాల తీగలు తెగిపోతుంటాయి. అలాంటి సమయంలో వర్షాకాలంలో విద్యుత్‌తో చాలా జరభద్రంగా వ్యవహరించాలి.

విద్యుత్‌షాక్‌తో ఇబ్బందులు

విద్యుదాఘాతం శరీరానికి తీవ్రమైన ప్రమాదాలను కల్గిస్తుంది. రక్తం మండటం, ఒళ్లు కాలిపోవటం, కండరాల నొప్పులు, రక్తం గడ్డకట్టడం, శరీర భాగాల క్షీణత, గుండెపోటు, శ్వాస ఆడకపోవటంతో స్పృహకోల్పోవటం, శరీరం తీవ్ర డీహైడ్రేషన్‌కు గురౌతుంది. విద్యుదాఘాతంలో మరణానికి ప్రధాన కారణం గుండె పనిచేయక పోవటం. తీవ్రమైన కరెంట్ షాక్ వల్ల గుండె రక్తాన్ని పంప్ చేయలేకపోతుంది. లేదా రక్తం అక్కడ ఆగదు.

వీటిపై శ్రద్ధ అవసరం

- ఇంటి గోడలు తడిగా ఉండటం కారణంగా స్విచ్‌బోర్డులో విద్యుత్ ప్రవాహం ఉంటుంది.
- ఇంట్లో ఎర్తింగ్ వేయకపోతే షాక్ తగులుతుంది.
- తడి చేతులతో విద్యుత్‌తీగలు, ఉపకరణాలను తాకడం వల్ల
- ప్లగ్ లేదా స్విచ్‌బోర్డులో నీరు ఉన్నా షాక్ కొడుతుంది
- విద్యుత్ స్తంభం వైర్లు తడిచిపోయిన సమయంలో ఇంటి రెయిలింగ్ దగ్గర ఏదైనా విద్యుత్ తీగ తగిలితే వైర్లకు చెక్ చేసుకోవాలి
- వర్షాకాలంలో ముందుగా ఇంట్లో ఉన్న అన్ని స్విచ్‌బోర్డులు, వైర్లను పరీక్షించాలి. ఎక్కడైనా వైరు తెరచివుంటే దాన్ని మూసివేయాలి.
- పొడి దుస్తులు ధరించండి. మీ చేతులను ఎల్లప్పుడూ పొడిగా ఉంచుకోవాలి. పొడి బూట్లు, చెప్పులు ధరించాలి.
- విద్యుత్ మీటరు నుంచి ఇంటికి వచ్చే కేబుల్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి.
- ఇంట్లో ఎర్తింగ్ సమస్య ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలి
- విద్యుత్ వైర్ల కింద ఇళ్లను నిర్మించరాదు.
- వైర్ల కింద చెట్లను నాటరాదు.
- విద్యుత్ లైన్ల దగ్గర బట్టలు ఆరబెట్టడానికి ఇనుప తీగలు కట్టొద్దు
- ఐఎస్ఐ మార్కు వైరు, ఇతర ఉత్పత్తులతో హౌస్‌వైరింగ్ చేయించాలి.
- అగ్నిప్రమాదం జరిగిన వెంటనే మెయిన్స్ ఆఫ్ చేయాలి
- విద్యుత్ ప్రవాహానికి మంటలు అంటుకుంటే దానిపై నీళ్ల చల్లే ప్రయత్నం చేయరాదు.
- ఎవరికైనా కరెంట్ షాక్ తగిలితే వారిని తాకొద్దు. కర్ర సహాయంతో వారిని దూరంగా జరపాలి.
- ఒట్టి చేతులతో చెప్పులు లేకుండా పవర్ టూల్స్ ఉపయోగించొద్దు.

ప్రమాదాల్లేకుండా ...

వర్షాకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అస్సలు నిలబడకూడదు. వీలైనంతవరకూ విద్యుత్‌వైర్లకు దూరంగా ఉండాలి

- ఎక్కడైనా విద్యుత్ తీగలు కిందకు వంగినట్లుగానీ, రోడ్డుపై పడినట్లుగానీ కనిపిస్తే వాటి వద్దకు వెళ్లకూడదు. ఎవ్వరినీ వెళ్లనీయకూడదు.
- వీలైనంతవరకు విద్యుత్ వైర్లకు, స్టే వైర్లకు, ట్రాన్సఫార్మర్లకు, ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి.
- పశువులు, పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి..
- రోడ్డుమీదగానీ, నీటిలోని కానీ విద్యుత్ తీగ పడి ఉన్నట్లుగా గుర్తిస్తే వాటిని తొక్కకూడదు. వాటి మీద నుండి వాహనాలు నడపకూడదు..
- వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి దృష్టికి తీసుకెళ్లాలి.
- చెట్ల కొమ్మలపై, వాహనాలపై, భవనాలపై తెగి పడ్డ తీగలు ఉన్నట్లయితే వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- గాలులు వీసే మయంలోను..వర్షం కురుసేసమయంలోను విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉన్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసుకోవాలి..వెంటనే కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలి..
- లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు నీటి ప్రవాహం అధికంగా నున్నప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి..
- ఉరుములు, మెరుపులు వచ్చిన సమయంలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద గానీ, సెల్ టవర్ల వద్దగానీ, చెట్ల కింద గానీ నిలబడవద్దు..
- తడిచిచన విద్యుత్ స్థంభాలను, గోడలను తాకరాదు. వాటికి విద్యుత్ ప్రసరణ జరిగితే షాక్ కొట్టే ప్రమాదం
- తెగిపడిన, తక్కువ ఎత్తులో ఉన్న తీగలను తాకొద్దు. -మరమ్మతు కోసం విద్యుత్తు సిబ్బందికే సమాచారం ఇవ్వాలి.
- వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లకు విధిగా ఎర్తింగ్ పెట్టుకోవాలి
- నియంత్రికల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, మరమ్మతులు చేపట్టడం చేయొద్దు.
- అపార్టుమెంట్ సెల్లార్లలోకి నీరు చేరి విద్యుత్తు తీగలకు తగిలిన, మీటర్ల వరకు చేరుకుంటే విద్యుత్తు సిబ్బందికి సమాచారం ఇవ్వాలి.

-ఎ.సత్యనారాయణ,
ఎపి సిపిడిసిఎల్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఏలూరు జిల్లా.
సెల్ : 94931 74284

సితార బ్యానర్‌లో రిషబ్ కొత్త సినిమా

కన్నడ హీరో రిషబ్ శెట్టి మరో తెలుగు సినిమా చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమా రానుంది. ఈ విషయాన్ని తాజాగా చిత్రబృందం ప్రకటించింది. 18వ శతాబ్దంలో భారత్‌లోని బెంగాల్ ప్రావిన్స్‌లో ఓ తిరుగుబాటుదారుడి కథతో ఈ సినిమాని తీయబోతున్నారు. ఈ క్రమంలోనే ప్రీ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ గంగరాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగుతో పాటు కన్నడలోనూ దీన్ని ఒకేసారి తెరకెక్కిస్తారు. త్వరలో ఇతర వివరాలు వెల్లడిస్తారు.

'మదరాసి'.. నాకు కమ్ బ్యాక్ చిత్రం

శివకార్తికేయన్ హీరోగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం 'మదరాసి'. ఈ సినిమా తనకు ఒక కమ్‌బ్యాక్ మూవీగా ఉంటుందని ఆ చిత్ర దర్శకుడు ఏఆర్.మురుగదాస్ విశ్వాసం వ్యక్తం చేశారు. మురుగదాస్ మాట్లాడుతూ, 'ఈ మూవీ కచ్చితంగా నాకు ఒక కమ్‌బ్యాక్‌లా ఉంటుంది. సూర్య నటించిన 'గజని' సినిమా స్క్రిప్ట్, విజయ్ 'తుపాకీ' మూవీ యాక్షన్ సమ్మేళనంతో ఈ మూవీని రూపొందిస్తున్నాను. ఈ సినిమా అభిమానులకు సరికొత్త అనుభూతినిస్తుంది. 'మదరాసి' అనే పదాన్ని ఉత్తర భారతదేశంలో అత్యధికంగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా తమిళులను ఉద్దేశించి ఈ పదం వాడతారు. తద్వారా ఏర్పడే సమస్యలు ఏంటో ఇందులో చూపించాం. పైగా 'గజిని' మూవీలో హీరో సూర్యకు ఉన్నట్టుగానే ఇందులో శివకార్తికేయన్‌కు ఒక మానసిక సమస్య ఉంటుంది. ఈ సమస్యలను హీరో ఎలా అధిగమించారన్నదే ఈ చిత్ర మూలకథ' అన్నారు. అనిరుధ్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రం సెప్టెంబరు 5వ తేదీన విడుదల చేసేలా ప్లాన్ చేశారు.

టాలీవుడ్‌కు తొలి పరిచయం

కెఆర్ఎస్‌హెచ్ఎన్ క్రియేషన్స్ బ్యానర్‌పై కుల్లపరెడ్డి హేమచంద్రారెడ్డి కథానాయకుడిగా టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. దర్శకుడిగా సురేష్‌బాబు కుల్లపరెడ్డి 'ఇద్దరికీ కొత్తేగా...!.' సినిమాను తెరకెక్కిస్తున్నారు. సుజాత, హరిత, లావణ్య కథానాయికలు. ఆగస్టు 11న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇటీవలే ఈ సినిమా టీమ్‌ను టాలీవుడ్ అగ్ర నిర్మాత కె.ఎస్.రామారావు, భారత జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్ కలిసి ఈ సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. 'సగటు మనిషి జీవితంలో ఎదురయ్యే సంఘటనలు..వాటి తాలూకా భావోద్వేగాలు..వాటిని నియంత్రించుకోవటంలో ఎదురయ్యే ఇబ్బందులు..వెరసి మనిషి జీవిత యానాన్ని పట్టిచూపే చిత్రమిది. పిల్లల నుంచి వృద్ధుల వరకూ కుటుంబం మొత్తం కలిసి చూడదగిన సినిమా. ప్రేమ అంటే వ్యామోహం కాదు. పరస్పర అంగీకారం. అందులో పాజిటివిటీని పట్టిచూపించే ప్రయత్నం చేస్తున్నాం. సమాజానికి మంచి సందేశాత్మక చిత్రంగా తెరకెక్కించబోతున్నాం' దర్శకులు సురేష్‌బాబు కుల్లపరెడ్డి తెలిపారు.



'చౌదరి గారి అమ్మాయి' షూటింగ్ ప్రారంభం

విజయవాడ లబ్బీపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారంనాడు 'చౌదరి గారి అమ్మాయి' షూటింగ్ ప్రారంభమైంది. ఎడ్‌క్లాన్ ప్లస్ నిర్వహణలో వినయ్‌తేజ్, రిషిత తొలి పరిచయంగా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు సిద్ధు వర్మ కాకాని స్క్రిప్ట్ కాపీని ఎడ్‌క్లాన్ ప్లస్ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు సిద్ధు వర్మ కాకాని మాట్లాడుతూ 'ఆగస్టు 4 నుంచి రెగ్యులర్ షూటింగ్ కొనసాగుతుంది. సమాజం బాగుండాలంటే ప్రజలంతా మంచిగా ఉండాలి. ఎలాంటి బేషజాలు, చిన్నా పెద్దా అనే తారతమ్యాలు ఉండకూడదు. ఎక్కడైనా అలాంటి వ్యక్తులుంటే వారిని కూడా సన్మార్గం వైపుగా తీసుకురావటానికి ఈ కథ దోహదపడుతుంది. సందేశాత్మక చిత్రంగా తెరకెక్కిస్తున్నాం. ఆదిత్య ఆత్రేయ, కృష్ణతేజ, ప్రదీప్ పితాని, వీరంకి వెంకటనరసింహారావు, రంగనాయకులు పోలుదాసు, బిగ్ బ్యాంగ్ శ్రీనివాస్, పలువురు క్యారెక్టర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. దర్శకుడు బాందేపురపు మూర్తి నం.1 చిత్రయూనిట్‌ను అభినందించారు.

పాయల్ తండ్రి విమల్ కుమార్ కన్నుమూత

పాయల్ రాజ్‌పుత్ ఇంట విషాదం నెలకొంది. ఆమె తండ్రి విమల్ కుమార్ రాజ్‌పుత్ (67) కన్నుమూశారు. కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతోన్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచినట్లు పాయల్ తెలిపారు. 'ప్రతిక్షణం నిన్ను మిస్ అవుతూనే ఉంటాను నాన్న' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆమె భావోద్వేగ పోస్ట్ పెట్టారు. 'క్యాన్సర్‌ను జయిస్తావని అనుకున్నాను. మీకు మనోధైర్యం ఇవ్వడానికి నేను చేయాల్సినదంతా చేశాను. మిమ్మల్ని కాపాడుకునే పోరాటంలో విజయం సాధించలేకపోయాను. క్షమించండి నాన్న' అని ఎమోషనల్ అయ్యారు. ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు పాయల్‌ని ధైర్యంగా ఉండాలని పోస్టులు పెడుతున్నారు.

గెలుపే లక్ష్యంగా టీమిండియా

- ఆర్ష్‌దీప్ ఇన్..
- శార్దూల్, కంబోజ్ ఔట్..
- స్టోక్స్, ఆర్చర్ కూడా..
- మ. 3.30గం॥ల నుంచి

ఓవల్: ఐదో, చివరి టెస్టుకు టీమిండియా సిద్ధమైంది. సిరీస్ సమం చేయాలంటే గెలవడం తప్ప మరో దారి లేని పరిస్థితుల్లో భారత జట్టు ఓవల్ సర్వశక్తులు వినియోగించేందుకు సిద్ధమైంది. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ జట్టు కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ సిద్ధం చేసిన ఇంగ్లండ్‌కు కౌంటర్‌గా తమ లైనప్ ఉంటుందని తెలిపాడు. ఓవల్ టెస్టుకోసం ఇంగ్లండ్ నాలుగు మార్పులు చేయగా.. కనీసం రెండు మూడు మార్పులతో భారత జట్టు ఆడనున్నట్లు సమాచారం. గాయం నుంచి కోలుకున్న లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అరంగేట్రం పక్కాగా కనిపిస్తోంది. బుమ్రా కూడా ఈ టెస్ట్‌కు అందుబాటులో ఉంటానని తెలపడంతో అతడిని ఆడిస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. గిల్ మాత్రం వీరిద్దరినీ ఆడించనున్నట్టు తెలిపాడు. 'అర్ష్‌దీప్ సింగ్‌ను సిద్ధంగా ఉండాలని చెప్పాం. అతడు అరంగేట్రం చేయడం దాదాపు ఖాయమే. అయితే.. తుది జట్టులో ఎవరిని తీసుకోవాలి అనేది పిచ్‌ను చూశాకే నిర్ణయిస్తాం. ఇంగ్లండ్ ఎంపిక చేసిన పదకొండు మందిలో ప్రధాన స్పిన్నర్ లేడు. జో రూట్, జాకబ్ బెథెల్ పార్ట్ టైమ్ స్పిన్నర్లు మాత్రమే. జడేజా, సుందర్ రూపంలో మాకు నిఖార్సైన స్పిన్ ఆల్‌రౌండర్లు ఉన్నారు. వీళ్లిద్దరూ బ్యాటుతో, బంతితో రాణించ గలరు' అని గిల్ వెల్లడించాడు. బుమ్రాను ఆడిస్తారా? అనే ప్రశ్నకు మాత్రం భారత కెప్టెన్ స్పష్టత ఇవ్వలేదు. 'బుమ్రా మా ప్రధాన పేసర్. ఓవల్ వికెట్ మీద పచ్చిక ఎక్కువ ఉంది. చూస్తుంటే పేసర్లకు అనుకూలించేలా రూపొందించారని అనిపిస్తోంది. అందుకే.. గురువారం పిచ్‌ను పరీక్షించాకే తుది జట్టును ప్రకటిస్తాం' అని తెలిపాడు. పాదం గాయంతో ఐదో టెస్టుకు రిషబ్ పంత్ దూరమైనట్లు, అతడి స్థానంలో ధృవ్ జురెల్ తీసుకోనున్నట్లు తెలిపాడు. మాంచెస్టర్ టెస్టులో విఫలమైన శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కంభోజ్‌లపై మాత్రం వేటు పడడం ఖాయంగా కనబడుతోంది.

స్టోక్స్, ఆర్చర్ దూరం..

మరోవైపు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐదో టెస్ట్‌కు దూరమయ్యారు. స్టోక్స్ భుజం నొప్పి కారణంగా, ఆర్చర్ గాయాల బారిన పడి చివరి టెస్ట్‌కు దూరమైనట్లు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్‌బోర్డు (ఇసిబి) బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సారథ్య బాధ్యతలు ఓలీ పోప్‌కు అప్పగించింది.

జట్లు (అంచనా)..

ఇండియా: శుభ్‌మన్(కెప్టెన్), జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, జడేజా, సుందర్, బుమ్రా, ఆకాశ్ దీప్, సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్/ప్రసిధ్ కృష్ణ.

ఇంగ్లండ్: ఓలీ పోప్(కెప్టెన్), క్రాలే, డకెట్, రూట్, బ్రూక్, బేథెల్, స్మిత్(వికెట్ కీపర్), వోక్స్, అట్కిన్సన్, ఓవర్టన్, టంగ్.

లెజెండ్స్ క్రికెట్‌నుంచి వైదొలిగిన భారత్

- ఫైనల్‌కు పాకిస్థాన్

బర్మింగ్‌హామ్: ప్రపంచ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్ టోర్నీనుంచి భారత జట్టు వైదొలిగింది. టోర్నీలో భాగంగా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో గురువారం(జులై 31న) భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. లీగ్ దశలోనూ పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు దూరంగా ఉన్న భారత్ సెమీస్ మ్యాచ్‌ను బహిష్కరించింది. ఈ క్రమంలో పాకిస్థాన్ నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించింది. యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టు.. వెస్టిండీస్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో నెగ్గి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచి సెమీస్‌కు చేరుకుంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరిగే మరో సెమీఫైనల్ జరగనుంది. ఆగస్టు 2న జరిగే ఫైనల్ కూడా ఎడ్జ్‌బాస్టన్ మైదానమే ఆతిథ్యమివ్వనుంది. అలాగే ఈ టోర్నీ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలుగుతున్నట్లు ఈజ్ మైట్రిప్ వ్యవస్థాపకుడు నిశాంత్ పిట్టి సోషల్ మీడియాలో తెలిపారు.

లక్ష్యసేన్, అస్మిత్ శెట్టి శుభారంభం

మకావు: మకావు బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్ విభాగంలో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు దక్కాయి. తొలిరౌండ్‌లో అస్మిత శెట్టి, లక్ష్యసేన్‌కి తోడు తరుణ్ మన్నేపల్లి రెండోరౌండ్‌కు చేరగా.. హెచ్ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి, కరుణాకరన్ తొలిరౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో లక్ష్యసేన్ 21-8, 21-14తో హెచ్.జో(కొరియా)ను, తరుణ్ మన్నేపల్లి 21-19, 21-13తో మన దేశానికే చెందిన సింగ్ మన్‌రాజ్‌ను చిత్తుచేశారు. మరో పోటీలో అస్మిత శెట్టి 21-10, 21-11తో వై.కె.హువాంగ్(చైనీస్ తైపీ)ను ఓడించగా.. కరుణాకరన్ 19-21, 12-21తో మలేషియాకు చెందిన జో-హో చేతిలో ఓటమిపాలయ్యాడు. ఇక కిరణ్ జార్జి 15-21, 10-21తో సింగపూర్‌కు చెందిన అంగస్ చేతిలో, సాయి సుబ్రమణియన్ 18-21, 14-21తో చైనాకు చెందిన జూ-హు చేతిలో పరాజయాన్ని చవిచూశారు.

టాప్‌లో అభిషేక్ శర్మ

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ సత్తా చాటాడు. ట్రావిస్ హెడ్‌ను అధిగమించి టి20ల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. వెస్టిండీస్‌తో జరిగిన టి20 సిరీస్‌కు దూరంగా ఉన్న హెడ్ ఒక స్థానం దిగజారి రెండోస్థానానికి పడిపోయాడు. అభిషేక్ ప్రస్తుతం 829 రేటింగ్ పాయింట్లతో నెంబర్ వన్ స్థానంలో నిలువగా.. ట్రావిస్ హెడ్ 814 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. అభిషేక్ కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. టీమిండియా తరఫున 17 టి20లు ఆడిన అభిషేక్.. 33.44 సగటు 193.85స్ట్రయిక్ రేట్‌తో 535 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, మరో రెండు అర్థ సెంచరీలున్నాయి. టి20 ఆల్ రౌండర్లలో హార్దిక్ పాండ్యా నంబర్ వన్‌గా నిలిచాడు. ఇక టెస్ట్, వన్డే, టి20 మూడు ఫార్మాట్లలో భారత ఆటగాళ్ల ఆధిపత్యం కొనసాగింది. వన్డేల్లో శుభ్‌మన్ గిల్ టాప్‌లో నిలువగా.. జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ బౌలర్లలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అదే సమయంలో టెస్ట్ ఆల్ రౌండర్లలో రవీంద్ర జడేజా నంబర్ వన్‌గా ఉన్నాడు. జట్టు ర్యాంకింగ్స్‌లో వన్డేలు, టి20ల్లో భారత జట్టు నెంబర్ వన్‌గా కొనసాగుతోంది. అదే సమయంలో ఐసిసి టెస్ట్ ఆల్ రౌండర్లలో రెండవ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మీరాజ్ కంటే.. టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 117 రేటింగ్ పాయింట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాడు. జడేజా ఐదు స్థానాలు ఎగబాకి బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్‌లో 29వ స్థానానికి, బౌలర్లలో ఒక స్థానం 14వ స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ బ్యాట్స్‌మెన్‌లలో వాషింగ్టన్ సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 65వ స్థానానికి చేరుకున్నాడు. మాంచెస్టర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్‌లో జడేజాతో కలిసి ఐదవ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే. సుందర్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఆల్ రౌండర్ల జాబితాలో 13వ స్థానానికి చేరుకున్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68